జాతీయ దినపత్రిక
Postail Licence No. L/KNL/3-52(D) 2018 - 2020
# ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం
Published from Kurnool ---- Circulated by Andhrapradesh, Telangana & New Delhi
సంపుటి :03 సంచిక :257 పేజీలు 8 వెల : 5 ఆదివారం 08 జూన్ 2025



జాతీయ దినపత్రిక
ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం
వాస్తవాల్లే వార్తలుగా వ్రాసే సత్తా ఉన్న దినపత్రిక

వార్షికోత్సవ ప్రత్యేక సంచిక

ప్రకటనదారులకు, పాఠకులకు మా నమస్సుమాంజలులు...

9వ వార్షికోత్సవ సందర్భంగా ప్రకటనలు మంజూరు చేయుట గురించి పాఠకులారా !.. ఉదయం దినపత్రికను హృదయపూర్వకంగా అభిమానించినందుకు మేనేజ్‌మెంట్ మీకు అభినందనలు తెలియజేస్తుంది.

వాస్తవాలే వార్తలుగా మలుచుకొని నిజాన్ని ఇజంగా చేసుకొని నిరంతరం నూతన వరవడిలో పత్రికను మీ ముందుకు తెస్తున్నామన్నా విషయం మీకందరికీ తెలిసిందే.

పత్రిక నడవాలంటే ఆర్థిక మూలాలు ముఖ్యం. కావున మీరంతా వార్షికోత్సవ సందర్భంగా ప్రకటనలు మంజూరు చేసి పత్రికాభివృద్ధికి మీ వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా అందజేయవలసిందిగా ఆకాంక్షిస్తున్నాము ....

మీ... ఉదయం దినపత్రిక ఎడిటర్

టారీఫ్

| మల్టీకలర్ | బ్లాక్ & వైట్ పేజీ |
|---|---|
| బ్యాక్ కవర్ పేజీ మల్టీకలర్ : 50,000/- | బ్యాక్ పేజీ : 20,000/- |
| ఇన్నర్ మల్టీకలర్ పేజీ : 20,000/- | ఇన్నర్ పేజీ : 20,000/- |
| ఫ్రంట్ మల్టీకలర్ పేజీ : 70,000/- | ఫ్రంట్ పేజీ : 30,000/- |

ప్రకటనదారులకు విజ్ఞప్తి...

గమనిక : సకాలంలో ప్రకటనల తాలుకా ఫోటోలు మరియు మెటీరియల్‌ను ఉదయం తెలుగు దినపత్రిక విలేకరులకు అందజేయవలసిందిగా కోరడమైనది.



## రాష్ట్రంలో గాడితప్పిన వ్యవస్థలు

రెడ్‌బుక్ రాజ్యాంగం నడుస్తోంది

రాష్ట్రపతి, ప్రధానికి ఫిర్యాదు చేస్తాం: సజ్జల

2లో..

## రాష్ట్ర మహిళలను అవమానిస్తారా




ఇంత దిగజారుడు రాతలతో పైశాచికానందమా

అమరావతి తల్లుల శాపం తగలక మానదు

జగన్ వెంటనే క్షమాపణలు చెప్పాలి

మంత్రి లోకేశ్ ట్వీట్

2లో..



# వన్‌టైమ్ ఎమ్మెల్యేలుగా మిగిలిపోవద్దు

ప్రజల్లోకి వెళ్లండి..కార్యక్రమాలు వివరించండి

ప్రతి ఒక్కరూ పనితీరు మెరుగు పర్చుకోవాల్సిందే

కూటమి ప్రభుత్వంపై నమ్మకాన్నిపెంచే లాగా వ్యవహరించాలి

ప్రభుత్వం ఏర్పడి ఏడాది సందర్భంగా 12న ర్యాలీలు, విజయోత్సవాలు

పార్టీ నేతలతో చంద్రబాబు టెలికాన్ఫరెన్స్

**అమరావతి:** కూటమిపై ఎన్నో ఆశలతో ప్రజలు గెలిపించారని.. ఎమ్మెల్యేలు అందరూ అందుకు అనుగుణంగా నడుచుకోవాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు కోరారు. ప్రజలు అన్నీ గమనిస్తున్నారనే విషయాన్ని ఎమ్మెల్యేలు గుర్తుపెట్టుకోవాలని సీఎం చంద్రబాబు సూచించారు. వన్ టైం ఎమ్మెల్యేలుగా మిగిలిపోవద్దని, పనితీరు మెరుగు పరుచుకోవాలని ఆదేశించారు. ప్రజల్లో కూటమి ప్రభుత్వంపై నమ్మకాన్నిపెంచే విధంగా ఎమ్మెల్యేలు వ్యవహరించాలని కోరారు. శనివారం తెలుగుదేశం కార్యకర్తలు, నేతలు, ఎమ్మెల్యేలతో అమరావతిలోని టీడీపీ కార్యాలయంలో సీఎం చంద్రబాబు టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాదైనా సందర్భంగా జూన్ 12వ తేదీన అమరావతిలో 2 వేలమందితో ఓ కార్యక్రమం నిర్వహించాలని నిర్ణయం తీసుకున్నామని సీఎం చంద్రబాబు తెలిపారు. ఈ టెలీ కాన్ఫరెన్స్‌లో ఏడాది పాలనపై 12న నియోజకవర్గాల్లో విజయోత్సవ ర్యాలీలు చేయాలని నిర్ణయించారు. అదే రోజున సాయంత్రం ఎన్డీయే పక్షాలు, అధికార యంత్రాంగంతో సమీక్ష నిర్వహించనున్నారు. వచ్చే నాలుగేళ్లలో చేపట్టే కార్యక్రమాలపై ఇక్కడ చర్చించనున్నారు.ఆ తర్వాత కూడా ఏపీవ్యాప్తంగా ఇలాంటి కార్యక్రమం చేపట్టాలని సీఎం చంద్రబాబు ఆదేశాలు జారీ చేశారు. ఆయా కార్యక్రమాల్లో ఎన్డీఏ ప్రభుత్వం ఏడాదిలో చేపట్టిన అభివృద్ధి పనుల గురించి ప్రజలకు వివరించాలని సూచించారు. ఎమ్మెల్యేలు ఎవరెవరు ఏం చేస్తున్నారనే సమాచారం తన దగ్గర ఉందని తెలిపారు. పార్టీ కార్యకర్తలు, నేతలు నిరంతరం ప్రజలకు అందుబాటు-లో ఉండాలని ఆదేశించారు. ఎన్డీఏ కూటమి అధికారంలోకి వచ్చే నాటికి ఏపీలో ఉన్న పరిస్థితులు కూడా ప్రజలకు తెలియజేయాలని సీఎం చంద్రబాబు ఆదేశాలు జారీ చేశారు. 2024 జూన్‌కి ముందు రాష్ట్రం ఆర్థిక సంక్షోభంలో ఉందని గుర్తుచేశారు. తాను నాలుగోసారి సీఎం అయ్యానని.. కానీ ఇలాంటి పరిస్థితి ఎప్పుడు చూడలేదని వెల్లడించారు.

**2024 జూన్‌కి ముందు రాష్ట్రం ఆర్థిక సంక్షోభంలో ఉందని గుర్తుచేశారు. తాను నాలుగోసారి సీఎం అయ్యానని.. కానీ ఇలాంటి పరిస్థితి ఎప్పుడు చూడలేదని వెల్లడించారు. అయినా ఏపీ ఆర్థిక పరిస్థితిని చక్కదిద్దే ప్రయత్నం చేస్తున్నామని సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు. సంక్షేమం, అభివృద్ధిని కొనసాగిస్తున్నామని తెలిపారు.**



## బనకచర్లపై కేంద్రం ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు

ఎపి ప్రభుత్వం కేంద్రానికి డిపిఆర్ ఇచ్చింది

సిఎం రేవంత్ కూడా జలవనరుల శాఖను కలవాలి

కేంద్రమంత్రి కిషన్ రెడ్డి కీలక వ్యాఖ్యలు

కేంద్ర ప్రభుత్వం నిష్పక్షపాతంగా వ్యవహరిస్తోందని కిషన్ రెడ్డి తెలిపారు. రాష్ట్ర అధ్యక్ష ఎన్నికకు ఎలిజిబిలిటీ- వచ్చింది అని కిషన్ రెడ్డి పేర్కొన్నారు. త్వరలో అధ్యక్షుడి ఎన్నిక ఉంటుంది.. నేను మరోసారి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడిగా ఉండను.. సేవ్ తెలంగాణ నినాదంతో బీజేపీ ముందుకు వెళ్తుంది.

2లో..

## మహారాష్ట్ర ఎన్నికల్లో రిగ్గింగ్

రాహుల్ ఆరోపణలపై ఇసి తీవ్ర స్పందన

ఇది నిరాధార ఆరోపణలని వెల్లడి



2లో..



2లో..

## ఛత్తీస్‌ఘడ్‌లో కొనసాగుతున్న ఎన్‌కౌంటర్

తాజా కాల్పుల్లో మరో ఐదుగురు మావోల హతం



2లో..

## రాజకీయ లబ్ధి కోసం కాంగ్రెస్ విషప్రచారం

కాళేశ్వరంపై తప్పడు ప్రచారాల గందరగోళం

నీళ్లిచ్చి కన్నీళ్లు తుడిచిన ఘనత కెసిఆర్‌ది

ఈ ప్రాజెక్టు వల్లనే యాసంగిలోనూ పంటలు

వాస్తవాలు-దుష్ప్రచారాలు..పై హరీష్ రావు పవర్‌పాయింట్ ప్రజెంటేషన్

# కూటమి పాలనలో ఆర్థికస్థితి ఆందోళనకరం

కాగ్ నివేదికలే ఇందుకు నిదర్శనం

వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్



**అమరావతి:** చంద్రబాబు కూటమి పాలనలో రాష్ట్ర ఆర్థిక పరిస్థితి తీవ్ర ఆందోళనకరంగా మారిందని వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్ అన్నారు. కాగ్ నివేదికలే ఈ విషయాన్ని స్పష్టం చేస్తున్నాయని వైఎస్ జగన్ తెలిపారు. కూటమి ప్రభుత్వం చెప్పేదానికి పూర్తి విరుద్ధంగా కాగ్ నివేదికలు వాస్తవాలను వెల్లడి చేస్తున్నాయని చెప్పారు. వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్ తాజాగా కాగ్ నివేదికలను బయటపెట్టారు. వైఎస్ జగన్ ట్విట్టర్ వేదికగా..'రాష్ట్ర ఆర్థిక పరిస్థితి తీవ్ర ఆందోళనకరంగా మారింది. కాగ్ నివేదికలే ఈ విషయాన్ని స్పష్టం చేస్తున్నాయి. గత ఏప్రిల్ నెలలో జీఎస్టీ వసూళ్లు అత్యధికంగా రూ.3,354 కోట్లు- ఉన్నట్లు-గా ప్రభుత్వం ప్రకటన చేసింది. కానీ, ఇది అబద్ధమని కాగ్ నివేదిక వాస్తవ లెక్కలను ప్రకటించింది. 2024 ఏప్రిల్‌తో పోల్చితే 2025 ఏప్రిల్‌లో ప్రభుత్వ ఆదాయం ఏకంగా 24.20 శాతం తగ్గింది. ఈ వాస్తవాలను కాగ్ నివేదిక బయట పెట్టగానే ప్రభుత్వం కుట్రపూరితంగా వ్యవహరించింది. ఏప్రిల్ విషయాలు చెప్పకుండా మే నెలలో జీఎస్టీ ఆదాయాలు రికార్డు స్థాయిలో పెరుగుతాయంటూ ప్రభుత్వం ప్రకటనలు చేస్తుంది. సర్దుబాటు-కారణంగా కేంద్రం నుంచి రావాల్సిన రూ.796 కోట్లు-తగ్గిందనీ, అందువలన జీఎస్టీ ఆదాయాలు తగ్గాయని ప్రకటించింది. నిజానికి సర్దుబాట్లన్నీ లెక్కించిన తర్వాతనే నికర జీఎస్టీని లెక్కగడతారు. కానీ, జీఎస్టీ ఆదాయాల గురించి కాగ్ నిజాలను వెలుగులోకి తేగానే దాన్ని కప్పిపుచ్చేందుకు ప్రభుత్వం ఇలాంటి ప్రకటనలను చేస్తోంది. టీడీపీ ప్రభుత్వం చెప్పేదానికి పూర్తి విరుద్ధంగా కాగ్ నివేదికలు వాస్తవాలను వెల్లడి చేస్తున్నాయి. దాన్ని బట్టి చూస్తే రాష్ట్ర ఆర్థిక పరిస్థితి మందగమనంలో ఉంది. గతేడాదితో పోల్చితే పన్ను ఆదాయాలు 12.21 శాతం తగ్గాయి. పన్నేతర ఆదాయాలు 22.01 శాతం తగ్గాయి. ఇది రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై మరింత ఆందోళన కలిగించే అంశం' అని చెప్పుకొచ్చారు.



2లో..

## కేబినెట్ విస్తరణకు కాంగ్రెస్ గ్రీన్ సిగ్నల్

నేడు మంత్రివర్గ ప్రమాణస్వీకారం

రాజ్‌భవన్‌లో ఏర్పాట్లకు ఆదేశాలు

ముగ్గురు లేదా నలుగురు ప్రమాణం

ఏయే వర్గాలకు ఛాన్స్ దక్కేది సస్పెన్స్

మంత్రివర్గ విస్తరణకు సంబంధించి ఏర్పాట్లు- చేయాల్సిందిగా రాజ్‌భవన్ వర్గాలను సీఎం కోరినట్లు తెలుస్తోంది. కేబినెట్ విస్తరణలో ముగ్గురికి చోటు- దక్కే అవకాశం ఉందని,అయితే ఈ ముగ్గురు ఎవరనే దానిపై ఉత్కంఠ నెలకొంది.

# కేబినేట్ విస్తరణకు కాంగ్రెస్ గ్రీన్ సిగ్నల్



హైదరాబాద్: తెలంగాణ మంత్రివర్గ విస్తరణపై కొనసాగుతున్న ఊహాగానాలకు తెరపడింది. ఎట్టకేలకు మంత్రివర్గ విస్తరణకు కాంగ్రెస్ హైకమాండ్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఆదివారం తెలంగాణ కేబినెట్ విస్తరణ జరగనుందని సమాచారం. మంత్రివర్గంలో కొత్తగా ముగ్గురికి చోటు– దక్కనున్నట్లు తెలుస్తోంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు ఇప్పటి వరకు 12 మంది కేబినెట్‌లో మంత్రులుగా ఉన్నారు. మరో ఆరు స్థానాలను భర్తీ చేయాల్సి ఉంది. అయితే ఏడాదిన్నరకు పైగా కేబినెట్ విస్తరణ జరగలేదు. దీంతో కాంగ్రెస్ పార్టీలో ఆశావాహుల సంఖ్య పెరిగింది. తమకు అవకాశం ఇవ్వాలంటూ అధిష్టానం చుట్టూ నేతలు తిరుగుతున్న పరిస్థితి. ఇటీవల మీనాక్షి నటరాజన్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జ్‌గా నియమితులైన తర్వాత ఆశావాహులంతా కూడా ఆమె కలిసి మంత్రి పదవి కోసం వినతులు చేశారు. కొత్తగా ఎన్నికైన నేతలు, సీనియర్ నేతలు తమకు అవకాశం కల్పించాల్సిందిగా సీఎం రేవంత్ రెడ్డితో పాటు–, ఢిల్లీలో కాంగ్రెస్ పార్టీ పెద్దలను కలుస్తున్నారు. ఈ క్రమంలో మంత్రి వర్గ విస్తరణపై కాంగ్రెస్ హైకమాండ్ సంకేతాలు ఇచ్చింది. ఈ క్రమంలో నేడు మంత్రి వర్గ విస్తరణ ఉండే అవకాశాలు కన్పిస్తున్నాయి. దీనిపై రాజ్‌భవన్ నుంచి అధికారిక ప్రకటన వెలువడే అవకాశం ఉంది. మంత్రివర్గ విస్తరణకు సంబంధించి ఏర్పాట్లు– చేయాల్సిందిగా రాజ్‌భవన్ వర్గాలను సీఎం కోరినట్లు తెలుస్తోంది. కేబినెట్ విస్తరణలో ముగ్గురికి చోటు– దక్కే అవకాశం ఉందని,అయితే ఈ ముగ్గురు ఎవరనే దానిపై ఉత్కంఠ నెలకొంది. మంత్రి వర్గంలో చోటు దక్కించుకునేందుకు అనేక మంది పోటీపడుతున్నారు. ఎస్సీ సామాజిక వర్గం నేతలు, రెడ్డి సామాజిక వర్గం నేతలు మంత్రి వర్గంలో స్థానం కోసం తీవ్రంగా ప్రయత్నిస్తున్నట్లు– తెలుస్తోంది. ఇప్పటి వరకు ఎస్సీ సామాజికవర్గానికి కేబినెట్‌లో ప్రాధాన్యత లేదు. ముదిరాజ్‌లకు కచ్చితంగా అవకాశం ఇస్తానని గత ఎన్నికల సమయంలో సీఎం రేవంత్ హామీ ఇచ్చిన విషయం తెలిసిందే. అంతేకాకుండా మైనార్టీలకు కూడా కేబినెట్‌లో చోటు లభించలేదు. ఈ క్రమంలో రేపటి కేబినెట్ విస్తరణలో బీసీ, ఎస్సీ, ఎస్టీ సామాజిక వర్గాలకు చెందిన ఎమ్మెల్యేలకు చోటు లభించే ఛాన్స్ ఉన్నట్లు– తెలుస్తోంది. ఓసీ సామాజిక వర్గానికి లేకుండా బీసీ, ఎస్సీ సామాజిక వర్గాలకు చెందిన వారికి మాత్రమే ఇచ్చే అవకాశం ఉందని కూడా ప్రచారం జరుగుతోంది. మాజీమంత్రి సుదర్శన్‌రెడ్డికి మంత్రివర్గంలో కచ్చితంగా చోటు ఇవ్వాల్సి ఒదేనని కొందరు నేతలు పట్టుబడుతున్నట్టు సమాచారం. ఇప్పటికే కసరత్తు చేసిన పేర్లను పార్టీ అధిష్ఠానానికి నివేదించినట్టు– తెలుస్తోంది. ఈరోజు రాత్రికి లేదా రేపు ఉదయానికి మంత్రివర్గంలోకి తీసుకునేవారి పేర్లపై స్పష్టత వచ్చే అవకాశముంది. ఆదివారం ప్రమాణ స్వీకార కార్యక్రమం నిర్వహణకు గవర్నర్ జిష్ణుదేవ్‌శర్మకు సమాచారం ఇచ్చినట్లు– తెలుస్తోంది. రేపు నాలుగైదు ముహుర్తాలు ఖరారు చేసినట్లు– సమాచారం. అయితే కాంగ్రెస్ అధిష్ఠానం నుంచి పేర్లు నిర్ధరణ అయ్యాక.. ఏ ముహూర్తంలో ప్రమాణస్వీకారం ఉంటుందో స్పష్టత వచ్చే అవకాశం ఉంది. పార్టీ ఇన్‌ఛార్జి మీనాక్షి నటరాజన్‌తో పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్, సీఎం రేవంత్‌రెడ్డి ఇప్పటికే పలు దఫాలుగా చర్చించారు.

## మహారాష్ట్ర ఎన్నికల్లో రిగ్గింగ్

**న్యూఢిల్లీ:** మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలపై లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ చేసిన ఆరోపణలపై ఎన్నికల కమిషన్ తీవ్రంగా స్పందించింది. రాహుల్ వాదనలు నిరాధారమని, చట్ట నియమాలకు అవమానమని ఎన్నికల కమిషన్ పేర్కొంది. ఎన్నికల కమిషన్ 2024 డిసెంబర్ 24న కాంగ్రెస్‌కు పంపిన సమాధానంలో ఈ వాస్తవాలన్నింటినీ ఎన్నికల కమిషన్ తన వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచింది. ఇలాంటి అంశాలను మళ్లీ మళ్లీ లేవనెత్తడం ద్వారా ఈ వాస్తవాలన్నింటినీ పూర్తిగా విస్మరించినట్లు కనిపిస్తోంది. ఎవరైనా ఏదైనా తప్పుడు సమాచారాన్ని వ్యాప్తి చేస్తే అది చట్టంపై అగౌరవానికి సంకేతం మాత్రమే కాకుండా, వారి సొంత రాజకీయ పార్టీ నియమించిన వేలాది మంది ప్రతినిధుల ప్రతిష్టను కూడా దెబ్బతీస్తుందని ఎన్నికల కమిషన్ పేర్కొంది. ఇది ఎన్నికల సమయంలో అవిశ్రాంతంగా, పారదర్శకంగా పనిచేసే లక్షలాది మంది ఎన్నికల సిబ్బందిని నిరాశ పరుస్తుంది. ఓటర్ల నుంచి ఏదైనా ప్రతికూల నిర్ణయం తర్వాత ఇలా చెప్పడం ద్వారా ఎన్నికల కమిషన్‌ను అపఖ్యాతి పాలు చేయడానికి ప్రయత్నించడం పూర్తిగా అసంబద్ధం అని పేర్కొంది. గత ఏడాది నవంబర్‌లో జరిగిన మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో రిగ్గింగ్ జరిగిందని రాహుల్ ఆరోపించారు. ఇదే తరహాలో త్వరలో బిహార్‌లో జరగనున్న ఎన్నికల్లోనూ రిగ్గింగ్ జరుగుతుందని ఆరోపించారు. ఈ మేరకు సోషల్ మీడియా వేదికగా ట్వీట్ చేశారు. మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల రిగ్గింగ్‌పై రాహుల్ రాసిన కథనాన్ని ఓ పత్రికలో పోస్టు చేశారు. ఆ పత్రిక రిపోర్టును ఆయన తన ఎక్స్‌లో షేర్ చేశారు. రిగ్గింగ్ ప్రజాస్వామ్యానికి 2024 మహారాష్ట్ర ఎన్నికలు బ్లూప్రింట్ అని, ఆ రిగ్గింగ్ ఎలా జరిగిందో ఈ ఆర్టికల్‌లో తెలుస్తుందన్నారు. ఐదు దశల్లో రిగ్గింగ్ జరుగుతుందని రాహుల్ పేర్కొన్నారు. తొలి దశలో ఎన్నికల సంఘంలో రిగ్గింగ్ పక్రియ ప్రారంభమవుతుందని.. ఎలక్టోరల్ రోల్‌కు నకిలీ ఓటర్లను జోడిస్తారని ఆరోపించారు. ఆ తర్వాత బోగస్ ఓట్ల ఆధారంగా బీజేపీ గెలుస్తుందని, ఆధారాలను దాచిపెడుతారని విమర్శించారు. రిగ్గింగ్‌ను మ్యాచ్ ఫిక్సింగ్‌తో పోల్చారు. చీటింగ్ చేసిన పార్టీ గెలుస్తుందని, కానీ దాని వల్ల వ్యవస్థలన్నీ నష్టపోతాయన్నారు. ప్రజల్లో విశ్వాసం నాశనం అవుతుందన్నారు. మహారాష్ట్రలో జరిగిన మ్యాచ్ ఫిక్సింగ్ .. త్వరలో బీహార్ ఎన్నికల్లో జరగ బోతోందన్నారు. మ్యాచ్ ఫిక్స్ ఎన్నికలు ఏ ప్రజాస్వామ్య దేశానికైనా విషం లాంటిందని వ్యాఖ్యానించారు.

## రాజకీయ లబ్ధి కోసం కాంగ్రెస్ విషప్రచారం

హైదరాబాద్:రాజకీయ లబ్ధి కోసమే కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్ నేతలు తప్పుడు ప్రచారం చేస్తున్నారని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు విమర్శించారు. మేడిగడ్డ బ్యారేజీలో రెండు పిల్లర్లు కుంగితే మొత్తం కాళేశ్వర ప్రాజెక్టు కూలినట్లు చెబుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నీళ్లిచ్చి కన్నీళ్లు తుడిచిన కేసీఆర్‌పై అభాండాలు వేస్తున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్, బీజేపీ కలిసి తెలంగాణ గొంతు పిసికే ప్రయత్నం చేస్తున్నాయని చెప్పారు. కాళేశ్వరంపై ప్రజలకు వాస్తవాలు తెలియాలని, తాము చెప్పే విషయాలు నూటికి నూరుపాళ్లు నిజమన్నారు. 'కాళేశ్వరం ప్రాజెక్టుపై దుష్ప్రచారాలు–వాస్తవాలు' అనే పేరుతో తెలంగాణ భవన్‌లో హరీశ్‌రావు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. 'కాళేశ్వరం అంటే 3 బ్యారేజీలు, 15 రిజర్వాయర్లు, 19 సబ్‌స్టేషన్లు, 21 పంప్‌హౌస్‌లు, 203 కి.మీ సొరంగాలు, 1,531 కి.మీ గ్రావిటీ– కాలువలు, 98 కి.మీ ప్రెజర్ మెయిన్స్, 141 టీ–ఎంసీల స్టోరేజీ కెపాసిటీ–, 530 మీటర్ల ఎత్తుకు నీటి ఎత్తిపోతలు. తమ్మిడిహట్టి నుంచి ఎల్లంపల్లికి నీరు ఎత్తిపోసేలా మొదట రూపకల్పన చేశారు. తమ్మిడిహట్టి వద్ద నీళ్లు తక్కువ ఉంటాయని ప్రాజెక్టును మేడిగడ్డకు మార్చాం. మేడిగడ్డ బ్యారేజీని 7 బ్లాకులుగా 85 పియర్లుగా నిర్మించారు. కాళేశ్వరం లేకుండా పంటలు పండాయని కాంగ్రెస్ చెబుతోంది. ఈ ప్రాజెక్టు వల్లనే యాసంగిలోనూ పంటలు పండాయి. ఈ ప్రాజెక్టుకు 3 వనరుల ద్వారా నీటి లభ్యత ఉంది. ఆ నీటితో వేలాది చెరువులు నింపొచ్చు. మేడిగడ్డ నుంచి మల్లన్న సాగర్ వరకు నిర్మించినవన్నీ వాడకంలోనే ఉన్నాయి. కాళేశ్వరం కింద కాలువ ద్వారానే 90 వేల ఎకరాలకు నీరు అందించొచ్చని అన్నారు. రాష్ట్ర విభజన సమయంలో తెలంగాణకు గోదావరి జలాల్లో 940 టీఎంసీలు కేటాయించారు. తెలంగాణ గోదావరి జలాలను ఏనాడూ 400 టీఎంసీలకు మించి వాడుకోలేదు. ప్రాణహిత–చేవెళ్ల ప్రాజెక్టుకు కాంగ్రెస్ ప్రభుత్వం నాలుగేళ్లలో అనుమతులు కూడా సాధించలేదు. ప్రాజెక్టు నిర్మాణాన్ని ప్రారంభించకుండానే కాలువల తవ్వకం పనులు చేపట్టారు. 2007లో ప్రాణహిత–చేవెళ్ల ప్రాజెక్టు

వ్యయాన్ని రూ.17 వేల కోట్లుగా చెప్పారు. ప్రాజెక్టు ప్రారంభించకముందే 2011నాటికి అంచనా వ్యయాన్ని రూ.40 వేల కోట్లకు పెంచారు. ప్రాణహిత – చేవెళ్ల ప్రాజెక్టు ద్వారా కేవలం 11 టీఎంసీల నీటి మాత్రమే నిల్వ చేసే అవకాశం ఉండేది. కానీ, కేసీఆర్ ముందుచూపుతో కాళేశ్వరం ద్వారా 141 టీ–ఎంసీల నీరు నిల్వ ఉండేలా 16 రిజర్వాయర్ల నిర్మాణం జరిగింది. మేడిగడ్డ, అన్నరం, సుందిళ్ల, మేడారం, మల్కపేట, అనంతగిరి, రంగనాయక సాగర్, మల్లన్న సాగర్, కొండ పోచమ్మ సాగర్, బస్వాపూర్, గంధమల్ల, కొండం చెరువు, భూంపల్లి, మోతె, ధర్మారావుపేట, కాటేవాడి, ముద్దోజివాడి, తిమ్మక్కపల్లి రిజర్వాయర్లలో 141 నీటి నిల్వ సామర్థం ఉంది. ఒక్క మల్లన్న సాగర్ లోనే 50 టీ–ఎంసీల నీటి నిల్వ ఉంటు–ంది. ఎస్సారెస్పీకి నీళ్లు రానప్పుడు, కడెం నిండకుండా ఎల్లంపల్లికి కూడా నీళ్లు రానపుడు, మేడిగడ్డలో నీళుంటాయి. ఎక్కడా నీళ్లు లేనపుడు కూడా నీళ్లు లభ్యమయ్యే పాయింట్ మేడిగడ్డ. వర్షాలు బాగా కురిసినపుడు ఎస్సారెస్పీ నుంచి మిడ్ మానేరుకు నీళ్లు తెచ్చుకున్నట్లు వివరించారు. మిడ్ మానేర్ లో పంప్ చేసి నుంచి అన్నపూర్ణ, రంగనాయక సాగర్, మల్లన్న సాగర్, కొండ పోచమ్మ సాగర్ వరకు నీళ్లు తెచ్చుకున్నం. కాళేశ్వరంలో అంతర్భాగమైన వీటి అంతటా లక్షల ఎకరాల్లో పంటలు పండినయి. కాళేశ్వరం ప్రాజెక్టులో కట్టిన మోటార్లతోనే అన్నపూర్ణకు నీళ్లొచ్చినయి. అన్నపూర్ణలో పెట్టిన మోటార్లతో రంగనాయక సాగర్‌కు నీళ్లొచ్చినయి. రంగనాయక సాగర్ మోటార్లతో మిడ్ మానేర్‌కు నీళ్లొచ్చినయి. మిడ్ మానేర్ మోటార్లతో మల్లన్నసాగర్‌కు, అక్కడి మోటార్లతో కొండ పోచమ్మ సాగర్‌కు నీళ్లొచ్చినయి. ఇదంతా కాళేశ్వరంలో భాగంగానే.. వ్యవస్థ అంతా పనిచేయడం వల్లనే లక్షల ఎకరాల్లో పంట పండింది. కాళేశ్వరం కింద ఒక్క ఎకరా పారలేదు అంటడు సీఎం రేవంత్ రెడ్డి. ఇక ఉత్తమ్ కుమార్ రెడ్డి అయితే, 50 వేల ఎకరాలు మాత్రమే సాగయింది అంటడు. ఇంకో కాంగ్రెస్ నాయకుడేమో లక్ష ఎకరాలే పారింది అంటడు. ఎవరి ఇష్టం వచ్చినట్లు– వారు, ఒక్కో నాయకుడు ఒక్కో లెక్క చెబుతడు. కాళేశ్వరం నీళ్లతో ఇప్పటి వరకు నేరుగా 98,570 ఎకరాల కొత్త ఆయకట్టుకు నీరందింది. కాళేశ్వరం ప్రాజెక్టు కాల్వల ద్వారా నింపిన 456 మైనర్ ఇరిగేషన్ ట్యాంకుల ద్వారా 39,146 ఎకరాల కొత్త ఆయకట్ట–కు నీరందింది. కాళేశ్వరం ప్రాజెక్టు నీటితో ఎస్సారెస్పీ స్టేజీ 1, ఎస్సారెస్పీ స్టేజీ 2 మరియు నిజాంసాగర్ నీటితో నింపిన 2143 మైనర్ ఇరిగేషన్ ట్యాంకుల ద్వారా 1 లక్షా 67 వేల కొత్త ఆయకట్టు– సాగయింది. ఎస్సారెస్పీ స్టేజీ 1, ఎస్సారెస్పీ స్టేజీ 2, నిజాంసాగర్ ప్రాజెక్టులకు కాళేశ్వరం నీరందించి 17 లక్షల 8 వేల ఎకరాల ఆయకట్టు–ను స్థిరీకరించడం జరిగింది. కాళేశ్వరం నీళ్లు కూడెల్లి వాగు, హల్దీ వాగుల ద్వారా 66 చెక్ డ్యాములతో మరో 20 వేల 576 ఎకరాలకు సాగునీరందిందని హరీశ్‌రావు అన్నారు.

## ఛత్తీస్‌ఘడ్‌లో కొనసాగుతున్న ఎన్‌కౌంటర్

రాయ్‌పూర్: ఛత్తీస్‌గఢ్ అడవుల్లో గత కొన్ని రోజులుగా తుపాకుల మోత మోగుతోంది. ఆపరేషన్ కగార్‌లో భాగంగా యాంటీ నక్సల్ ఆపరేషన్ చేపట్టిన భద్రతా దళాలు.. కంటికి కనిపించిన మావోయిస్టులను కాల్చుకుంటూ పోతున్నాయి. ఇప్పటికే పలువురు అగ్రనేతలు ఎదురు కాల్పుల్లో మృతి చెందిన విషయం తెలిసిందే. తాజాగా శనివారం కూడా ఛత్తీస్‌గఢ్‌లో భారీ ఎన్‌కౌంటర్ చోటుచేసుకుంది.

బీజాపూర్ ల్లాలోని నేషనల్ పార్క్ అటవీ ప్రాంతంలో శనివారం జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఐదుగురు మావోయిస్టులు మరణించారు. ఘటనాస్థలిలో రెండు ఏకే 47 రైఫిళ్లు, భారీగా ఆయుధాలు, పేలుడు పదార్థాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. నాలుగు రోజులుగా అటవీ ప్రాంతంలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఏడుగురు మావోయిస్టులు మరణించారు. బీజాపూర్ జిల్లాలోని నేషనల్ పార్క్ అటవీ ప్రాంతంలో మావోయిస్టులు సంచరిస్తున్నారనే సమాచారం మేరకు జిల్లా రిజర్వ్ గార్డ్స్(డీఆర్‌జీ), స్పెషల్ టాస్క్‌ఫోర్స్(ఎస్‌టీ–ఎఫ్) భద్రతా దళాలు గత నాలుగు రోజులుగా సెర్చ్ ఆపరేషన్ నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో గురు, శుక్రవారాల్లో జరిగిన ఎన్‌కౌంటర్‌లో సుధాకర్, భాస్కర్ మరణించారు. భాస్కర్‌పై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రూ.20 లక్షలు, ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వం రూ.25 లక్షల రివార్డు ప్రకటించగా, సుధాకర్‌పై రూ.40 లక్ష రివార్డు ఉన్నది.

# రాష్ట్ర మహిళలను అవమానిస్తారా



అమరావతి: అమరావతి దేవతల రాజధాని కాదు అది వేశ్యల రాజధాని అంటూ సాక్షి టీవీ జర్నలిస్టు చేసిన వ్యాఖ్యలను మంత్రి నారా లోకేష్ తీవ్రంగా తప్పుబట్టారు. అమరావతి మహిళలను ఉద్దేశించి సాక్షి మీడియాలో వచ్చిన వార్తలపై సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా మంత్రి లోకేశ్ తీవ్రంగా స్పందించారు. రాజధాని మహిళలను అవమానిస్తే కాలగర్భంలో కలిసిపోవడం ఖాయమంటూ హెచ్చరించారు. మహిళలను ఇంత ఘోరంగా అవమానిస్తారా అంటూ విరుచుకుపడ్డారు. అమరావతి ముమ్మాటికీ దేవతల రాజధానే అంటూ మంత్రి లోకేష్ స్పష్టం చేశారు. మహిళలను ఇంత ఘోరంగా మీడియా సాక్షిలో అవమానిస్తారా జగన్ అంటూ ప్రశ్నించారు.రాష్ట్ర మహిళలను అవమానపరుస్తూ క్షమించరాని నేరానికి పాల్పడిన జగన్ రెడ్డి బేషరతుగా మహిళా లోకానికి క్షమాపణ కోరాలని డిమాండ్ చేశారు. లేకపోతే రాష్ట్రంలో మహిళలని హింసించే మందుల్లేని మహమ్మారితో బాధపడుతున్న జగన్ మాయ రోగం పూర్తిగా నయం చేస్తామన్నారు. 'దేవతల రాజధాని అమరావతి.. దెయ్యం జగన్ పనిపడుతుంది' అంటూ మంత్రి ట్వీట్ చేశారు అమ్మల ఆత్మాభిమానం మీద, అమరావతి మీద విద్వేషంతో చేస్తున్న అసత్య ప్రచారం దిగజారుడుతనానికి పరాకాష్ట అంటూ వ్యాఖ్యలు చేశారు. ఆకాశంపై ఉమ్మేయాలనుకుంటే, అది మీ మీదే పడుతుందన్నారు. అమరావతిపై విషం చిమ్మాలనుకుంటే అది తాడేపల్లి ప్యాలెస్‌లో పడుతుందని తెలిపారు. అమరావతి ముమ్మాటికీ దేవతల రాజధానే అంటూ మరోసారి స్పష్టం చేశారు. భూములను త్యాగాలు చేసిన అమ్మల అమరావతి అని అన్నారు. మూడు రాజధానుల కపట కుట్ర పొత్తిళ్లలో తంతుంటే, జై అమరావతి అని నినదించిన శాంతమూర్తుల పవిత్ర భూమి రాజధాని

అని చెప్పుకొచ్చారు. జగన్ అనే సైతాన్‌ను తరిమేసిన అన్ని మతాల దేవతలు, దేవుళ్లు కొలువైన రాజధాని అమరావతి అని అన్నారు. కన్నతల్లిని, సొంత చెల్లిని తరిమేసిన దుర్మార్గుడికి మహిళల త్యాగాలు, గొప్పతనం ఏం తెలుస్తుంది అంటూ ఫైర్ అయ్యారు. మహిళల జోలికి వచ్చినా, ఆడపిల్లలను అల్లరి చేసినా, అఘాయిత్యాలకు పాల్పడినా వారికి అదే చివరి రోజు అని ముఖ్యమంత్రి చంద్రబాబు పదేపదే హెచ్చరిస్తున్నారన్నారు. విద్యార్థి దశ నుంచే మహిళలను గౌరవించేలా పాఠాలు బోధిస్తున్నామని తెలిపారు. మహిళల ఆత్మవిశ్వాసాన్ని దెబ్బతీసేలా మాట్లాడిన వారిని చట్ట ప్రకారం శిక్షిస్తున్నామన్నారు.

అమరావతిపై విషం చిమ్మేందుకు జన్మనిచ్చిన అమ్మలను, జన్మంతా మనతో నడిచిన మహిళా లోకాన్ని కించపరిచిన జగన్ రెడ్డి గ్యాంగ్‌ను ఎట్టి పరిస్థితుల్లో క్షమించమన్నారు. మహిళలను కించపరిచేలా చీర, గాజులు పెడతాం.. ఆడపిల్లలా ఏడొద్దు, తామేమి గాజులు తొడుక్కోలేదు..

వంటి మాటలు ఎవ్వరు మాట్లాడినా కూటమి ప్రభుత్వం ఊరుకోదని వార్నింగ్ ఇచ్చారు. అమరావతి: అమరావతిపై విషం చిమ్మేందుకు జన్మనిచ్చిన అమ్మలను, జన్మంతా మనతో నడిచిన మహిళా లోకాన్ని కించపరిచిన జగన్‌రెడ్డి గ్యాంగ్‌ని ఎట్టి పరిస్థితుల్లో క్షమించబోమని ఐటీ–, విద్యాశాఖల మంత్రి నారా లోకేశ్ స్పష్టం చేశారు. మహిళల్ని అవమానపరుస్తూ క్షమించరాని నేరానికి పాల్పడిన జగన్‌రెడ్డి బేషరతుగా మహిళా లోకానికి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. మహిళల జోలికి వచ్చినా, ఆడపిల్లలను అల్లరి చేసినా, అఘాయిత్యాలకు పాల్పడినా వారికి అదే చివరి రోజని సీఎం చంద్రబాబు పదే పదే హెచ్చరించారని గుర్తు చేశారు. మందుల్లేని మహమ్మారితో బాధపడుతున్న జగన్ మాయరోగం నయం చేస్తాం. మహిళలను అవమానించిన వారు కాలగర్భంలో కలిసిపోవడం ఖాయం. అమరావతిపై విషయం చిమ్మితే అది వెళ్లి తాడేపల్లి ప్యాలెస్‌లో పడుతుంది. మహిళల ఆత్మవిశ్వాసాన్ని దెబ్బతీసేలా మాట్లాడిన వారిని చట్ట ప్రకారం శిక్షిస్తాం' అని లోకేశ్ హెచ్చరించారు.

## రాష్ట్రంలో గాడితప్పిన వ్యవస్థలు



అమరావతి: ఏపీలో వ్యవస్థలు గాడి తప్పాయి.. రాష్ట్రంలో జరుగుతోన్న క్రైమ్, ప్రస్తుత పరిస్థితినిప్రధాని నరేంద్ర మోడీ, రాష్ట్రపతి ద్రౌపది ముర్ము దృష్టికి తీసుకెళ్తాం అని వైఎస్ఆర్ కాంగ్రెస్

పార్టీ నేత సజ్జల రామకృష్ణారెడ్డి అన్నారు.. పోలీసుల వేధింపులు భరించలేక ఆత్మహత్యాయత్నానికి పాల్పడి చికిత్స పొందుతున్న లక్ష్మీనారాయణ కుటుంబ సభ్యులను గుంటూరు రమేష్ హాస్పిటల్‌లో వైసీపీ నేతలతో కలిసి పరామర్శించిన సందర్భంగా సజ్జల రామకృష్ణారెడ్డి.. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. చంద్రబాబు నాయకత్వంలో కూటమి ఏర్పాటై ఏడాది అయ్యింది. ఎన్నికలకుముందు మా పాలన డిఫరెంట్ గా ఉంటుందన్నారు. ఇప్పుడు రెడ్ బుక్ రాజ్యాంగం అమలు చేస్తున్నారు. పోలీసు వ్యవస్థను ప్రైవేటు– ఆర్మీలా తయారు చేసి ప్రత్యర్థులపై దాడులు చేస్తున్నారు.. తప్పుడు కేసులు పెడుతున్నారు.. రోజూ పది తప్పుడు కేసులు పెడుతున్నారంటూ విమర్శించారు. అరాచక శక్తులు, గూండాలు చేసే పనులు వీళ్లు చేస్తున్నారు. రాష్ట్రంలో ఆర్గనైజ్డ్ గా క్రైం చేస్తున్నారు. క్రిమినల్ గ్యాంగ్‌కు యూనిఫారం వేసినట్లుంది ఈ వ్యవహారం అంటూ సంచలన ఆరోపణలు చేశారు సజ్జల రామకృష్ణారెడ్డి.. ఇక, లక్ష్మీనారాయణ ఏ పార్టీ అన్నది కాదు.. కులాన్ని తీసుకొచ్చారు. అసలు డీఎస్పీకి సివిల్ మ్యాటర్ లో ఏం పని..? అని ప్రశ్నించారు.. ఫ్రెండ్లీ పోలీస్ మరిచి యాభై ఏళ్లక్రితం ఎమర్జెన్సీకి తీసుకెళ్తున్నారని విమర్శించారు. రక్షించాల్సిన వారే అరాచక శక్తి అయితే ఎవరు ఏం చెయ్యగలరు..? అని ఆవేదన వ్యక్తం చేశారు.. శాతవసహన కాలేజీని అర్ధరాత్రి కూలగొట్టాల్సిన అవసరం ఏంటి..? దీని వెనుక టీ–డీపీ నేత ఉన్నారన్న ఆయన.. సంఘవిద్రోహక శక్తుల మాదిరిగా ప్రవర్తిస్తున్నారు. నిజాయితీ ఉన్న పోలీసులు లూప్ లైన్ లో ఉన్నారు. వ్యవస్థ గాడి తప్పింది.. అయినా, ఒక్కరిపై చర్యలు లేవు.. పోలీసులే పంచాయతి చేస్తారు... శిక్షలు కూడా వాళ్లే వేస్తారు అంటూ మండిపడ్డారు. మరణవాంగ్మూలం కంటే ఏది ఎక్కువ కాదు.. లక్ష్మీనారాయణ స్వయంగా పోలీసుల వేధింపుల గురించి చెప్పారు.. కృష్ణవేణి, సుధారాణిలను వేధించారు. ఆర్గనైజ్డ్ అరాచకానికి చట్టాన్ని కాపాడే పోలీసులను అడ్డం పెట్టు–కున్నారు.. ఇంత కన్నా దిగజారేది లేదు అంటూ ఫైర్ అయ్యారు సజ్జల.. సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ లు పరిస్థితి గమనించాలి.. అదుపుతప్పుతున్న వ్యవస్థలు రేపు మరింత డేంజర్ అవుతాయని హెచ్చరించారు. లక్ష్మీనారాయణ ఘటపై జ్యుడీషియల్ విచారణ జరిపించాలి.. తప్పులకు పాల్పడుతున్న పోలీసులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.. తప్పుడు కేసులు, వేధింపులపై కోర్టులు, మానవ హక్కుల సంఘం దృష్టికి తీసుకెళ్తాం అన్నారు.. ఇక, ప్రధాని మోడీ, రాష్ట్రపతి దృష్టికి రాష్ట్రంలో జరుగుతున్న ఘటనలు తీసుకెళ్తాం అని సజ్జల రామకృష్ణారెడ్డి అన్నారు..

# నేటినుంచి రెండ్రోజులు పాటు చేపమంది



హైదరాబాద్: బత్తిన సోదరుల ఆధ్వర్యంలో నేటి నుంచి చేప మందును పంపిణీ చేసేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తిచేశారు. మృగశిరకార్తె సందర్భంగా ఈ కర్యక్రమం ఏటా కొనసాగుతోంది. ఇందులో భాగంగా ఆదివారం, సోమవారం రెండురోజుల పాటు ఈ మందును పంపిణీ చేసేందుకు భారీగా ఏర్పాట్లు– చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో ఉదయం తొమ్మిది గంటల నుంచి చేప ప్రసాదాన్ని పంపిణీ చేసేందుకు 32 కౌంటర్లను ఏర్పాటు చేశారు. మృగశిర కార్తె సందర్భంగా ఉబ్బసం వ్యాధిగ్రస్తుల కోసం ప్రతి యేటా బత్తిని కుటుంబం ఆధ్వర్యంలో నిర్వహించే చేప మందు పంపిణీ కార్యక్రమాన్ని ఈ నెల 8, 9 తేదీల్లో రెండు రోజుల పాటు నిర్వహించేందుకు జిహెచ్‌ఎంసి, మత్స్యశాఖ, ఆర్

అండ్ బి, వాటర్ వర్క్, విద్యుత్, పోలీస్, ట్రాఫిక్, రెవెన్యూ తదితర శాఖ ల అధికారులు సమన్వయంతో చేప మందు కోసం వచ్చే ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా ఏర్పాట్లు– పూర్తిచేశారు. చేపమందు కోసం వివిధ రాష్ట్రాల నుంచి తరలివచ్చే అస్తమా రోగులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. చేప మందు కోసం లక్షలాది గా తరలివచ్చే అవకాశం ఉన్నందున లా అండ్ ఆర్డర్ పోలీసులు ముందు జాగ్రత్త చర్యగా కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టారు. చేప మందు పంపిణీ కోసం లక్షన్నర చేప పిల్లలను అందుబాటులో ఉంచనున్నట్లు– మత్స్యశాఖ అధికారులు పేర్కొన్నారు.అయితే, ఐదు లక్షల మంది చేపమందు చేసుకునేందుకు రావచ్చని, ఇందుకోసం అవసరమైన ఏర్పాట్లు– చేస్తున్నట్లు– బత్తిన సోదరులు,అధికారవర్గాలు పేర్కొంటున్నారు. వందలాది మంది ఉత్తర భారతీయులు చేప మందు కోసం 2 రోజుల ముందుగానే ఎగ్జిబిషన్ గ్రౌండ్‌కు చేరుకుని, చేపమందు కోసం ఏర్పాటు– చేసిన షెడ్లలో సేద తీరుతున్నారు. దీంతో వివిధ స్వచ్ఛంధ సంస్థలు ఇతర రాష్ట్రాల నుండి చేప మందు కోసం ఎగ్జిబిషన్ గ్రౌండ్‌కు తరలివచ్చిన అస్తమా రోగులు, వారి సహాయకులకు భోజన సదుపాయం కల్పిస్తున్నాయి. మొత్తం 32 కౌంటర్ల ద్వారా చేపమందు పంపిణీకి సన్నాహాలు చేస్తుండగా, మహిళలు, పురుషులకు వేర్వేరుగా క్యూ లైన్‌లు ఏర్పాటు– చేసి, వృద్ధులు, వికలాంగులు, చిన్నారులతో పాటు– విఐపిలకు ప్రత్యేక కౌంటర్ల ద్వారా చేపమందు పంపిణీకి ఏర్పాట్లు– చేస్తున్నారు. చేపమందు పంపిణీ సందర్భంగా ప్రజల సౌకర్యార్థం మొబైల్ టాయిలెట్లను ఏర్పాటు– చేయడంతో పాటు– పారిశుద్ధ నిర్వహణ కోసం 3 షిఫ్టుల్లో 300 మంది పారిశుద్ధ సిబ్బంది అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటున్నారు. ప్రతి షిఫ్టుకు 100 మంది పారిశుద్ధ సిబ్బందితో నిర్వహణ ఏర్పాట్లను పర్యవేక్షించనుండగా, జలమండలి అ ధికారులు లక్షలాది మంచినీటి ప్యాకెట్ల పంపిణీ కోసం ఏర్పాట్లు– చేశారు. అన్ని ప్రధాన ప్రాంతాల నుండి ప్రత్యేక బస్సులను నడిపేందుకు ఆర్టీసీ అధికారులు చర్యలు చేపట్టారు.

## బనకచర్లపై కేంద్రం ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు



హైదరాబాద్ : బనకచర్ల ప్రాజెక్టుపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. బనకచర్ల మీద కేంద్రం నిర్ణయం తీసుకోలేదని తేల్చి చెప్పారు. గోదావరి జలాల పంపిణీ మేరకు తెలంగాణకు అన్యాయం జరగవద్దని, ఈ విషయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేంద్ర ప్రభుత్వానికి లేఖ రాయాలని కోరుతున్నాను.. ఎందుకు బనకచర్ల ప్రాజెక్టును నిలిపి వేయాలనే దానిపై పూర్తి వివరాలతో జల వనరుల శాఖను కలవాలని కోరారు. బనకచర్ల ప్రాజెక్టు వలన తెలంగాణకి ఏ విధంగా నష్టం జరుగుతోందో డీటెయిల్డ్ గా లేఖ రాయాలని తెలంగాణ ప్రభుత్వానికి సూచనలు చేశారు. అయితే, గత వారం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కేంద్రానికి డీపీఆర్ ఇచ్చిందని అన్నారు. కేంద్రం ఇంకా ఆ రిపోర్ట్ పరిశీలించలేదు.. బనకచర్ల ప్రాజెక్ట్ రిపోర్ట్ చదవలేదు.. అధ్యయనం చేసిన తరువాత నిర్ణయం తీసుకుంటుంది.. కేంద్ర ప్రభుత్వం నిష్పక్షపాతంగా వ్యవహరిస్తోందని కిషన్ రెడ్డి తెలిపారు. రాష్ట్ర అధ్యక్ష ఎన్నికకు ఎలిజిబిలిటీ– వచ్చింది అని కిషన్ రెడ్డి పేర్కొన్నారు. త్వరలో అధ్యక్షుడి ఎన్నిక ఉంటుంది.. నేను మరోసారి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడిగా ఉండను.. సేవ్ తెలంగాణ నినాదంతో బీజేపీ ముందుకు వెళ్తుంది.. తెలంగాణలో అధికారమే లక్ష్యంగా ముందుకెళ్తాం అన్నారు. బీజేపీ నేతగా ఈటల రాజేందర్ ను కాళేశ్వరం కమిషన్ ముందుకు

వెళ్లలేదు.. గత ఆర్థిక మంత్రిగా ఈటల విచారణకు వెళ్లారు.. బీజేపీ స్టాండ్ చెప్పాలని కమిషన్ అడగలేదు.. ఆర్థిక మంత్రిగా ఏం జరిగిందో ఈటల కమిషన్ ముందు వివరించారు.. ఇక, తుమ్మల నాగేశ్వర్ రావు ఆల్ పార్టీ మంత్రి.. బీఆర్ఎస్, టీడీపీ, కాంగ్రెస్ పార్టీలలో మంత్రిగా పని చేశారని కిషన్ రెడ్డి ఎద్దేవా చేశారు. దేశంలో గత 11 ఏళ్లుగా సుపరిపాలన సాగుతోందని, అందుకే యావత్ ప్రపంచం భారత్ వైపు చూస్తోందని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. ప్రధాని మోదీ చేపట్టిన కార్యక్రమాలను సామాజిక మాధ్యమాల ద్వారా వివరించాలని, వ్యతిరేక ప్రచారాలను ఎప్పటికప్పుడు తిప్పికొట్టాలని భాజపా శ్రేణులకు పిలుపునిచ్చారు. తెలంగాణకు కేంద్రం అన్ని రంగాల్లో నిధులిచ్చిందని తెలిపారు. ఉగ్రవాదుల చేతుల్లో వందలమంది చనిపోతే గతంలో కాంగ్రెస్ స్పందించలేదు. ఉగ్రవాదులు పర్యాటకులను చంపితే 'ఆపరేషన్ సిందూర్' పేరుతో దాడులు చేశాం. తెలంగాణ రాష్ట్రాన్ని రక్షించే పార్టీ భాజపా. కాంగ్రెస్, భారాసలు ప్రజలకిచ్చిన హామీలను మరిచిపోయాయని కిషన్ రెడ్డి విమర్శించారు.



# ముస్లిం సహోదరులందరికీ బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలియజేసిన....

**ఉదయం న్యూస్ వనపర్తి**

వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి.బక్రీద్ పండగ సందర్భంగా వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి ముస్లిం సహోదరులందరికీ పండగ శుభాకాంక్షలు తెలియజేశారు.శనివారం వనపర్తి పట్టణంలోని శ్రీనివాసపురం లో గల ఈద్గా వద్దకు చేరుకుని అలై బలై ఆలింగనాలు చేసుకొని శుభాకాంక్షలు తెలియజేశారు.త్యాగనిరతికి, సహనానికి, ప్రతీకగా జరుపుకునే బక్రీద్ పండుగ ముస్లిం సహోదరుల కుటుంబాలలో శాంతి నెలకొల్పాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు.కార్యక్రమంలో వనపర్తి వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, వనపర్తి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చీర్ల చందర్, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణయ్య, మాజీ ఎంపీపీ కిచ్చారెడ్డి మాజీ %ఓజ్ఎ% గొల్ల వెంకటయ్య, మాజీ కౌన్సిలర్లు, ముస్లిం మత పెద్దలు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పోలీసుల విధులు సవాళ్లతో కూడుకున్నవి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్



**ఉదయం న్యూస్ వనపర్తి**

పోలీసుల వీధినిర్వహన సవాళ్లతో కూడుకున్నవని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్ అన్నారు.

చిన్నంబావి పోలీస్ స్టేషన్ నందు హోంగార్డుగా పని చేస్తున్న లక్ష్మణ్ రావు శుక్రవారం రోజు హోంగార్డు విధులు నుండి ఉద్యోగవిరమణ పొందినారు. ఈ సందర్భంగా హోంగార్డు ను వారి కుటుంబ సభ్యుల, స్నేహితుల సమక్షంలో జిల్లా పోలీస్ కార్యలయంలో జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్ శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించారు. లక్ష్మణ్ రావు వారి కుటుంబ సభ్యులకు ఉద్యోగ విరమణ శుభాకాంక్షలు తెలియజేస్తూ పోలీసు డిపార్ట్మెంట్ నందు 20 సం.రాలపాటు సుదీర్ఘకాలం సేవలు అందించడం గొప్పవిషయమని, అభినందనీయం అని వారి సేవలను కొనియాడారు. ఈ ఉద్యోవిరమణ అనంతరము వారి కుటుంబ సభ్యుల అందరితో సుఖ సంతోషలతో గడపాలని అని, ప్రజా సేవలో పాల్గొనాలని కోరుకుంటున్నాము అని తెలిపినారు. ఎల్లప్పుడూ పోలీసు సిబ్బంది సంక్షేమం కోసం కృషి చేస్తున్నాము అన్నారు.ఈ కార్యక్రమంలో డిసిఆర్బి డీఎస్పీ, ఉమామహేశ్వరరావు స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్, నరేష్, రిజర్వ్ ఇన్స్పెక్టర్, అప్పలనాయుడు, పదవి విరమణ చేసిన లక్ష్మణ్ రావు కుటుంబం సభ్యులు నాగలక్ష్మి, రవితేజ, అఖిల దివ్య, అరునిమ సుజీవన్ రావు, రఘు హర్ష గోపాల్ తదితరులు పాల్గొన్ని సన్మానం చేశారు.

# ప్రత్యేక ధన్యవాదాలు

**బ్రహ్మంగారిమఠం ఉదయం ప్రతినిధి**

మన ప్రియతమ ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ గారికి బ్రహ్మంగారి మఠం మండల టీడీపీ జనసేన, బీజేపీ నాయకులకు, అభిమానులు ,స్నేహితులకు నా ప్రమాణ స్వీకార మహోత్సవానికి హాజరై ఆశీర్వదించిన ప్రతి ఒక్కరికి పేరుపేరున మార్కెట్ కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్ మరియు డైరెక్టర్స్ అందరి తరపున పేరుపేరునా నా ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు



## బక్రీద్ శుభాకాంక్షలు తెలిపిన బిసిఎఫ్ రాష్ట్ర నాయకులు.



**ఉదయం న్యూస్ వనపర్తి.**

ఈరోజు బక్రీద్ పండుగ సందర్భంగా పాత బజార్ లోని ఈదుగా దగ్గర బి.సీ ఫెడరేషన్ (%దీటజఖీ% ) రాష్ట్ర అధ్యక్షులు నాగనమోని చెన్నరాములు ముదిరాజ్ ఆధ్వర్యంలో ముస్లిం సోదరులకు బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలియజేస్తూ అల్లాయి బలాయ్ తీసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీసీ ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శులు కే వెంకటేశ్వర్లు ఏర్పుల తిరుపతి యాదవ్ , జిల్లా ఉపాధ్యక్షులు వి.సురేందర్ బాబు, BCF కార్మిక విభాగం వనపర్తి పట్టణ అధ్యక్షులు బొడ్డుపల్లి మన్నెం పాల్గొన్నారు.

# బంగారు పతకాలు సాధించిన శివాని ,చందనలు

**రాయచోటి జూన్ 07:(ఉదయం ప్రతినిధి)**

జవహర్ నవోదయ విద్యాలయ వలసపల్లి అన్నమయ్య జిల్లాలో 12వ తరగతి చదువుతున్న దివ్యాంగురాళ్లయిన శివాని మరియు చందనలు సాధించిన బంగారు పథకాలు భవిష్యత్తు తరాలకు ఆశా కిరణాలని మరియు అన్నమయ్య జిల్లాకు గర్వకారణమని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి పేర్కొన్నారు.శనివారం రాయచోటి కలెక్టరేట్లోని తన చాంబర్లో అంతర్జాతీయ మరియు జాతీయస్థాయిలలో బంగారు పథకాలను సాధించిన శివాని మరియు చందన లను జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి ప్రత్యేకంగా అభినందించారు. జవహర్ నవోదయ విద్యాలయ, వలసపల్లి అన్నమయ్య జిల్లాలో 12వ తరగతి చదువుతున్న దివ్యాంగురాలైన శివాని జాతీయ మరియు అంతర్జాతీయ ప్యారాస్పోర్ట్స్ థాయిలాండ్ లో జరిగిన షార్ట్ పుట్ మరియు జావలిన్ త్రో పోటీలలో లలో 07 గోల్డ్ మెడల్స్ మరియు 01 సిల్వర్ మెడల్ ను సాధించారు. అదే పాఠశాలలో 12వ తరగతి చదువుతున్న దివ్యాంగురాలైన కే. చందన, జాతీయ స్థాయిలో బంగారు పథకాన్ని సాధించి విజేతగా నిలిచారు.



ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ గీత మాట్లాడుతూ నవోదయ విద్యాలయ సమితి మరియు ఆదిత్య మెహతా ఫౌండేషన్ సంయుక్తంగా పేరా స్పోర్ట్స్ నందు శిక్షణ ఇచ్చారని పేర్కొన్నారు. మీరు ఈ పథకాలు సాధించి ఎంతోమంది యువతకు స్ఫూర్తినిస్తున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి మాట్లాడుతూ దివ్యాంగురాళ్లయిన శివాని మరియు చందనలు సాధించిన బంగారు మరియు వెండి పథకాలు సాధించడం ఎంతోమంది విద్యార్థిని విద్యార్థులకు ఆదర్శమని వీరు సాధించిన విజయాలు భవిష్యత్తు తరాలకు ఆశా కిరణాలుగా నిలుస్తాయని కొనియాడారు.



# ఘనంగా డిసిసి బ్యాంక్ చైర్మన్ సూర్యనారాయణ రెడ్డి ప్రమాణ స్వీకారం

**బద్వేలు ఉదయం ప్రతినిధి**

కడప జిల్లా డీసీసీ బ్యాంకు చైర్మన్ గా శనివారం మంచూరు సూర్య నారాయణ రెడ్డి ప్రమాణ స్వీకారం చేశారు సంబంధిత అధికారులు ఆయన చేత ప్రమాణ స్వీకారం చేయించారు ప్రమాణ స్వీకారం ఎంతో అట్టహాసంగా జరిగింది కడప జిల్లా వ్యాప్తంగా కూటమి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున ప్రమాణ స్వీకార కార్యక్రమానికి వచ్చారు బద్వేల్ మాజీ ఎమ్మెల్యే విజయమ్మ టిడిపి ఇన్చార్జి రితేష్ రెడ్డి ఇంకా పలువురు నాయకులు ఈ కార్యక్రమానికి వచ్చారు డిసిసిబి చైర్మన్ సూర్యనారాయణ రెడ్డి బద్వేల్ వాసి కావడంతో ఎంతోమంది తెలుగుదేశం పార్టీ నాయకులు ఈ కార్యక్రమానికి రావడం జరిగింది ప్రమాణ స్వీకారం అనంతరం సూర్యనారాయణ రెడ్డిని పలువురు అభినందించి సన్మానం చేశారు

# బక్రీద్ పండుగ ప్రశాంతంగా ముగిసిన ముస్లిం సోదరుల ప్రత్యేక ప్రార్థనలు:

**సిద్దిపేట ప్రతినిధి, ఉదయం న్యూస్**





ా జిల్లా వ్యాప్తంగా బక్రీద్ సందర్భంగా పటిష్ఠ బందోబస్తు ఈ సందర్భంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో శాంతి భద్రతలను దగ్గరుండి మరి పర్యవేక్షించిన పోలీస్ కమిషనర్ డాక్టర్ బి అనురాధ

జిల్లాలో ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, అంతటా ప్రశాంతంగా ఉండే విధంగా చూసుకున్నారు. ట్రాఫిక్ మరియు పలు అంశాల గురించి పోలీస్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. బక్రీద్ పండుగ సందర్భంగా ఇక్బాల్ మీనార్ మజీద్ వద్ద మరియు జిల్లా వ్యాప్తంగా ఉన్న మసీదులలో ప్రశాంతంగా ముగిసిన ప్రార్థనలు పోలీస్ కమిషనర్ మేడమ్ ఆదేశానుసారం ప్రతి మజీద్ మరియు ఈద్గా వద్ద పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగింది.సిద్దిపేట పట్టణంలో సిద్దిపేట ఏసీపీ రవీందర్ రెడ్డి, గజ్వేల్ పట్టణంలో గజ్వేల్ ఎసిపి నరసింహులు, హుస్నాబాద్ పట్టణంలో హుస్నాబాద్ ఏసిపి సదానందం, బందోబస్తును పర్యవేక్షించారు. టాస్క్ ఫోర్స్ ఏసిపి రవీందర్, వన్ టౌన్ ఇన్స్పెక్టర్ వాసుదేవరావు, టూ టౌన్ ఇన్స్పెక్టర్ ఉపేందర్, సిద్దిపేట రూరల్ సీఐ శ్రీను, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్ గజ్వేల్ ఇన్స్పెక్టర్ సైదా, గజ్వేల్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ మురళి, హుస్నాబాద్ సీఐ శ్రీనివాస్, మరియు పోలీస్ అధికారులు సిబ్బంది బందోబస్తులో పాల్గొన్నారు. జిల్లా వ్యాప్తంగా ప్రశాంతంగా ముగిసిన బక్రీద్ ప్రార్థనలు.

# వరుణ్ హై స్కూల్ కు ప్రతిభా అవార్డు

**బ్రహ్మంగారిమఠం ఉదయం ప్రతినిధి**



బ్రహ్మంగారి మఠం లోని ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ కు ప్రతిభా అవార్డు దక్కింది 2025 మార్చిలో జరిగిన పదో తరగతి పరీక్షల్లో 584/600 లకు అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థినీ విద్యార్థులకు ప్రతిభా అవార్డులను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం శుక్రవారం ప్రకటించిన విషయం తెలిసినదే బ్రహ్మంగారిమఠంలోని వరుణ్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్లో పదవ తరగతి చదివిన ఎల్ వెంకట చరణ్య కు ప్రతిభ అవార్డు దక్కినట్లు ఆ పాఠశాల కరస్పాండెంట్ ఎలిచెర్ల వెంకటరమణారెడ్డి ప్రధానోపాధ్యాయుడు డీ ప్రణయ్ కుమార్ లు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు ఈ సందర్భంగా కరెస్పాండెంట్ మాట్లాడుతూ 1993లో ప్రారంభమైన మా పాఠశాల గత 33 సంవత్సరాలుగా బ్రహ్మంగారి మఠం మండలంలో అద్భుత ఫలితాలను సాధించడంతోపాటు క్రమశిక్షణకు నాణ్యమైన చదువుకు మారుపేరుగా వరుణ్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ అన్నారు ఇప్పటివరకు మా పాఠశాలలో అనేకమందికి ప్రతిభా అవార్డులు గతంలో వచ్చాయని ప్రస్తుతం తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం అధికారం లేక వచ్చాక మళ్ళీ ప్రతిభ అవార్డులను ప్రకటించిందని అందులో కూడా మా పాఠశాల విద్యార్థిని %శ్రీ% వెంకట శరణ్య ఉందన్నారు అంతేకాకుండా మా పాఠశాలలో చదివిన అనేక మంది విద్యార్థినీ విద్యార్థులు దేశ విదేశాలలో సైతం అనేకమంది ఇంజనీర్లుగాను సైంటిస్టులు గాను పనిచేస్తున్నారని

ఆయన పేర్కొన్నారు ఈ ప్రతిభ అవార్డు వచ్చేందుకు కృషిచేసిన మా పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులను ఆయన అభినందించారు భవిష్యత్తులో కూడా ఇలాంటి అవార్డులు మరెన్నో సాధించాలని ఈ సందర్భంగా ఆ విద్యార్థిని ఆశీర్వదించారు.

## ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షలలో ఉత్తీర్ణత సాధించిన మద్దికేర కేజీబీవీ విద్యార్థులు

**మద్దికేర:ఉదయం న్యూస్:**




మండల కేంద్రమైన మద్ది తీరంలోని గల కస్తూరిబా పాఠశాలకు సంబంధించి ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షలలో విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు కస్తూరిబా పాఠశాల ఎస్.ఓ జ్యోతి తెలియజేశారు. ఈ సందర్భంగా ఎస్.ఓ జ్యోతి మాట్లాడుతూ ఇంటర్మీడియట్ సప్లిమెంటరీ పరీక్షలలో 21 మంది విద్యార్థులు రాయగా 20 మంది ఉత్తీర్ణత సాధించినట్లు ఎస్.ఓ జ్యోతి తెలియజేశారు.అదేవిధంగా ఇంటర్మీడియట్ నందు ఇంప్రూవ్మెంట్ పరీక్షలు రాసిన ముగ్గురు విద్యార్థులకు కూడా మార్కులు పెరిగినట్లు ఎస్.ఓ జ్యోతి తెలియజేశారు.

# ముస్లిం సోదర సోదరీమణులందరికీలి బక్రీద్ శుభాకాంక్షలు.

**ఆళ్లగడ్డ ఉదయం న్యూస్:**



ఆళ్లగడ్డ జేఏసీ కమిటీ కన్వీనర్ బీరువాల భాష మాట్లాడుతూ

దేశవ్యాప్తంగా ఉన్న ముస్లిం సోదరులతో పాటు ప్రజలందరికీ ఆయనబక్రీద్ శుభాకాంక్షలు తెలిపారు. అల్లా పైన దైవ ప్రవక్త ఇబ్రహీం అలైహిస్సలామ్ గారికి ఉన్న విశ్వాసం అల్లా హ్ కొరకు ప్రవక్త ఇబ్రహీం గారు చేసిన త్యాగాన్ని స్మరించుకుంటూ కరుణ, ఐక్యతకు ప్రతీకంగా నిలిచే బక్రీద్ పండుగను భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని దేశవ్యాప్తంగా ఉన్న బీరువాల భాష అభిమానులకు ఆయన పిలుపునిచ్చారు. ఇహ పర లోకాలలో సాఫల్యం పొందాలంటే అల్లాహ్ ఆజ్ఞలను మహా ప్రవక్త మహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం వారి పద్ధతులలో జీవితాన్ని గడిపి అల్లా హ్ మెప్పును పొందాలని దేశ ప్రజలకు ఆయన బక్రీద్ సందేశం అందించారు..

# మండలంలో ప్రశాంతంగా ముగిసిన బక్రీద్ వేడుకలు

### త్యాగానికి ప్రతిఫలం బక్రీద్ పండుగ ఒకరినొకరు ఆలింగనం చేసుకుని శుభాకాంక్షలు తెలుపుకున్నారు

**కౌతాళం ఉదయం న్యూస్ ::**



కౌతాళం మండలం లో ముస్లిం సోదరులు శనివారం బక్రీద్ పండుగను ఘనంగా జరుపుకున్నారు. వివిధ గ్రామాలలో మసీదులలో. ఈద్గా లలో ఈమమ్ లు మోలి సబ్ లు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా ప్రవక్త గురించి ఇమామ్ సద్దాం హుస్సేన్ త్యాగాల పండుగ బక్రీద్ ..బక్రీద్' పండుగ అసలు పేరు– ' ఈదుల్ – అద్ హా' అంటే %–% "త్యాగాల ప్రతిఫలం పండుగని పేర్కొన్నారు.ప్రతీ వ్యక్తి ప్రవృత్తిలో "దాన గుణాన్ని" "త్యాగనిరతిని" పెంపొందించటానికి "త్యాగాల పండుగ అని నిర్దేశించటం జరిగిందన్నారు. త్యాగాల పండుగ సంక్షిప్తంగా ప్రవక్త ఇబ్రాహీం (అలై) దైవ మార్గంలో చేసిన ఖుర్బానీ గుర్తు గా దైవ మార్గంలో ఒక గొర్రెనో, మేకనో, లేక ఒంటెనో ఖుర్బానీ ఇవ్వాల్సిందిగా నిర్దేశించటం జరిగింది. దానికి కారణం ఆ ఖుర్బానీ ఇవ్వగా వచ్చిన మాంసంలో మూడు భాగాలు చేసి ఒక భాగం బీదలకు పంచాలి తద్వారా ఎందరో ఆకలితో అలమటించే బీదలకు రుచికరమైన ఆరోగ్యకరమైన ఆహారం లభిస్తుంది. మరొక భాగం బంధువులు దగ్గరవారు ఇరుగుపొరుగు వారికి దానం చేసి మిగిలిన ఒక భాగం స్వయంగా తినటం కోసం అన్న ఉద్దేశంతో మాత్రమే!అసలు ఖుర్బానీ ఇవ్వాల్సినవి ఏమిటి?ధర్మంలో ప్రార్థన, ఉపవాసం, కుర్బని ఇవ్వటం ఏదో పుణ్యం కోసం యాంత్రికంగా చేసుకుపోవటానికి నిర్దేశించినవి కావు. కానీ, వాటి నిర్వర్తించటం ద్వారా ఉన్నత విలువలతో కూడిన వ్యక్తిత్వాన్ని నిర్మించి.. మంచిపనులు చేసే ప్రవృత్తిని జనింపజేయటమే!

అమితంగా ప్రేమించే ధనాన్ని త్యాగం చెయ్యగలగాలి. ప్రేమించే వస్తువులను త్యాగం చెయ్యగలగాలి.ఇష్టపడే ఆహార పదార్థాలను త్యాగం చెయ్యగలగాలి.ఈ విధంగా మనిషి అమితంగా ప్రేమించే పై వాటిని త్యాగం చెయ్యటంతో పాటు మనిషి.. ఇతరుల పట్ల ఉండే ఈర్ష్యా–ద్వేషాలను ఖుర్బానీ ఇవ్వాలి.వదులుకోలేని బలహీనతలను ఖుర్బానీ ఇవ్వాలి..చెడు కోరికలను, చెడు ఆలోచనలను ఖుర్బని ఇవ్వాలని కోరారు. త్యాగనిరతిని వ్యక్తిత్వంలో కలిగి ఉన్నప్పుడే ఖుర్బానీ ఇవ్వటమనే.ప్రక్రియకు,సార్థకత,చేకూరుతుందని దైవమార్గంలో ఇచ్చే (ఖుర్బానీ) అసలు ఉద్దేశాన్ని అర్థం చేసుకుని బక్రీద్ పండుగను అందరూ సంతోషంగా జరుపుకోవాలని.కోరారు.అనంతరం ముస్లిం సోదరులు ఒకరినొకరు పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

## ఈ ఏడాది నుంచే విద్యార్థులకు అందుబాటులోకి రానున్న బాలుర గురుకుల పాఠశాల

**బ్రహ్మంగారిమఠం ఉదయం ప్రతినిధి**



ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ గారి కృషితో ఈ విద్యా సంవత్సరం నుంచే విద్యార్థులకు తొట్లపల్లె నందలి బాలుర గురుకుల పాఠశాల అందుబాటులోకి రానున్నట్లు తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు చెన్నుపల్లి సుబ్బారెడ్డి తెలిపారు శనివారం పలు శాఖలకు సంబంధించిన అధికారులతో కలిసి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మహా గురుకులం బాలుర పాఠశాలలో సందర్శించారు ఈ సందర్భంగా సుబ్బారెడ్డి మాట్లాడుతూ మా ప్రియతమ నేత మైదుకూరు ఎమ్మెల్యే శ్రీ పుట్టా సుధాకర్ యాదవ్ గారి ఆదేశాల మేరకు బ్రహ్మంగారిమఠం మండలం తొట్లపల్లె నందలి డాక్టర్.బి. ఆర్. అంబేద్కర్ మహా గురుకులం బాలురు స్కూల్ ను సందర్శించి అక్కడ చేపట్టవలసిన అభివృద్ధి పనుల కొరకు సంబంధిత అధికారులతో చర్చించామని మండల అధ్యక్షులు చెన్నుపల్లె సుబ్బా రెడ్డితెలిపారుపాఠశాల నందు కావాల్సినటువంటి విద్యుత్ సరఫరా, రోడ్లు, క్రీడా మైదానం మరియు నీటి సౌకర్యం తదితర పనులు వెంటనే ప్రారంభించి ఈ నెల 12 వ తేదీలోపు పూర్తి చేయవలసినదిగా సంబంధిత అధికారులకు ఎమ్మెల్యే గారు ఆదేశించారని ఆయన తెలిపారు ఈకార్యక్రమంలోవిద్యుత్ శాఖ ఉన్నతాధికారులు మైదుకూరు %ూణ% శ్రీకాంత్, బద్వేల్ %ూణ% కుళాయప్ప , పంచాయతీరాజ్ %ఇజు% మధు, కాంట్రాక్టర్ సందీప్, ప్రిన్సిపాల్ ఉమ మహేష్ మరియు టీడీపీ నాయకులు నాగయ్య, సురేంద్ర తదితరులు పాల్గొన్నారు

# ఉచిత మెగా వైద్య చికిత్స శిబిరం

**ఉదయం న్యూస్ వనపర్తి.**



వనపర్తి జిల్లా ప్రతినిధి 05
వనపర్తి జిల్లా కేంద్రంలోని 28వ వార్డు వెంగళరావు నగర్ కాలనీలో ఈ నెల 8వ తేదీ ఆదివారం రోజు ఎస్వీఎస్ మహబూబ్నగర్ హాస్పిటల్ వారి వైద్య బృందం సౌజన్యంతో 28వ వార్డు కోట్ల శిరీష రవి వారి ఆధ్వర్యంలో శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు వారు తెలిపారు ఉచిత వైద్య శిబిరం ప్రతి ఒక్కరూ పాల్గొని ఉపయోగించుకోవాలని కోట్ల శిరీష రవి కరపత్రాల పంపిణీ ద్వారా కాలనీవాసులకు ఇంటింటికి తిరుగుతూ అవగాహన కల్పించారు వైద్య శిబిరం ఆదివారం ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం మూడు గంటల వరకు శ్రీ వాణి డిగ్రీ కళాశాల ఆవరణ యందు నిర్వహిస్తున్నట్లు తెలిపారు వైద్య శిబిరానికి దాదాపు 11 మంది డాక్టర్లు ముఖ్యంగా డాక్టర్ భరత్ నందన్ రెడ్డి కార్డియాలజిస్ట్ డాక్టర్ తో పాటుజనరల్ మెడిసిన్ ఊపిరితిత్తుల వ్యాధులు చిన్నపిల్లల విభాగం ప్రసూతి విభాగం గర్భకోశ వ్యాధులు శాస్త్ర చికిత్సలు ఆర్థోపెటిక్స్ కంటి చికిత్స ఈ ఎన్ టి చర్మవ్యాధులు మానసిక రుగ్మతలు దంత విభాగం డాక్టర్లు అందుబాటులో ఉంటారని ఇట్టి వైద్య శిబిరాన్ని ప్రతి ఒక్కరూ పాల్గొని ఉచిత సేవలను ఉపయోగించుకోవాలని కోరారు

## 500 మంది జనాభా 3 కిలోమీటర్ల దూరం ఉంటేనే కొత్త పంచాయితీ..!!




**హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్**

కొత్త పంచాయతీల ఏర్పాటు విషయంలో రాష్ట్ర ప్రభుత్వం ఆచితూచి వ్యవహరిస్తున్నది గత ప్రభుత్వం ఇష్టమొచ్చినట్లు పంచాయతీలు ఏర్పాటు చేయడంతో ఎన్నో సమస్యలు వస్తున్నాయని ఆరోపిస్తున్నది.
ఈ మేరకు కొత్త పంచాయతీల ఏర్పాటుకు పక్కా గైడ్లైన్స్ రూపొందించి ముందుకెళ్లాలని నిర్ణయించింది. ప్రధానంగా 500 కంటే తక్కువ జనాభా ఉన్న పల్లెలను పంచాయతీలుగా మార్చడంతో ప్రభుత్వానికి అదనపు భారమే తప్ప ప్రజలకు ఎలాంటి ప్రయోజనం లేదని ఆఫీసర్లు చెప్తున్నారు.
కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక కొత్త పంచాయతీల ఏర్పాటు కోసం మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఇతర ప్రజాప్రతినిధుల నుంచి ప్రభుత్వానికి పెద్దసంఖ్యలో ప్రతిపాదనలు వచ్చాయి. కొత్త పంచాయతీలు ఏర్పాటు చేస్తామని అసెంబ్లీ ఎన్నికల టైమ్లో హామీ ఇచ్చినట్లు నేతలు చెప్తున్నారు. ఈ మేరకు కాంగ్రెస్ ప్రభుత్వంపై వీళ్లంతా ఒత్తిడి తీసుకొస్తున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా కొత్త పంచాయతీల కోసం 250 వరకు పంచాయతీరాజ్శాఖకు దరఖాస్తులు వచ్చాయి. అప్లికేషన్లతో మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీల సిఫార్సు లేఖలు కూడా జతచేసి ఉన్నాయి. దీనిపై పంచాయతీ రాజ్శాధి అధికారులు క్షేత్రస్థాయి నుంచి వివరాలు తెప్పించారు. చాలా దరఖాస్తులు ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా లేకపోవడంతో పెండింగ్ లో పెట్టినట్లు తెలిసింది.3 కిలో మీటర్ల దూరం ఉండాలి:రాష్ట్రంలో ప్రస్తుతం 12,777 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. కొత్త పంచాయతీల కోసం సుమారు 250 దరఖాస్తులు రాగా.. అందులో 37 గ్రామాల్లో మాత్రమే 500 జనాభా ఉన్నట్లు తేలింది. మిగిలిన గ్రామాల్లో 500లోపు జనాభా ఉంది. వికారాబాద్ జిల్లాలోని ఓ నియోజకవర్గంలో కేవలం 90 కుటుంబాలు ఉన్న ఓ పల్లెను గ్రామపంచాయతీగా ఏర్పాటు చేయాలని అక్కడి ఎమ్మెల్యే సిఫార్సు లేఖ పంపినట్లు తెలిసింది.ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం కొత్త గ్రామపంచాయతీలను ఏర్పాటు చేయాలంటే కనీసం 500 జనాభా ఉండాలని, పల్లెకు, పల్లెకు మధ్య 3 కిలో మీటర్ల దూరం ఉండాలని పంచాయతీరాజ్ చట్టంలో స్పష్టంగా ఉంది. దీంతో ఇలాంటి దరఖాస్తులను పెండింగ్ లో పెట్టారు. త్వరలో నిర్వహించబోయే స్థానిక సంస్థల ఎన్నికల నాటికి కొత్త పంచాయతీల ఏర్పాటు సాధ్యం కాదని పంచాయతీరాజ్ అధికారులు స్పష్టం చేస్తున్నారు.

## ఇందిరమ్మ ఇళ్లపై గుడ్న్యూస్ ఇకపై సిటీల్లో జీ౦3 ఇళ్లు!

**హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్**




ఇందిరమ్మ ఇళ్లపై గుడ్న్యూస్ ఇకపై సిటీల్లో జీ౦3 ఇళ్లు
తెలంగాణ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని నగరాలు, పట్టణాల్లోనూ విస్తరించనుంది. ఇప్పటివరకు గ్రామాల్లో మాత్రమే ఇళ్లు నిర్మించిన ప్రభుత్వం, త్వరలోనే సిటీలలో జీ౦3 అపార్ట్మెంట్ల రూపంలో ఇళ్లు నిర్మించాలని నిర్ణయించింది. పేదవాడల్లో నివసించే వారికి ఆధార్, ఫోన్ నంబర్లతో లిస్ట్ తయారు చేసి, ఒక్కో ఇంటికి రూ.5 లక్షల సహాయంతో ఇళు కట్టి ఇవ్వనుంది. కాగా, జూలై నుంచే ఈ నిర్మాణాలు మొదలయ్యే అవకాశం ఉంది.

## త్యాగానికి ప్రతిరూపం బక్రీద్ పండుగ

**ఉదయం న్యూస్ వనపర్తి**



షేక్ జహంగీర్ కు శుభాకాంక్షలు తెలిపిన మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి వనపర్తి జిల్లా కేంద్రంలో శనివారం భక్తిశ్రద్ధల మధ్య బక్రీద్ పండుగను ముస్లిం సోదరులు అత్యంత వైభవంగా ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కేంద్రంలోని ఈదుగా ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ బక్రీద్ పండుగ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర సమితి మాజీ వ్యవసాయ శాఖ మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి మాజీ వక్ఫ్ ఆస్తుల రక్షణ కోఆర్డినేషన్ కమిటీ సభ్యులు షేక్ జహంగీర్ కు ప్రత్యేక శుభాకాంక్షలు ఈ సందర్భంగా మాజీ మంత్రి మాట్లాడుతూ రంజాన్ పండుగ తర్వాత వచ్చే అతిపెద్ద పండుగగా ముస్లింలు బక్రీద్ పండుగను జరుపుకుంటారని ఈ పండుగ త్యాగానికి ప్రతిరూపకంగా ప్రవక్త ఆదేశం ప్రకారం ముస్లింలు ప్రపంచవ్యాప్తంగా ఘనంగా జరుపుకుంటారని అన్నారు. ఈ పండుగ కుర్బానీ పేద ప్రజలకు ఆహారం అందిస్తారని ఆయన పేర్కొన్నారు. ఈ బక్రీద్ పండుగ సందర్భంగా మాజీ వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్ రెడ్డి ప్రతి ఒక్క ముస్లిం సోదరులకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు.

## తెలుగుదేశం పార్టీకి సీనియర్ నాయకుడు సుగవాసి సుబ్రమణ్యం రాజీనామా..

**బద్వేలు ఉదయం ప్రతినిధి**






ఉమ్మడి కడప జిల్లా రాయచోటిలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు సుగవాసి సుబ్రహ్మణ్యం శనివారం తెలుగుదేశం పార్టీకి రాజీనామా చేశారు రాజీనామా లేఖను తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు పంపారు సుబ్రమణ్యం తండ్రి రాయచోటి మాజీ ఎమ్మెల్యే రాజంపేట మాజీ ఎంపీ పాలకొండ రాయుడు ఇటీవల ఇటీవల మృతి చెందారు ప్రజలు, పాలకొండ్రాయుడు అభిమానులు సలహాలు, సూచనలు అభిప్రాయాలు, మనోభావాలను గౌరవిస్తూ రాజీనామా చేస్తున్నట్లు ఆయన ప్రకటించారు

**చంద్రబాబుకు రాజీనామా లేఖ..**

పార్టీ అధికారంలోకి వచ్చాక పాలకొండ్రాయుడు కుటుంబానికి జరుగుతున్న అవమానాలపై దృష్టి పెట్టని చంద్రబాబు..రాయచోటి పర్యటనలో సైతం ప్రాధాన్యత ఇవ్వని వైనం..తరచుగా అవమానాలు జరుగుతున్నా పార్టీలో కొనసాగుతూ వచ్చిన పాలకొండ్రాయుడు కుటుంబం..కట్టె కాలే వరకూ పార్టీలోనే కొనసాగుతానని శపథం చేసిన పాలకొండ్రాయుడు..చంద్రబాబుతో సమకాలిన రాజకీయాలు..ఆరోగ్యం సహకరించకపోయిన గడచిన ఎన్నికల్లో రాంప్రసాద్ రెడ్డి గెలుపు కోసం వీల్ చైర్ లో ప్రచారం..సుబ్రమణ్యం కు రాజంపేట టీడీపీ ఎంపీ టికెట్ అంటూ ప్రచారం.ఎంపీ టికెట్ ఇవ్వకుండా పక్క నియోజకవర్గంలో టికెట్ ఇచ్చిన చంద్రబాబు..రాయచోటి కాకుండా రాజంపేటకు టికెట్ ఇచ్చినా పోటీ చేసిన సుబ్రమణ్యం.స్వంత పార్టీ నేతల వెన్నుపోటుతో ఓటమి పాలైన సుబ్రమణ్యం..

**ఇంచార్జి వ్యవహారంలోనూ మొండి చెయ్యి..**

ప్రాధాన్యత ఇవ్వని పార్టీలో కొనసాగడం ఎందుకని గత కొంతకాలంగా పాలకొండ్రాయుడు అభిమానులు.. రాజకీయంగా బిడ్డలను ఒక స్థాయిలో చూడాలని ఆశించిన పాలకొండ్రాయుడు.. పార్టీలో బిడ్డలకు జరుగుతున్న అవమానాలను చూసి తట్టుకోలేక పోయి మానసిక వేదనతో క్షిణించి పాలకొండ్రాయుడు ఆరోగ్యం..

**చికిత్స పొందుతూ మృతి..**

పాలకొండ్రాయుడు మృతి చెందినా పరామర్శించని చంద్రబాబు.. చంద్రబాబుతో సమకాలిన రాజకీయాలు చేసినా పరామర్శకు రాకపోవడంపై అభిమానుల్లో అసంతృప్తి..ఇన్ని అవమానాలు జరుగుతున్నా పార్టీలో కొనసాగడం ఏమిటని సుగవాసి కుటుంబాన్ని ప్రశ్నించిన అభిమానులు..

**పార్టీ వీడాలని ఒత్తిడి..**

ప్రజలు అభిమానులతో సమాలోచన చేసి నిర్ణయం తీసుకున్న సుబ్రమణ్యం..రాయచోటిలో బలమైన వర్గం ఉన్న సుగవాసి కుటుంబాన్ని దూరం పెట్టడాన్ని జీర్ణించుకోలేక పోతున్న సుగవాసి అభిమానులు..పార్టీ అధికారంలో ఉన్నా ఇబ్బందులు పెడుతూ వస్తున్న మంత్రి మండిపల్లి..ఇలాంటి పరిస్థితిలో పార్టీని వీడటమే మంచిదని నిర్ణయం తీసుకున్నట్లు ఆయన తెలిపారు

## తెలంగాణ భవన్‌లో కాళేశ్వరం ప్రాజెక్టుపై దుష్ప్రచారం పై

# వాస్తవాలు అనే అంశంపై

### మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ కు హాజరైన బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

**హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్**





కాంగ్రెస్–బీజేపీ నిస్సిగ్గుగా కుమ్మక్కై తెలంగాణ వరప్రదాయిని కాళేశ్వరంపై చేస్తున్న దుష్ప్రచారాన్ని తిప్పికొట్టడానికే హరీష్ రావు ఈ పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ఇస్తున్నారు.తెలంగాణ ఉద్యమ నినాదమైన నీళ్లు నిధులు నియామకాలు కాంగ్రెస్ దుర్మార్గపు పాలనలో మాయమైపోయింది. కేటీఆర్పరిపాలన చేతకాని ముఖ్యమంత్రి, కాంగ్రెస్ సర్కారు.. ఉద్యమ నినాదానికి పాతరేసి దుర్మార్గపు విధానంతో రాజ్యమేలుతున్నారు.అదే బిఆర్ఎస్ పై నిందలు కాంట్రాక్టర్ లతో దందాలు ఢిల్లీ కాంగ్రెస్ పెద్దలకు చందాలు,గోదావరి, కృష్ణాలో ప్రతి నీటిబొట్టును ఒడిసిపట్టి తెలంగాణను సస్యశ్యామలం చేసేందుకే కేసీఆర్ కాలంతో పోటీపడి ప్రతిష్ఠాత్మకమైన కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మించారు. అలాగే పాలమూరు–రంగారెడ్డి ప్రాజెక్టును, సీతారామ ప్రాజెక్టును 90 శాతం పూర్తి చేశారు.దశాబ్దాలపాటు సాగునీటి కోసం తండ్లాడిన రైతులకు నీళ్లిచ్చి కన్నీళ్లు తుడిచిన దార్శనికులు కేసీఆర్ తెలంగాణ రాష్ట్రానికి, రైతులకు శ్రీరామరక్ష కేసీఆర్ అనుమతి లేకుండా ఏపి ప్రభుత్వం అనేక ప్రాజెక్టులు కడుతున్నా రాష్ట్ర ముఖ్యమంత్రి, కాంగ్రెస్ మంత్రులు, బీజేపీ నాయకులు ఎందుకు మాట్లాడటం లేదు,
గుజరాత్ లో మోర్బీ బ్రిడ్జి కూలి 140 మంది చనిపోయినా %చీంయి% కానీ, ఏ ఏజెన్సీ కానీ ఇప్పటి దాకా నోరు మెదపలేదు.బీహార్ లో నాలుగు రోజులకు ఒక బ్రిడ్జి కూలినా ఏ ఏజెన్సీ స్పందించదు
సుంకిశాలలో రిటైనింగ్ వాల్ కూలినా ఎన్ డిఎస్ ఏ, రాదుఎస్ఎల్ బి సి టన్నెల్ కుప్పకూలి 8 మంది చనిపోయినా ఎన్డి ఎస్ ఏ, విచారణ చేయదు. వట్టేం పంపుహౌస్ మునిగినా, పెద్ద వాగు కొట్టుకుపోయినా ఎన్ డి ఎస్ ఏ రాదు,కానీ కాళేశ్వరంలోని వంద కాంపోనెంట్లలో కేవలం ఒక్క చోట రెండు పిల్లర్లు కుంగితే ఏడాదిన్నరగా మరమ్మత్తు చేయకుండా రాద్ధాంతం చేస్తున్నారు.ఎన్ డి ఎస్ ఏ, రిపోర్ట్ పేరిట బీజేపీ ఆఫీసులో ఎన్ డి ఏ, రిపోర్ట్ తయారు చేసి దుష్ప్రచారం చేస్తున్నారు.ఈ రిపోర్ట్ చెత్త బుట్టలో వేయడానికి తప్ప దేనికి పనికి రాదని ఎల్ అండ్ టీ సంస్థ తేల్చి చెప్పింది.పార్లమెంట్ నూతన భవనం కట్టిన ఎల్ అండ్ టీ సంస్థనే మేడిగడ్డ బ్యారేజ్ కట్టిందితెలంగాణ నుంచి ముఖ్యమంత్రి పంపిన మూటలతోనే కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయ భవనం కట్టుకుంది. దాన్ని కూడా ఎల్ ఎండ్ టీ సంస్థనే కట్టింది. నమ్మకం లేకపోతే ఆ సంస్థతోనే ఎందుకు కాంగ్రెస్ పార్టీ కార్యాలయ భవనం కట్టించారు.
కాంగ్రెస్–బీజేపీ కలిసి తెలంగాణ రైతుల బొండిగె పిసికే కుట్ర చేస్తున్న నేపథ్యంలో జిల్లాల వరకూ వెళ్లి వాస్తవాలు చెబుతాం.మేడిగడ్డ పిల్లర్లకు మరమ్మత్తు చేసి రైతులకు నీళ్ళు ఇచ్చే అవకాశం ఉన్నా, కుంటి సాకులతో కాలయాపన చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు సమాధానం చెప్పాలి.

## ప్రియతమ ఎమ్మెల్యే, నాయకులకు ,అభిమానులకు కృతజ్ఞతలు

**బ్రహ్మంగారిమఠం (మైదుకూరు )ఉదయం ప్రతినిధి**



మా ప్రియతమా ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ గారికి మైదుకూరు నియోజకవర్గ టీడీపీ జనసేన, బీజేపీ నాయకులకు, మైదుకూరు మార్కెట్ యార్డ్ చైర్మన్ ఏపీ రవీంద్ర హృదయపూర్వక ధన్యవాదాలు శనివారం ఒక ప్రకటనలో తెలియజేశారు ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ తమ అభిమానులు స్నేహితులు ఆత్మీయ బంధువులకు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు ఇతర నాయకులకు నా ప్రమాణ స్వీకార మహోత్సవానికి హాజరై ఆశీర్వదించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా మార్కెట్ కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్ ,డైరెక్టర్ ల అందరి తరపున పేరుపేరునా నా ప్రత్యేక కృతజ్ఞతలు మరొకసారి తెలియజేస్తున్నట్లు ఏపీ రవీంద్ర తెలిపారు నన్ను నమ్మి నాపై ఇంకా భారం మోపిన మా ప్రియతమ నేత మైదుకూరు శాసనసభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్ గారికి మాట నిలబడతానని ఆయన పేర్కొన్నారు అలాగే మార్కెట్ యార్డును అన్ని విధాల అభివృద్ధి జరిగేలాగా చూస్తానని ఆయన తెలిపారు అదే విధంగా మార్కెట్ యార్డుకు అన్ని రకాలుగా ఆదాయం పెద్ద ఎత్తున తిరిగేలాగా అధికారుల ద్వారా తాను కూడా ప్రయత్నం చేసి అభివృద్ధిలోకి తీసుకొస్తానని ఆయన పేర్కొన్నారు

# రైతులకు సబ్సిడీ వేరుశనగ విత్తనాలు పంపిణీ



**మండలానికి 1605 క్వింటాళ్ల వేరుశనగ విత్తనాల మంజూరు.**

**వేరుశనగ విత్తనాలను పంపిణీ చేసిన టిడిపి నాయకులు,అధికారులు.**

తుగ్గలి:ఉదయం న్యూస్:

మండల కేంద్రమైన తుగ్గలి లో శనివారం రోజున ప్రభుత్వ రాయితీతో కూడిన వేరుశనగ విత్తనాలను టిడిపి నాయకులు, అధికారులు రైతులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి పవన్ కుమార్ మాట్లాడుతూ మండలానికి 1605 క్వింటల్ వేరుశనగ, 30 క్వింటాల్ కందులు,11 క్వింటాల్ మినుములు,5 క్వింటాల్ కొర్రలు మరియు 1 క్వింటాల్ పచ్చిరొట్ట ఎరువు విత్తనాలు తుగ్గలి మండలానికి మంజూరు అయ్యాయని ఆయన తెలియజేశారు.వేరుశనగ క్వింటం మొత్తం ధర 9300,సబ్సిడీ ధర 3720 రూపాయలు,రైతులు చెలించాల్సిన ధర 5580 రూపాయలయని,గరిష్టంగా 90కేజీలు విత్తనం అందజేస్తామని ఏవో తెలియజేశారు. వేరుశనగ విత్తన సాగులో రైతుల తప్పకుండా నితిన్ శుద్ధి చేసుకోవాలని ఆయన రైతులకు తెలియజేశారు.అనంతరం టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహన కార్యదర్శి తుగ్గలి నాగేంద్ర,సర్పంచ్ రవి, మండల అధ్యక్షుడు తిరుపాల్ నాయుడు, మనోహర్ చౌదరి,వ్యవసాధికారి పవన్ కుమార్ లు రైతులకు వేరుశనగ విత్తనాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కొమ్ము వెంకటేష్, మాజీ వైస్ ఎంపీపీ చంద్రశేఖర్ యాదవ్,తిమ్మయ్య చౌదరి,టిడిపి నాయకులు బాలన్న, విద్యా కమిటీ చైర్మన్ మిద్దె రవి,లక్ష్మీనారాయణ, తిమ్మప్ప,మాజీ వైస్ ఎంపీటీసీ వెంకటేష్,వ్యవసాయ విస్తరణ అధికారులు,లోహిత్,స్రవంతి,రైతులు మరియు టీడీపీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# నేడు బక్రీద్ పండగ

ఆళ్లగడ్డ ఉదయం న్యూస్:

నేడు బక్రీద్ పండగ సందర్భంగా ఆళ్లగడ్డ టౌన్ లో ని కడప రోడ్డు వైపు ఎస్ లింగం దీన్నే వైపు ఉన్న ఈద్గా లో ముస్లిం సోదరులంతా ఎనిమిది గంటలకు వెళ్లడం జరిగింది ఉదయం 8 గంటల 24 నిమిషాలకు బక్రీద్ పండగ నమాజ్ సామూహికంగా జరిగింది ఖుద్బా చదవడం తర్వాత ప్రపంచ శాంతి కోసం ప్రజాక్షేమం కోసం సన్మార్గం కోసం దువ చేయడం జరిగింది ముస్లిం సోదరులందరూ ఒకరినొకరు ఈద్ ముబారక్ అంటూ శుభాకాంక్షలు తెలుపుకున్నారు ఈ సందర్భంగా ఆళ్లగడ్డ మండలం ప్రభుత్వ ఖాజీ మరియు గౌసియా మర్కస్ పాత మసీదు ఇమామ్ హాజీ మహమ్మద్ జాఫర్ సాదిక్ గారు ప్రజలను ఉద్దేశించి సందేశాన్నిస్తూ బక్రీద్ పండగ త్యాగానికి ప్రతీక త్యాగం అనేది స్వార్థాన్ని త్యజింప చేస్తుంది స్వార్థం వీడిన నాడే ప్రజలకు లాభం చేకూర్చే వాళ్ళం అవుతాం ప్రజాసేవే అల్లాహ్ సేవ ప్రజలను దూరం చేసుకోవడం అల్లాను దూరం చేసుకోవడమే అవుతుందని అన్నారు ఈ కార్యక్రమంలో ముస్లిం పెద్దలు ముస్లిం సోదరులు పాల్గొన్నారు

## ఈద్-ఉల్-అదా ముబారక్.

ఉదయం న్యూస్ శిరివెళ్ల



బక్రీద్ శుభాకాంక్షలు :-లి లిజిల్లా వైసీపీ ఉపాధ్యక్షులు బసాపురం అబ్దుల్ సలాం శిరివెళ్ళ :-వైస్ ప్రెసిడెంట్ బసాపురం ఇంతియాజ్

శిరివెళ్ళ :- నంద్యాల జిల్లా ఆళ్లగడ్డ నియోజకవర్గం లోని గంగుల అభిమానులకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు నంద్యాల జిల్లా ఉపాధ్యక్షులు బసాపురం అబ్దుల్ సలాం సిరివెళ్ల పంచాయతీ వైస్ ప్రెసిడెంట్ బసాపురం ఇంతియాజులు హృదయపూర్వక బక్రీద్ పండుగ శుభాకాంక్షలుఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరి జీవితంలో అల్లాహ్ మీకు ఆనందం, శాంతి, సంపదలను ఇవ్వాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. శిరివెళ్ళ గ్రామంలోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సర్పంచ్ లక్కాకుల సాలమ్మ చంద్ర అధ్యక్షతన జిల్లా వైసీపీ ఉపాధ్యక్షులు బసాపురం అబ్దుల్ సలాం మీడియాతో మాట్లాడారుఈ ఈద్ మీ జీవితాన్ని ఆనందంతో నింపాలనీ కష్టాలు తొలగిపోవాలి, ప్రతి ఒక్కరి జీవితంలో కోరుకున్న లక్ష్యాన్ని చేరుకోవాలని వైసీపీ జిల్లా ఉపాధ్యక్షులు ఆకాంక్షించారు. ఈ బక్రీద్ పండుగ ప్రతి ఒక్కరి జీవితంలో సోదర భావం శాంతి సహనం పెంపొందించాలని ప్రతి ఒక్కరికి ఆరోగ్యం ఐశ్వర్యం సిద్ధించాలని అల్లాను ప్రార్థించినట్లు తెలిపారు.

# పిఎంశ్రీ స్కూల్స్ లో పెండింగ్ ఉన్న పనులు పూర్తి చేయండి

జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా



నంద్యాల, జూన్, 06 :-

సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో పిఎంశ్రీ స్కూల్స్ లో పెండింగ్ ఉన్న నిర్మాణాల పనులను జూన్ 12వ తేదిలోపు పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి సమగ్ర శిక్ష ఇంజనీర్లను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో పిఎంశ్రీ స్కూల్స్ (ప్రధాన మంత్రి స్కూల్స్ ఫర్ రైజింగ్ ఇండియా) లో నిర్మిస్తున్న రసాయన ప్రయోగశాల, ప్లే గ్రౌండ్స్, కిచెన్ గార్డెన్స్, లైబ్రరీలపై పిఎంశ్రీ స్కూల్స్ ప్రధాన ఉపాధ్యాయులు, ఎఈలు, సెక్టోరల్ ఆఫీసర్లతో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు. సమావేశంలో సమగ్ర శిక్ష ఎపిసి ప్రేమాంత్ కుమార్, ఎస్-ఎస్ఎ ఈఈ శ్రీనివాసులు, డిఈ నాగభూషణం రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ పిఎంశ్రీ స్కూల్స్ లో పెండింగ్ ఉన్న నిర్మాణ పనులను ఈ విద్యా సంవత్సరం ప్రారంభం నాటికి జూన్ 12వ తేదిలోపు పూర్తి చేయాలని సమగ్ర శిక్ష ఇంజనీర్లను ఆదేశించారు. పాఠశాలల్లో పనులు పూర్తి అయిన నిర్మాణాలకు సంబంధించి సంబంధిత పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు పనులు సంతృప్తికరంగా ఉన్నట్టు ధృవీకరించాలన్నారు. అలాగే పూర్తయిన నిర్మాణాలపై ఇంజనీర్లు నాణ్యతకు సంబంధించిన సర్టిఫికేట్ ఇవ్వడంతో పాటు సంబంధిత బిల్లులను ఎం బుక్ లో నమోదు చేసి అప్లోడ్ చేయడం ద్వారా నిధులు విడుదలవుతాయని కలెక్టర్ తెలిపారు. పాఠశాలలో విద్యార్థులకు అవసరమయ్యే టాయిలెట్స్ ముందుగా పూర్తి చేసి వాటికి వాటికి ట్యాప్ కనెక్షన్లు బిగించి రన్నింగ్ వాటర్ సదుపాయం కల్పించాలన్నారు. నిర్మాణ పనులను భవిష్యత్తు తరాలకు ఉపయోగపడేలా నాణ్యతతో నిర్మించాలన్నారు. అదే విధంగా మోడల్ స్కూల్స్ లో ఏర్పాటు చేసిన సోలార్ ఫలకలను గ్రిడ్ కు అనుసంధించాల్సిన పాఠశాలలు ఎన్ని ఉన్నాయనే సంబంధిత వివరాల నివేదికను ఇవ్వాలని ఎపిసిని కలెక్టర్ ఆదేశించారు. డిపిఆర్ఓ, నంద్యాల వారి ద్వారా జారీ

# తెలంగాణ రైతాంగానికి కేసీఆర్ శ్రీరామరక్ష



హైదరాబాద్: గోదావరి, కృష్ణా జలాల విషయంలో రాష్ట్ర రైతాంగానికి, రైతాంగ ప్రయోజనాలకు ఎప్పటికైనా కేసీఆర్ నాయకత్వమే శ్రీరామరక్ష అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. రాష్ట్రంలో ప్రస్తుతం జరుగుతున్న నిందలు, దందాలు, చందాలు.. ఇదే కాంగ్రెస్ పాలన అని విమర్శించారు. నీళ్ల విషయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి, బీజేపీ దుష్ప్రచారం చేస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. మేడిగడ్డ బ్యారేజీలో రెండు పిల్లర్లలో ఒక దగ్గర పగుళ్లు వస్తే దాన్ని పట్టుకొని దున్నపోతు ఈనిందని కాంగ్రెస్ వాళ్లు అంటే.. దాన్ని పట్టుకొని దుడ్డెని కట్టేయమని బీజేపీ వాళ్లు అంటున్నారని విమర్శించారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు తెలంగాణ భవన్‌లో పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. 'తెలంగాణ ఉద్యమానికి శీర్షిక నీళ్లు, నిధులు, నియామకాలు. అందుకే పదేండ్ల కేసీఆర్ ప్రభుత్వం ఈ మూడు రంగాల్లో సంపూర్ణమైన న్యాయం చేసింది. నీళ్ల విషయంలో కృష్ణా, గోదావరిలో ప్రతినీటి బొట్టు-ను ఒడిసిపట్టి చుక్క నీటిని వదలకుండా కాళేశ్వరం లాంటి ప్రాజెక్టును కాలంతో పోటీపడి కట్టినా, పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని దాదాపు 90 శాతం పూర్తిచేసినా, సీతారామ ప్రాజెక్టును కూడా 90 శాతం పూర్తిచేసి తెలంగాణ రైతాంగం ప్రయోజనం కోసం కేసీఆర్ సర్కారం నిరంతరం పనిచేసింది. కానీ నేడు నీళ్లు, నిధులు, నియామకాలు అనే శీర్షిక ఎక్కడో పోయింది. ఇవాళ రాష్ట్రంలో జరుగుతున్న నిందలు, దందాలు, చందాలు. బీఆర్ఎస్ మీద నిందలు, బిల్డర్లు కాంట్రాక్టర్లతో దందాలు, రాహుల్ గాంధీకి చందాలు.. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న పని ఇది. నిస్సిగ్గుగా రాష్ట్ర ముఖ్యమంత్రి గానీ, బీజేపీ నీళ్ల విషయంలో చేస్తున్న దుష్ప్రచారాన్ని తిప్పికొట్టడానికి హరీశ్‌రావు వివరంగా సమాచారం అందిస్తారు. గుజరాత్‌లో మార్బీ అనే ప్రాంతంలో ఒక పెద్ద బ్రిడ్జి కూలి పోయి 140 మంది చనిపోయినా ఏ ఎన్‌డీఎస్ఏ పోదు, ఏజెన్సీ పోదు. ఆ 140 మంది చావులకు ఫలానావాడు బాధ్యుడని ఏ ఏజెన్సీ గానీ, కేంద్ర ప్రభుత్వం గానీ మాట్లాడదు. బీహార్‌లో నాలుగు రోజులకి ఒక బ్రిడ్జి కూలిపోతున్నా అడిగే నాథుడు లేడు. అదే తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నా సుంకిశాల రి-టైనింగ్ వాల్ కూలిపోయి రూ.100 కోట్లు- నష్టం జరిగితే ఎన్‌డీఎస్ఏ రాదు, ఎవడు రాడు. అలానే అవినీతి, కమిషన్ల కక్కుర్తితో ఎస్ఎల్‌బీసీ టన్నెల్ కుప్పకూలిపోయి 8 మంది చనిపోయినా.. ప్రమాదం జరిగి 100 రోజులు గడుస్తున్నా ఇప్పటికీ ఉత్తమ్ కుమార్ రెడ్డి, రేవంత్ రెడ్డి, కేంద్రంలో ఉండే ఒక్క మంత్రి ఒక్క మాట కూడా మాట్లాడరు. ఎవరూ బాధ్యత తీసుకునేవారు లేరు. అలాగే వట్టెం పంప్ హౌస్ మునిగిపోతే దాని గురించి మాట్లాడే వాళ్ళు లేరు, పెద్ద వాగు ప్రాజెక్ట్ రెండు సార్లు కొట్టుకు పోయినా అడిగేవాడు లేడు. కానీ కాళేశ్వరంలో 100 కాంపోనెంట్లు ఉంటే ఒక్క మేడిగడ్డ బ్యారేజీలో రెండు పిల్లర్లలో ఒక దగ్గర పగుళ్లు వస్తే దాన్ని పట్టు-కొని దున్నపోతు ఈనిందని కాంగ్రెస్ వాడు అంటే దాన్ని పట్టు-కొని దుడ్డెని కట్టేయమని బీజేపీ వాళ్లు రెండు రోజుల్లో ఎన్‌డీఎస్ఏ రిపోర్టును వారి పార్టీ ఆఫీసులో తయారు చేశారు ప్రజలను భ్రమింపచేసే ప్రయత్నం చేశారు. దానికి తిరుగులేని విధంగా ఎల్ అండ్ టీ- సంస్థ ఎన్‌డీఎస్ఏ నివేదికను తిరస్కరిస్తున్నామని స్పష్టం చెప్పింది. అది చెత్తబుట్టలో పడేయడానికి తప్ప ఎందుకు పనికిరాదని చెప్పారు. మేడిగడ్డ బ్యారేజీని కట్టిన సంస్థ పనికిరానిదైతే కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని అదే సంస్థతో ఎందుకు కట్టించావని రేవంత్ రెడ్డిని అడుగుతున్నా. కాంగ్రెస్ కార్యాలయాన్ని కూడా తెలంగాణ నుంచి పోయిన మూటలతో కట్టారని అందరికీ తెలుసు. వాస్తవాలు తెలియజెప్పడానికి, కాంగ్రెస్, బీజేపీలు కుమ్మ-కై-÷-క నీళ్లిచ్చిన కేసీఆర్ మీద, నీళ్లిచ్చి కన్నీళ్లు తుడిచిన కేసీఆర్ ప్రభుత్వంపైన అభాండాలు వేసే ప్రయత్నం చేస్తున్నారు. కమిషన్ పేరుతో నాటకాలు ఆడుతున్న విషయంలో వాస్తవాలను బట్టబయలు చేయడానికే హరీశ్ రావును తానే కోరాను. ఈ పరంపరలో ఇది మొదటి మీటింగ్. డాలస్, లండన్‌లో చాలామంది ఎన్ఆర్ఐలు తమకు కూడా వివరాలు చెప్పాలని, మేము కూడా సోషల్ మీడియాలో చెప్తామన్నారు. ఈ విషయంలో ఒకడేమో బట్టకాల్చి మీదేస్తుంటే.. మరొకడేమో తానా అంటే తందానా అంటు-న్నడు. కాంగ్రెస్, బీజేపీ ఇద్దరు కలిసి తెలంగాణ బొండిగ పిసికే ప్రయత్నం చేస్తున్నరు. తెలంగాణ ముఖ్యమంత్రిగా కేసీఆర్ చేసిన పనిని కావాలని అపవాదులు వచ్చేవిధంగా అనుమానాలు కలిగేలా ప్రచారం చేస్తున్నరు, వాస్తవాలు చెప్పాలని కోరారు. జిల్లాల్లో కూడా ఇలాంటి మీటింగ్‌లు ఏర్పాటు- చేస్తాం. ఇది మొదటి ప్రయత్నం కాదు. ఇప్పటికే మేడిగడ్డం పోయాం. దానిని వెంటనే రిపేర్ చేయాలని, నీళ్లిచ్చే అవకాశం ఉన్నా ఇవ్వడం లేదని ఎన్‌డీఎస్ఏ యాక్ట్ కూడా చూపెట్టాం. ఓనరే రిపేర్ చేయాలని అందులో ఉంది. ప్రభుత్వం దానిని ఇప్పటికీ పట్టించుకోవడం లేదు. రైతుల పొలాలను ఎండబెడుతున్నది. ఈ విషయంలో ప్రభుత్వం తన వైఖరిని చెప్పాలి. గోదావరి జలాల విషయంలో ఏపీ అనుమతుల్లేకుండా కడుతున్న ప్రాజెక్టు మీద ముఖ్యమంత్రి మాట్లాడదు, బీజేపీ కేంద్ర మంత్రులు మాట్లాడరు, కాంగ్రెస్ బీజేపీ వాళ్లు నోరు తెరవరు. అందుకే గోదావరి, కృష్ణా జలాల విషయంలో రాష్ట్ర రైతాంగానికి, రైతాంగ ప్రయోజనాలకు ఏనాటికైనా కేసీఆర్ నాయకత్వమే శ్రీరామరక్షని కేటీఆర్ అన్నారు.

# ఉచిత రేషన్ బియ్యాన్ని డోర్ డెలివరీ చేయడం లేదని వృద్ధులు వేపుతున్నారు

ఉదయం న్యూస్ చాగలమర్రి



నంద్యాల జిల్లా కలెక్టర్ గారి ఆదేశాల మేరకు 65 సంవత్సరాలు నిండిన వ్యక్తులకు ఉచిత రేషన్ బియ్యాన్ని డోర్ డెలివరీ చేయడం లేదని వృద్ధులు వేపుతున్నారు అలాగే మన రాష్ట్రంలో ఎవరు ఎక్కడైనా రేషన్ తీసుకోవచ్చని ప్రభుత్వం ప్రకటించిన అయినా డీలర్లు మీరు మా దగ్గర కాదు ఇంకో దగ్గరికి వెళ్ళండి అని వృద్ధులను తిప్పడం జరుగుతుంది అన్ని స్టోర్లలో తూకాలు తక్కువ వస్తున్నాయని మాకు ఫిర్యాదు చేయడం జరిగినది ఇట్లు %TNTUC% ప్రధాన కార్యదర్శి. గుత్తి నరసింహులు

# కాళేశ్వరం విచారణకు హాజరవుతా



**హైదరాబాద్:** కాళేశ్వరం కమిషన్ విచారణకు హాజరవుతానని కాళేశ్వరం కమిషన్ విచారణపై బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు కీలక వ్యాఖ్యలు చేశారు. కాళేశ్వరం కమిషన్‌కు తాము భయపడుతున్నామని సీఎం రేవంత్ రెడ్డికి ఎవరు చెప్పారని ప్రశ్నించారు. కాళేశ్వరం కమిషన్ ముందు వాస్తవాలను ఉంచుతామని చెప్పారు. కాళేశ్వరంపై కాంగ్రెస్ దుష్ప్రచారాన్ని పటాపంచలు చేస్తామని తెలిపారు. బీజేపీకి ఎన్‌డీఎస్ఏ జేబు సంస్థలా మారిందని ఆయన పేర్కొన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు రాష్ట్రానికి కల్పతరువని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా మొత్తం 20 లక్షల 33 వేల 572 ఎకరాలకు సాగునీరు అందిస్తే, ఒక్క ఎకరాకు నీళ్లు ఇవ్వలేదని కాంగ్రెస్ నాయకులు తప్పుడు ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. ఒక ఏడాది కరువు వస్తే, ఎస్సారెస్పీకి కూడా నీళ్లను రివర్స్ పంపింగ్ చేశామన్నారు. తెలంగాణ భవన్‌లో కాళేశ్వరం ప్రాజెక్టుపై హరీశ్ రావు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. మిడ్ మానేర్ నుంచి ఎల్ఎండీకి నీళ్లు తెచ్చి, అక్కడి నుంచి ఎస్సారెస్పీ స్టేజ్ 1కు నీళ్లిచ్చామన్నారు. ఎస్సారెస్పీ స్టేజ్ 2లో తుంగతుర్తి, సూర్యాపేట, కోదాడ దాకా నీరు అందించామని చెప్పారు. కేసీఆర్ ప్రభుత్వం కాళేశ్వరం నీళ్లు పంపించి పంటలు కాపాడిందని తెలిపారు. ఇది వాస్తవమైన రిపోర్టు అని, నీటి పారుదలశాఖ అధికారులిస్తున్న నివేదిక అని వెల్లడించారు. కానీ కాంగ్రెస్ నాయకులు 50 వేల ఎకరాలే పారిందని దుష్ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. తెలంగాణ ఏర్పడక ముందు గోదావరి జలాల సద్వినియోగానికి ఎవరూ కృషి చేయలేదు. 2007 నుంచి 2014 వరకు కేంద్రంలో, మహారాష్ట్రలో, ఏపీలో కాంగ్రెస్ ప్రభుత్వాలే ఉన్నప్పటికీ తుమ్మిడి హట్టి వద్ద ప్రాజెక్టు నిర్మాణం కోసం కేంద్రం నుంచి ఏ అనుమతి సాధించలేదు.

# ఎన్‌డిఎ పక్షాలు మోడీ భజన మానాలి !

ఎన్‌డిఎ పక్షంలో ఉన్న ఆయా పార్టీల నేతలు అధికారం కోసం కాకుండా దేశ హితం కోసం పనిచేయాలి. సమస్యలను దేవం ముందు ఉంచాలి. వాటి పరిష్కారానికి ఒత్తిడి తేవాలి. ప్రధానంగా నిరుద్యోగం, ఉపాధి రంగాలు క్షీణించాయి. గత పదేళ్ల మోడీ అధికారం వేరు. ఇప్పుడు మోడీ అధికారంలోకి వచ్చి ఏడాది కావస్తోంది. అది కూడా ఎన్‌డిఎ పక్షాల మద్దతుతో కొనసాగుతోంది. ఈ క్రమంలో చంద్రబాబు, నితీశ్ కుమార్లాంటి వారు సమర్థత కనబర్చాలి. జలవనరులు మొదలుకుని అనేక సమస్యలపై చర్చించాలి. ప్రజల ఆకాంక్షలను దృష్టిలో పెట్టుకుని ఎన్‌డిఎ పక్షాలు ఇక దేశం కోసం పనిచేయాల్సి ఉంది.ఏడాది కాలం గడిచింది. ఎన్‌డిఎ పక్షాలప్రభావం ఏమాత్రం లేదన్నది సుస్పష్టంగా కనిపిస్తోంది. కేవలం సొంత రాష్ట్రాల ప్రయోజనాలు కాకుండా దేశం కోసం ఆలోచన చేయాల్సిన బాధ్యత ఎన్‌డి పక్షాలపై ఉంది. కేవలం మోడీని పొగడ్తలతో ముంచెత్తకుండా ముందుకు సాగాలి. మోడీ పదేళ్ల కాలం పాలన ఒక ఎత్తు..ఈ ఐదేళ్ల కాలం మరో ఎత్తు అన్న విషయం గుర్తించి ముందుకు సాగాల్సి ఉంది. ఇందులో ఏడాది గడిచింది. ఇక మిఇలింది నాలుగేళ్ల కాలమే. ఇప్పుడే ఎన్‌డిఎ పక్షాలకు అధికారం వచ్చింది. ఉమ్మడిగా పాలించే అవకాశం చిక్కింది. ఈ క్రమంలో వీరంతా దేశం కోసం కఠిన పరిశ్రమ చేయాలి. దేశం ఎన్నో సమస్యలను, సవాళ్లను ఎదుర్కొంటోంది. అవేమీ పరిష్కరించ లేని సమస్యలు కాదు..అవన్నీ కూడా పరిష్కార యోగ్యంగా ఉన్నవే. కాకపోతే చిత్తశుద్ధి పెట్టి పనిచేయాల్సి ఉంది. ప్రధానంగా ఎన్‌డిఎ పక్షాలు ముందుగా దేశం ముందున్న సమస్యలపై చర్చ చేయాలి. తమతమ రాష్ట్రాల్లో క్షేత్రస్థాయిలో పర్యటించి ప్రజల ఆకాంక్షలను తెలుసు కోవాలి. వాటిని ఎన్‌డిఎ వేదికపై పెట్టి చర్చించాలి. ముందుగా ప్రజలు తమంతగా తాము ధైర్యంగా బతకగలిగే పరిస్థితులను తీసుకుని రావాలి. ఇందుకు సంకల్పం కూడా కావాలి. ఎన్నికల్లో గెలిచాం..మరో ఐదేళ్ల తరవాత గెలవడం ఎలా అన్న తరహాలో పథకాలతో పోటీపడుతూ పోతే ప్రజలు మరో పార్టీని ఆదరిస్తారని గుర్తించాలి.దేశీయంగా విమానయాన రంగం పూర్తిగా దెబ్బతింది. అనేక నగరాలకు నేరుగా వెళ్లేలా విమాన సర్వీసులను గుర్తించాలి. ప్రజలకు అందుబాటు ధరల్లో విమాన సౌకర్యం కలిగించేలా కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు ప్రణాళికలు సిద్ధం చేయాలి. ఇక ప్రధానంగా ఉచిత పథకాలకు, తాయిలాలకు స్వస్తి పలకాలి. ప్రజలను బిచ్చగాళ్లుగా చేసే పథకాల రచనను మానాలి. ప్రజలు స్వయం శక్తితో బతికేలా చేయాలి. వండివార్చి పెడతామన్న రీతిలో డబ్బుల పందేరం చేసే పద్ధతులను మానుకోవాలి. ప్రధానంగా విద్య,వైద్యరంగాలను బలోపేతం చేయాలి. ప్రతి ఒక్కరు సర్కార్ స్కూళ్ల వైపు చూసేలా చేయాలి.

ఉదయం



# ఆర్డీటీ సేవలపై మంత్రి నారా లోకేష్ కీలక ప్రకటన..

ఏపీ: రాయలసీమ వాసులకు, ముఖ్యంగా పేదల పాలిట వరంగా పేరొందిన రూరల్ డెవలప్‌మెంట్ ట్రస్టు (ఆర్డీటీ) సేవలపై ఆంధ్రప్రదేశ్ మంత్రి నారా లోకేష్ కీలక వ్యాఖ్యలు చేశారు. విదేశీ నిధుల వినియోగానికి ఆర్డీటీకి కేంద్రం అనుమతులు నిరాకరించింది. ఈ నేపథ్యంలో ఆర్డీటీ సేవల కొనసాగింపుపై ఆందోళన వ్యక్తమవుతోంది. ఈ క్రమంలోనే మంత్రి నారా లోకేష్ కీలక ప్రకటన చేశారు. ఆర్డీటీ సేవలు కొనసాగు తాయని క్లారిటీ ఇచ్చిన నారా లోకేష్.. ఈ సమస్యపై కేంద్ర ప్రభుత్వంత చర్చిస్తున్నట్లు వెల్లడించారు.

ఆంధ్రప్రదేశ్‌లోని రాయలసీమ జిల్లాలతో పాటుగా తెలంగాణలోని పలు ప్రాంతాల్లో గ్రామీణులకు సేవలు అందిస్తున్న స్వచ్ఛంద సంస్థ. విద్యా, వైద్యం వంటి విషయాల్లో గత కొన్నేళ్లుగా ఈ ప్రాంతవాసులకు సేవలు అందిస్తూ.. వీరితో మమేకమైన సంస్థ. కానీ కొన్ని కారణాలు.. ఆర్డీటీని కలవరపెడుతున్నాయి. ఆర్డీటీ సేవలపై నీలినీడలు కమ్ముకునేలా చేస్తున్నాయి. దీంతో సేవ్ ఆర్డీటీ అంటూ ఉద్యమం కూడా మొదలైంది. ఈ క్రమంలోనే ఏపీ విద్యా శాఖ మంత్రి నారా లోకేష్.. ఆర్డీటీపై కీలక వ్యాఖ్యలు చేశారు. పేదల పాలిట వరమైన రూరల్ డెవలప్‌మెంట్ ట్రస్టు (ఆర్డీటీ) సేవలు ఆగవని క్లారిటీ ఇచ్చారు. కేంద్ర ప్రభుత్వంతో ఆర్డీటీ విషయమై సంప్రదింపులు జరుపుతున్నట్లు తెలిపారు.

శుక్రవారం రోజు విలేకర్లతో మాట్లాడిన మంత్రి నారా లోకేష్.. ఆర్డీటీపై కీలక వ్యాఖ్యలు చేశారు. రాయలసీమ, తెలంగాణలోని కొన్ని ప్రాంతాల్లోని గ్రామీణులకు ఆర్డీటీ సేవలు అందిస్తోందని.. ఆ సేవలు నిరంతరాయంగా కొనసాగేందుకు కృషి చేస్తున్నట్లు లోకేష్ చెప్పారు. ఆర్డీటీ విషయమై కేంద్రం.. సంబంధిత శాఖలతో చర్చిస్తున్నట్లు నారా లోకేష్ వివరించారు. రెండు తెలుగు రాష్ట్రాల్లోని 3,500 గ్రామాల్లో ఆర్డీటీ సంస్థ సేవలు అందిస్తోందని మంత్రి నారా లోకేష్ వివరించారు. శ్రీసత్యసాయి జిల్లా బత్తలపల్లి, అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం, కణేకల్లులో మూడు ఆసుపత్రులను ఆర్డీటీ నిర్వహిస్తోందని నారా లోకేష్ వెల్లడించారు. ఏటా లక్షల మంది పేదలకు వైద్య చికిత్సలు అందిస్తోందని.. మూగ, చెవిటి, మానసిక సమస్యలతో బాధపడే విద్యార్థులకు పాఠశాలలను నిర్వహిస్తోందని.. ఆర్డీటీ సేవలను నారా లోకేష్ కొనియాడారు.

స్పెయిన్‌కు చెందిన విన్సెంట్ ఫెర్రర్, అన్నే ఫెర్రర్ దంపతులు 1969లో రూరల్ డెవలప్‌మెంట్ ట్రస్టును స్థాపించారు. అనంతపురం ప్రధాన కార్యాలయంగా గ్రామీణ ప్రాంతాల్లో పేదరిక నిర్మూలన కోసం ఈ స్వచ్ఛంద సంస్థ ఏర్పాటైంది. ఈ ట్రస్టు ద్వారా విద్యా, వైద్యం, స్వయం ఉపాధి కార్యక్రమాలు చేపడుతున్నారు



అనంతపురం, శ్రీసత్యసాయి, నంద్యాల, కర్నూలు జిల్లాలతో పాటుగా మహబూబ్‌నగర్ జిల్లాలలోని గ్రామీణ ప్రాంతాల్లో ఈ సంస్థ సేవలు అందిస్తోంది. ఆర్డీటీకి విదేశాల నుంచి వచ్చే విరాళాలు ఎక్కువ. స్పెయిన్ వంటి దేశాల నుంచి ఆర్డీటీకి ఏటా పెద్ద ఎత్తున విరాళాలు వస్తుంటాయి. ఈ విరాళాల ద్వారానే ఆర్డీటీ సంస్థ సేవా కార్యక్రమాలు చేపడుతోంది.

అయితే ఆర్డీటీకి విదేశాల నుంచి వచ్చే నిధుల వినియోగం అనుమతులను కేంద్రం నిలిపివేసింది. ఫారిన్ కాంట్రిబ్యూషన్ రెగ్యులేషన్ యాక్ట్ కింద ఆర్డీటీ విదేశీ నిధుల వినియోగం అనుమతులను ఆపివేస్తూ ఇటీవల ఉత్తర్వులు ఇచ్చింది. దీంతో విదేశాల నుంచి వచ్చే నిధులను ( ఫారిన్ కాంట్రిబ్యూషన్) ఉపయోగించుకునేందుకు ఆర్డీటీకి వీలు లేకుండా పోయింది. దీంతో స్థానికంగా వచ్చే నిధుల (లోకల్ కాంట్రిబ్యూషన్) ద్వారానే కార్యక్రమాలు కొనసాగించాల్సి వస్తోంది. ఈ నేపథ్యంలో ఆర్డీటీ సేవల కొనసాగింపుపై ఆందోళన వ్యక్తమవుతోంది. అలాగే ఆర్డీటీలో పనిచేస్తున్న సుమారు 3,900 మంది ఉద్యోగుల భవిష్యత్తుపై నీలినీడలు కమ్ముకున్నాయి.

మరోవైపు ఉమ్మడి అనంతపురం జిల్లాలో ఆర్డీటీ మూడు ఆస్పత్రులను నిర్వహిస్తోంది. ఇందులో పేదలకు ఉచితంగా, మధ్య తరగతి ప్రజలకు నామమాత్రపు ఫీజుతో వైద్య సేవలు అందిస్తున్నారు. అయితే ఈ ఆస్పత్రుల నుంచి వచ్చే ఆదాయాన్ని ఫారిన్ కాంట్రిబ్యూషన్ ఖాతాలో కాకుండా.. లోకల్ కాంట్రిబ్యూషన్ ఖాతాల్లో జమ చేశారనే ఆరోపణలతో కేంద్రం విదేశీ నిధుల వినియోగంపై ఆర్డీటీకి అనుమతులు నిరాకరించింది. అయితే ఈ ఆరోపణలై ఆర్డీటీకి జరిమానా విధించి.. నిధుల వినియోగంపై అనుమతులు ఇవ్వాలని స్థానికులు, ఆర్డీటీ ప్రతినిధులు కోరుతున్నారు. ఈ క్రమంలోనే నారా లోకేష్ ప్రకటన ప్రాధాన్యం సంతరించుకుంది.

## చిన్న చేప ముల్లు ఎంత పనిచేసింది..

తూర్పుగోదావరి: తూర్పుగోదావరి జిల్లా బిక్కవోలుకు చెందిన జంప జంగాయమ్మ వయసు 54 ఏళ్లు.. ఆమె ఇంట్లో గత నెల 25న చేపల కూరతో భోజనం చేస్తున్నారు. అయితే పొరపాటున ఒక చేపముల్లును మింగేశారు.. చిన్న ముల్లే కదా ఏముందిలే అనుకుని వదిలేశారు. ఆ తర్వాత ఛాతి భాగంలో నొప్పి మొదలైంది.. భరించలేని నొప్పిత బాధపడ్డారు. వెంటనే కుటుంబసభ్యులు ఆమెను కాకినాడలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తీసుకెళ్లారు. అక్కడ డాక్టర్లు సిటీ స్కాన్ చేయించుకోవాలని సూచించారు.. స్కాన్ చేసి చూస్తే.. 4 సెంటీమీటర్ల పొడవున్న ఓ చేప ముల్లు మహిళ అన్నవాహిక నుంచి వెళ్లి.. నేరుగా గుండె పక్కన ఉండే పెద్ద రక్తనాళమైన బృహద్ధమనికి గుచ్చుకున్నట్లు తేలింది.

ఈ ముల్లును తొలగించాలంటే.. ఛాతి దగ్గర సర్జరీ చేయాల్సి ఉంటుంది. ఈ ప్రక్రియ పూర్తి చేయాలంటే దాదాపు 12 గంటల వరకు సమయం పడుతుంది.. ఈ సర్జరీ కాస్త క్లిష్టంగా ఉంటుంది. అందుకే డాక్టర్లు చర్చించుకుని అరుదైన సర్జరీ చేయాలని నిర్ణయించారు. బాధితురాలి తొడ దగ్గర రంధ్రం చేసి ఆ ముల్లును తొలగించారు.. ఈ సర్జరీకి మూడు గంటల సమయం పట్టింది. దీనిని తేవార్ పద్ధతి అని చెబుతున్నారు.. ఆమెకు రెండు కుట్లు మాత్రమే అవసరమయ్యాయి. ఈ ప్రక్రియ ద్వారా సర్జరీ చేయడం తెలుగు రాష్ట్రాల్లో తొలిసారని.. దేశంలో రెండోసారని డాక్టర్లు చెబుతున్నారు. పేషెంట్ కోలుకోవడంతో నాలుగు రోజుల్లోనే డాక్టర్లు ఆస్పత్రి నుంచి డిశ్చార్జ్ చేశారు. చిన్న ముల్లే కదా అనుకుంటే ఎంత పని చేసింది.. చేపలు తినేప్పుడు జాగ్రత్తగా ఉండాల్సిన అవసరం ఉందంటున్నారు.

## ఆ విద్యార్థులకు రూ.20 వేలు..

ఏపీ: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. విద్యావ్యవస్థలో నాణ్యతా ప్రమాణాలు పెంచడంతో పాటుగా.. పదో తరగతి, ఇంటర్ విద్యార్థులకు ఈ షైనింగ్ స్టార్స్ అవార్డులు ఇస్తారు. షైనింగ్ స్టార్స్ అవార్డుల కోసం ఏపీ పాఠశాల విద్యాశాఖ మార్గ దర్శకాలు విడుదల చేసింది. జూన్ 9న విద్యా ర్థులకు అవార్డులతో పాటుగా.. రూ.20 వేలు చొప్పున నగదు ప్రోత్సాహకం అందించనున్నారు.

పదో తరగతి, ఇంటర్మీడియట్ పరీక్షల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు షైనింగ్ స్టార్స్ అవార్డులు ఇవ్వాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్ణయించింది. ఈ ఏడాది నుంచే.. అంటే 2024- 25 విద్యా సంవత్సరం నుంచే ఈ కార్యక్రమంలో భాగంగా పది, ఇంటర్ విద్యార్థులకు షైనింగ్ స్టార్స్ అవార్డులు ఇవ్వాలని ఏపీ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. షైనింగ్ స్టార్స్ అవార్డుల కోసం మార్గదర్శకాలు కూడా విడుదల చేసింది. ఏపీ పాఠశాల విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి కోన శశిధర్ ఈ మేరకు గైడ్ లైన్స్ జారీ చేశారు. పదో తరగతి పరీక్షలు, ఇంటర్మీడియట్ పరీక్షల్లో అత్యధిక మార్కులు సాధించిన వారికి షైనింగ్ స్టార్ అవార్డులు ఇస్తారు. ఈ ఏడాది పదో తరగతి, ఇంటర్ ఫలితాల్లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు ఈ అవార్డులు అందించనున్నారు. ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలతో పాటు ప్రైవేట్ స్కూళ్లు, కాలేజీల్లో చదువుతూ అత్యధిక మార్కులు సాధించిన వారికి కూడా షైనింగ్ స్టార్స్ అవార్డులు అందించనున్నారు. షైనింగ్ స్టార్స్ అవార్డుల కోసం విద్యార్థులను మండలాల వారీగా ఎంపిక చేస్తారు. జూన్ 9వ తేదీన అన్ని జిల్లా కేంద్రాలలో కార్యక్రమాలు నిర్వహించి.. షైనింగ్ స్టార్స్ అవార్డులు ప్రదానం చేయనున్నారు.ప్రతీ మండలంలో పదో తరగతి పరీక్షల్లో 500 మార్కుల కంటే ఎక్కువ మార్కులు సాధించిన ఆరుగురు విద్యార్థులను ప్రభుత్వం ఎంపిక చేస్తుంది. ఎస్సీ, ఎస్టీ మైనారిటీ సామాజిక వర్గాలకు చెందిన విద్యార్థులను ఒక్కొక్కరిని చొప్పున ఇద్దరిని.. అలాగే ఓసీ, బీసీ సామాజిక వర్గాల నుంచి ఇద్దరేసి చొప్పున, మొత్తం ఆరుగురు విద్యార్థులను షైనింగ్ స్టార్స్ అవార్డు కోసం ఎంపిక చేస్తారు.

## 'మా నాన్న ముద్రగడకు క్యాన్సర్..



ఏపీ: వైఎస్సార్‌సీపీ నేత ముద్రగడ పద్మనాభం క్యాన్సర్‌తో బాధపడుతున్నారని, ఆయనకు సరైన వైద్యం అందడం లేదని కుమార్తె క్రాంతి ఆరోపించారు. తండ్రిని ఎవరూ కలవకుండా గిరి నిర్బంధించారని, చికిత్సకు ఆటంకం కలిగిస్తున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ముద్రగడ ఆరోగ్యంపై కుటుంబ సభ్యులు, అనుచరులకు సమాచారం ఇవ్వడం లేదని క్రాంతి ఆందోళన వ్యక్తం చేశారు. ఇటీవల వెన్నుపోటు దినం కార్యక్రమంలో ముద్రగడ పాల్గొనలేకపోయారు.. లేఖను విడుదల చేశారు.

వైఎస్సార్‌సీపీ నేత ముద్రగడ పద్మనాభం రెడ్డి క్యాన్సర్‌తో బాధపడుతున్నారంటూ కుమార్తె క్రాంతి సంచలన విషయాలను బయటపెట్టారు. తండ్రి ఆరోగ్యంపై ఆమె ఆవేదనను వ్యక్తం చేస్తూ ట్వీట్ చేశారు. కొంతకాలంగా ముద్రగడ క్యాన్సర్‌తో బాధపడుతున్నారని.. కానీ ఆయనకు సరైన వైద్యం కూడా అందించడం లేదన్నారు. ఆయన్ను ఎవరూ కలవకుండా ఒకచోట బంధించినట్లు చెప్పుకొచ్చారు.. తన సోదరుడు గిరిపై క్రాంతి సంచలన ఆరోపణలు చేశారు. 'మా నాన్న ముద్రగడ పద్మనాభం క్యాన్సర్‌తో పోరాడుతున్నారు. నా సోదరుడు గిరి ఉద్దేశపూర్వకంగా ఆయనకు అత్యవసరంగా అందించాల్సిన చికిత్సను నిరాకరిస్తున్నారు.. ఈ విషయంలో నేను తీవ్రంగా ఆందోళనతో ఉన్నాను. ఇటీవల ఒక మాజీ వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే నన్ను మా నాన్నగారి దగ్గరికి తీసుకెళ్లడానికి ప్రయత్నించారు.. కానీ నా సోదరుడు గిరితో పాటూ అతని మామ మా నాన్నగారిని కలవడానికి అనుమతించలేదు. నాన్న ఆరోగ్యం గురించి ఎటువంటి సమాచారం లేదు.. ఆయన బంధువులకు, ఎప్పటి నుంచో వెంట నడుస్తున్న అనుచరులకు కూడా సమాచారం ఇవ్వలేదు. గిరితో పాటూ అతని అత్తమామల సన్నిహితులు మా నాన్నను నిర్బంధించి ఒంటరిగా ఉంచుతున్నారని.. ఎవరూ ఆయన దగ్గరికి వెళ్లడానికి, మాట్లాడటానికి అనుమతించడం లేదని నాకు తెలిసింది. గిరి ఇది అమానుషం, ఆమోదయోగ్యం కాదు. మీరు రాజకీయ కారణాల వల్ల ఇలా చేస్తుంటే.. నాకు కచ్చితంగా స్పష్టంగా చెప్పాలి.. నేను మిమ్మల్ని విడిచిపెట్టను. మా నాన్నగారికి సంరక్షణ అవసరం' అంటూ ట్వీట్ చేశారు.

ముద్రగడ పద్మనాభం రెండు రోజుల క్రితం వైఎస్సార్‌సీపీ ఆధ్వర్యంలో నిర్వహించిన వెన్నుపోటు దినం కార్యక్రమానికి సంబంధించి ఓ లేఖను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అందరికీ ధన్యవాదాలు తెలిపారు. తాను అనారోగ్య కారణాలతో వెన్నుపోటు దినం కార్యక్రమంలో పాల్గొనలేకపోయానని ప్రస్తావించారు. ముద్రగడ కుమార్తె క్రాంతి చేసిన ట్వీట్ చర్చనీయాంశంగా మారింది. ఆయన అనారోగ్యంతో బాధపడుతున్నారనే చర్చ జరుగుతోంది. ముద్రగడ కుమారుడు గిరి ప్రస్తుతం ప్రత్తిపాడు నియోజకవర్గం వైఎస్సార్‌సీపీ ఇంఛార్జ్‌గా ఉన్నారు.

ముద్రగడ పద్మనాభం గతంలో పార్టీలకు దూరంగా కాపు ఉద్యమ నేతగా ఉన్నారు.. అయితే 2024 ఎన్నికలకు ముందు రాజకీయాల్లో మళ్లీ యాక్టివ్ కావాలని భావించారు. ఈ క్రమంలో ముద్రగడ జనసేన పార్టీలో చేరాలని భావించారు.. కానీ ఆ పార్టీ నుంచి ఆహ్వానం రాకపోవడంతో అనూహ్యంగా వైఎస్సార్‌సీపీలో చేరారు. 2024 ఎన్నికల్లో జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ పోటీచేసిన పిఠాపురం నియోజకవర్గంలో వైఎస్సార్‌సీపీ గెలుపు కోసం పనిచేశారు. అక్కడితో ఆగకుండా పిఠాపురంలో పవన్ కళ్యాణ్ గెలిస్తే తన పేరును మార్చుకుంటానని సవాల్ చేశారు.. ఎన్నికల్లో పవన్ గెలవడంతో తన సవాల్‌కు కట్టుబడి తన పేరును పద్మనాభం రెడ్డిగా మార్చుకున్నారు.

## అనకాపల్లివాసులకు హెచ్చరిక..

ఏపీ: ట్రాఫిక్ రూల్స్ మరింత కఠినతరం! విశాఖ, అనకాపల్లిలో పోలీసులు నిబంధనలు ఉల్లంఘించే వారిపై కొరడా ఝుళిపిస్తున్నారు. డ్రంక్ అండ్ డ్రైవ్, హెల్మెట్ లేకపోవడం, సిగ్నల్ జంపింగ్ వంటి వాటికి భారీ జరిమానాలు విధిస్తున్నారు. మైనర్లకు వాహనాలు ఇస్తే తల్లిదండ్రులకు కూడా శిక్ష తప్పదు! రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా పోలీసులు చర్యలు చేపడుతున్నారు. మరిన్ని వివరాలు తెలుసుకోవాలంటే పూర్తి కథనం చదవండి.

ఆంధ్రప్రదేశ్‌లో ట్రాఫిక్ నిబంధనల్ని కఠినంగా అమలు చేస్తున్నారు పోలీసులు. విశాఖపట్నం, అనకాపల్లి జిల్లాల్లోనూ ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించే వారిపై పోలీసులు కఠిన చర్యలు తీసుకుంటున్నారు. ఓవైపు ప్రజలకు అవగాన కల్పిస్తూనే.. మరోవైపు ట్రాఫిక్ నిబంధనలు పాటించనివారికి జరిమానాలు విధిస్తున్నారు. మార్చి నుంచి మే వరకు డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులతో పాటుగా ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన కేసులు నమోదయ్యాయి. హెల్మెట్ ధరించకపోవడం, ట్రాఫిక్ సిగ్నల్స్ జంపింగ్, మైనర్లకు వాహనాలు ఇస్తే, లైసెన్స్ లేకుండా నడిపితే కూడా జరిమానాలు విధిస్తున్నారు. రోడ్డు ప్రమాదాలు తగ్గించడానికి పోలీసులు ఈ చర్యలు తీసుకుంటున్నారు.

ట్రాఫిక్ నిబంధనలు పాటించకపోవడంతోనే ఎక్కువ రోడ్డు ప్రమాదాలు ప్రధాన కారణమంటున్నారు పోలీసులు. అందుకే నిబంధనలు ఉల్లంఘించే వారి విషయంలో కఠినంగా వ్యవహరిస్తున్నారు. ముఖ్యంగా మద్యం తాగి వాహనాలు నడిపే వారిపై సీరియస్ యాక్షన్ తీసుకుంటున్నారు.. తాగి వాహనాలు నడిపితే జరిమానాతో పాటుగా జైలు శిక్ష తప్పదని హెచ్చరిస్తున్నారు. మద్యం తాగి డ్రైవింగ్ చేస్తే రూ. 10 వేలు జరిమానా విధిస్తున్నారు.. భారీ జరిమానా విధించడంతో చాలా మందిలో మార్పు వస్తోందని చెబుతున్నారు. మద్యం తాగి వాహనాలు నడిపే వారి సంఖ్య తగ్గుతోందంటున్నారు పోలీసులు.


మైనర్లకు వాహనాలు ఇచ్చినా కఠిన చర్యలు తీసుకుంటామంటున్నారు పోలీసులు. మైనర్లకు వాహనాలు ఇవ్వడంపై కౌన్సెలింగ్ చేస్తున్నా మార్పు రావడం లేదంటున్నారు. ఇటీవల ఓ మైనర్ బైక్ నడుపుతూ దొరికిపోతే జరిమానా విధించామని.. మళ్లీ కొద్ది రోజుల తర్వాత మళ్లీ దొరికిపోయినట్లు చెబుతున్నారు. అందుకే తల్లిదండ్రులు మైనర్లకు వాహనాలు ఇవ్వొద్దని.. ఈ విషయం జాగ్రత్తగా ఉండాలంటున్నారు. లైసెన్స్ లేకుండా వాహనం నడిపితే గతంలో రూ. 535 జరిమానా ఉంటే.. ఇప్పుడురూ. 5,035కు పెరిగిందన్నారు. ఇటీవల పదుల సంఖ్యలో మైనర్లకు జరిమానా విధించామన్నారు.



అలాగే హెల్మెట్ లేకుండా వాహనం నడిపితే గతంలో రూ. 135 జరిమానా విధించేవారని.. ఇప్పుడు అది రూ. 1,025కి పెంచారని గుర్తు చేస్తున్నారు. పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకుంటున్న ఆటోలపై కూడా చర్యలు తప్పవని హెచ్చరించారు. కాబట్టి ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని పోలీసులు కోరుతున్నారు. రోడ్డు ప్రమాదాలను అరికట్టేందుకు ప్రజల సహకారం కావాలని.. నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరిస్తున్నారు. సాధ్యమైనంత వరకు ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామని.. చాలామంది ట్రాఫిక్ రూల్స్ పాటిస్తున్నారంటున్నారు. కానీ ఇప్పటికి కొందరిలో మార్పు రావడం లేదంటున్నారు . పోలీసులు స్పెషల్ డ్రైవ్‌లు నిర్వహిస్తున్నారు.. ట్రాఫిక్ రూల్స్ పాటించని వారికి జరిమానాలు కూడా విధిస్తున్నారు. విశాఖపట్నం మాత్రమే కాదు రాష్ట్రవ్యాప్తంగా పోలీసులు స్పెషల్ డ్రైవ్స్ నిర్వహిస్తున్నారు.

## అంగన్‌వాడీల ప్రధాన సమస్యకు చెక్..

**కొత్త అంగన్‌వాడీ కేంద్రాల్లో ప్రహరీ గోడ నిర్మాణం, కిచెన్ ఏర్పాటు, సోలార్ వ్యవస్థను ఏర్పాటు చేయాలనే ప్రభుత్వం ఆలోచన**



ఏపీ: రాష్ట్రంలోని 55 వేల అంగన్‌వాడీ కేంద్రాలకు గ్యాస్ సమస్యను నివారించేందుకు ఇండక్షన్ స్టవ్‌లను పంపిణీ చేశారు. విజయవాడలో జరిగిన కార్యక్రమంలో మంత్రి గుమ్మడి సంధ్యారాణి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఒక్కో అంగన్‌వాడీ సెంటర్‌కు రూ.లక్ష అందిస్తున్నామని, త్వరలోనే తాగునీరు, బాత్రూమ్‌ల సమస్యలను పరిష్కరిస్తామని మంత్రి తెలిపారు. తల్లీ బిడ్డకు పౌష్టికాహారం అందిస్తున్నామని ఆమె పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అంగన్‌వాడీ కేంద్రాలకు సంబంధించి కీలక నిర్ణయం తీసుకుంది. గ్యాస్ కష్టాలకు చెక్ పెడుతూ రాష్ట్రంలోని 55 వేల అంగన్‌వాడీ కేంద్రాలకు ఇండక్షన్ స్టవ్‌లను పంపిణీ చేశారు. విజయవాడలో జరిగిన కార్యక్రమంలో గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి స్టవ్‌లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీ కేశినేని చిన్ని, విజయవాడ తూర్పు ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ పాల్గొన్నారు. మంత్రి అంగన్‌వాడీ సిబ్బందికి స్టవ్‌లను స్వయంగా అందజేశారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో గ్యాస్ సమస్యను అధిగమించేందుకు ఈ కార్యక్రమం చేపట్టారు.

అంగన్‌వాడీ కేంద్రాల్లోని గ్యాస్ ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ఈ నిర్ణయం తీసుకున్నామని మంత్రి సంధ్యారాణి తెలిపారు. మహిళా శిశు అభివృద్ధి మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో ఈ స్టవ్స్‌ను పంపిణీ చేస్తున్నారన్నారు. అంగన్‌వాడీ వర్కర్స్‌కు ఇబ్బంది ఎదురవుతోందని.. దాన్ని దృష్టిలో ఉంచుకొని ఈ స్టవ్స్ ఇస్తున్నట్లు మంత్రి తెలిపారు. అంతేకాదు ఒక్కో అంగన్‌వాడీ సెంటర్‌క రూ.లక్ష అందిస్తున్నామన్నారు. త్వరలోనే తాగునీటి సమస్యలు, బాత్రూమ్‌ల సమస్యలు, పెండింగ్‌లో ఉన్న నిర్మాణాల కోసం నిధులు విడుదల చేస్తామన్నారు.

రాష్ట్రవ్యాప్తంగా మినీ అంగన్‌వాడీ సెంటర్లను అంగన్‌వాడీలుగా మార్చేందుకు ఒప్పందం కుదిరిందని.. అంగన్‌వాడీ మహిళలకు గుర్తింపు ఉండాలనే ఉద్దేశంతో వారికి గ్రాట్యుటీ ఇస్తున్నామన్నారు. అంగన్‌వాడీలలో తల్లీ, బిడ్డకి పౌష్టికరమైన భోజనం అందిస్తోందన్నారు. గతంలోఅంగన్‌వాడీల జీతాలను రూ.2500 నుంచి రూ.7000కు పెంచింది చంద్రబాబు ప్రభుత్వమే అన్నారు. మరోవైపు అంగన్ వాడీ కేంద్రాలపై సోలార్ ప్యానెల్స్ ఏర్పాటు చేయాలని కేంద్రానికి లేఖ రాశామని విజయవాడ ఎంపీ కేశినేని చిన్ని తెలిపారు. తమ ప్రతిపాదన కేంద్రం పరిశీలనలో ఉందని.. అలాగే రాష్ట్రంలో కొత్త అంగన్‌వాడీ కేంద్రాల్లో ప్రహరీ గోడ నిర్మాణం, కిచెన్ ఏర్పాటు, సోలార్ వ్యవస్థను ఏర్పాటు చేయాలనే ప్రభుత్వం ఆలోచన చేస్తోందన్నారు. సొంత నిధులతో నైనా అంగన్‌వాడీలను అభివృద్ధి చేస్తామన్నారు ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్. చక్కని ఆహ్లాదకరమైన వాతావర ణంలో అంగన్‌వాడీ భవనం ఉండాలని.. ప్రత్యేకంగా నిర్మాణం చేస్తే తక్కువ ఖర్చుతో ఎక్కువ సదుపాయాలు కల్పించొచ్చన్నారు.

## థాయిలాండ్ కంపెనీ స్థల పరిశీలన..

ఏపీ: పారిశ్రామిక రంగ అభివృద్ధికి వేగంగా అడుగులు పడుతున్నాయి. ఈ క్రమంలోనే పల్నాడు జిల్లా వినుకొండలో లెదర్ పార్క్ ఏర్పాటు ప్రక్రియలో వేగం పుంజుకుంది. థాయిలాండ్ కంపెనీ ప్రైమ్ ఏసియా సంస్థ ప్రతినిధులు.. గురువారం వినుకొండ మండలం వెంకుపాలెంలో పర్యటించారు. వెంకుపాలెంలో లెదర్ పార్కు ఏర్పాటు కోసం స్థలాన్ని పరిశీలించారు. లెదర్ పార్కు ఏర్పాటు కోసం వెంకుపాలెంలో 98 ఎకరాల స్థలాన్ని కేటాయించారు. ఇక్కడ 2026లోగా లెదర్ పార్కు నిర్మాణ పనులు ప్రారంభించాలని ప్రైమ్ ఏసియా కంపెనీ లక్ష్యంగా పెట్టుకుంది.

ఆంధ్రప్రదేశ్‌లో పారిశ్రామిక రంగ అభివృద్ధి దిశగా వడివడిగా అడుగులు పడుతున్నాయి. ఇంటిగ్రేటెడ్ ఆక్వా పార్కులు, ఇండస్ట్రియల్ పార్కులు, ఎంఎస్ఎంఈ పార్కులు ఇలా.. ఆయా ప్రాంతాలకు అనుగుణంగా.. పారిశ్రామికంగా అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. ఈ క్రమంలోనే పల్నాడు జిల్లాలో లెదర్ పార్కు ఏర్పాటు దిశగా అడుగులు పడుతున్నాయి. వినుకొండ మండలం వెంకుపాలెం వద్దప లెదర్ పార్కు ఏర్పాటు కోసం కసరత్తు జరుగుతోంది. వెంకుపాలెంలో లెదర్ పార్కు ఏర్పాటు కోసం థాయిలాండ్ కంపెనీ ప్రయత్నిస్తోంది. గురువారం థాయిలాండ్‌కు చెందిన ప్రైమ్ ఏసియా సంస్థ ప్రతినిధులు.. వెంకుపాలెంలో స్థలాన్ని పరిశీలించారు. వెంకుపాలెంలోని ఒకటో సర్వే నంబర్‌లో ఉన్న స్థలాన్ని ప్రైమ్ ఏసియా కంపెనీ ప్రతినిధులు.. అధికారులతో కలిసి గురువారం పరిశీలించారు.



వెంకుపాలెంలో రూ.520 కోట్లతో లెదర్ పార్క్ ఏర్పాటు చేయాలని ప్రైమ్ ఏసియా కంపెనీ భావిస్తోంది. 2026లోగా లెదర్ పార్క్ నిర్మాణ పనులు ప్రారంభించాలని భావిస్తోంది. అలాగే 2027లోగా లెదర్ పార్క్‌లో ఉత్పత్తి ప్రారంభించాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఈ క్రమంలోనే వెంకుపాలెంలోని సర్వే నంబర్ 1లో ఉన్న 98 ఎకరాల భూమిని లెదర్ పార్క్ ఏర్పాటు కోసం ప్రతిపాదించారు. ఈ మేరకు ఏపీఐఐసీకి ప్రతిపాదనలు పంపారు.

ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు గత ఫిబ్రవరిలో ఈ స్థలాన్ని చదును కూడా చేయించారు. తాజాగా ప్రైమ్ ఏసియా కంపెనీ వైస్ ప్రెసిడెంట్ బ్రైట్‌లీ, మరో ముగ్గురు సభ్యులు వెంకుపాలెంలోని స్థలాన్ని పరిశీలన చేశారు. అన్ని అనుమతులు లభిస్తే వచ్చే ఏడాది నిర్మాణాన్ని ప్రారంభించాలనే ఆలోచనలో ఉన్నట్లు తెలిపారు. మరోవైపు వైసీపీ ప్రభుత్వం హయాంలో ఏపీలో 9 లెదర్ పార్కులు, 2 లెదర్ టెక్నాలజీ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్‌లు నెలకొల్పాలని నిర్ణయించారు. శ్రీకాకుళం, పార్వతీపురం, ఏలూరు, ఎన్టీఆర్ జిల్లా, కర్నూలు, పల్నాడు, ప్రకాశం, అనంతపురం, శ్రీసత్యసాయి జిల్లాలలో లెదర్ పార్కులు ఏర్పాటు చేయాలని భావించారు. అలాగే ఎన్టీఆర్ జిల్లా, ప్రకాశం జిల్లాలో లెదర్ టెక్నాలజీ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్‌లు ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకున్నారు. లెదర్ ఇండస్ట్రీస్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ అధికారులు సమీక్షా సమావేశం నిర్వహించి.. ఈ నిర్ణయం తీసుకున్నారు. లెదర్ ఇండస్ట్రీస్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్‌కు ఎన్టీఆర్ జిల్లా జి. కొండూరులో 18 ఎకరాలు , ప్రకాశం జిల్లా యడవల్లిలో 27 ఎకరాల భూమి ఉంది. ఈ భూమిలో లెదర్ టెక్నాలజీ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్‌లు నెలకొల్పాలని అప్పట్లో భావించారు.

## జూన్ 30 వరకే ఛాన్స్.. రేషన్ కార్డు రద్దు!

ఏపీ: ప్రస్తుతం రెండు తెలుగు రాష్ట్రాల్లో కొత్త రేషన్ కార్డుల దరఖాస్తు, మంజూరు ప్రక్రియ పనులు వేగంగా సాగుతున్నాయి. తెలంగాణలో చాలా కాలంగా రేషన్ కార్డుల పంపిణీ నిలిపివేశారు. దీంతో కొత్త కార్డుల కోసం చాలా మంది దరఖాస్తు చేసుకున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేసే చాలా పథకాలు అందాలంటే.. రేషన్ కార్డు కచ్చితంగా ఉండాలి. అందుకే వీటికి ఇంత డిమాండ్ ఉంది. ఇలా ఉండగా తాజాగా రేషన్‌కార్డు దారులకు కీలక అలర్ట్ జారీ చేశారు అధికారులు. మీ కార్డు రద్దు కాకుండా ఉండాలంటే ఓ పని చేయాలని.. అందుకు జూన్ 30 వరకే అవకాశం ఉందని తెలిపారు.

రేషన్ కార్డుదారులకు కేంద్ర ప్రభుత్వం కీలక అలర్ట్ జారీ చేసింది. లబ్ధిదారలంతా తప్పకుండా ప్రక్రియను పూర్తి చేయాలని తెలిపింది. రేషన్ పంపిణీ వ్యవస్థను పారదర్శకంగా తీర్చిదిద్దడానికి ఈ చర్యలు ఎంతో ఉపయోగపడతాయని కేంద్రం చెప్పుకొచ్చింది. జూన్ 30 చివరి తేదీ అని ప్రకటించింది. ఇచ్చిన గడువులోగా పూర్తి చేయకపోతే.. వారి కార్డును రద్దు చేయవచ్చని.. లేదంటే జాబితా నుంచి వారి పేరును తీసేసేందుకు అవకాశం ఉందని వెల్లడించింది. ఇటు తెలంగాణ ప్రభుత్వం కూడా రేషన్ కార్డుదా రులంతా కచ్చితంగా పూర్తి చేయాలని చెప్పింది. ప్రస్తుతం రాష్ట్రంలో మూడు నెలల రేషన్ సరుకులు ఒకేసారి పంపిణీ చేస్తున్నారు. కనుక ఆగస్టు వరకు రేషన్ షాపులకు వెళ్లే అవసరం లేదు. కానీ రేషన్ కార్డు జూన్ 30 చివరి తేదీ. ఆతర్వాత చేయడానికి అవకాశం ఉండదు. అప్పుడు మళ్లీ సెప్టెంబర్ నుంచి రేషన్ తీసుకోవడంలో ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుంది.

కొందరు రేషన్ కార్డులను తప్పుడు మార్గంలో వినియోగించడం.. నకిలీ కార్డులు తయారు చేయడం, లబ్ధిదారు చనిపోయిన తర్వాత కూడా వారి పేరు తొలగించకుండా కొనసాగించడం వంటి చర్యలకు పాల్పడుతున్నారు. ఈ క్రమంలో ఇలాంటి మోసాలను అరికట్టడం కోసం కేంద్ర ప్రభుత్వం.. గతంలో ప్రభుత్వం దీన్ని పూర్తి చేయడానికి మార్చి 31, 2025 చివరి తేదీగా నిర్ణయించింది. కానీ సాంకేతిక సమస్యల వల్ల చాలా e KYC పూర్తి చేయలేకపోయారు. దీంతో ఈ గడువును జూన్ 30, 2025 వరకు పొడిగించారు.



# ఎకరా భూమికి రూ.1.20 కోట్లు..

తెలంగాణ: వరంగల్‌లో మామునూర్ విమానాశ్రయం నిర్మాణం కోసం భూములు ఇచ్చే రైతులకు ఎకరాకు రూ. 1.20 కోట్లు పరిహారం ఇవ్వనుంది. ఈ మేరకు ప్రభుత్వం గజానికి రూ. 6 వేలు ఇవ్వడానికి రెడీ కాగా.. వారు రూ. 12-16 వేలు డిమాండ్ చేస్తున్నారు. తెలంగాణలోని రేవంత్ సర్కార్ రైతులకు శుభవార్త చెప్పింది. వారికి ఎకరా భూమికి ఏకంగా 1.20 కోట్ల రూపాయలు ఇచ్చేందుకు ముందుకు వచ్చింది. ఇంతకు ప్రభుత్వం ఇంత భారీ మొత్తం దేని కోసం చెల్లిస్తుందంటే.. ఎయిర్ పోర్టు నిర్మాణం కోసం భూములు ఇచ్చేవారికి. రేవంత్ సర్కార్ వరంగల్‌లో మామునూర్ విమానాశ్రయం నిర్మాణానికి రెడీ అయ్యింది.

విమానాశ్రయం నిర్మాణం వల్ల భూములు కోల్పోయే రైతులకు ఒక్కో ఎకరాకు రూ. 1.20 కోట్లు చెల్లించేలా అధికారులు నిర్ణయం తీసుకున్నారు. దీని కోసం అధికారలు.. రైతులు, ప్లాట్ల యజమానులతో అనేకసార్లు సమావేశం నిర్వహించి.. చివరకు భూములకు ధర కేటాయించడంలో ఓ నిర్ణయానికి వచ్చారు. రైతులు ఈ ధరకు అంగీకారం తెలపగా.. వెంచర్లలో ప్లాట్లు కొనుగోలు చేసిన వారు, సొంత ప్లాట్లు ఉన్నవారు మాత్రం ప్రభుత్వం ఇచ్చే పరిహారానికి అంగీకరించడం లేదు. వారికి ఇచ్చే మొత్తాన్నిపెంచాలంటూ డిమాండ్ చేస్తున్నారు. కొందరు దీనిపై ఇప్పటికే కోర్టులను కూడా ఆశ్రయించారు. అయితే అధికారులు వారిని ఒప్పించేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు.

**ఎంత భూమి తీసుకున్నారంటే..**

మామనూర్ విమానాశ్రయం నిర్మాణానికి 949.14 ఎకరాల భూమి అవసరం ఉంది. అయితే ఈ మొత్తంలో అధిక భాగం అనగా సుమారు 696.14 ఎకరాల భూమి విమానాశ్రయం పరిధిలో ఉంది. మిగతా 280.30 ఎకరాల భూమి అవసరం ఉంది. ఇందుకోసం ప్రభుత్వం 309 మంది రైతుల వద్ద నుంచి 220 ఎకరాల భూమిని సేకరించేందుకు రెడీ అయ్యింది. అలానే మరో 50 మంది నుంచి 61,134.5 గజాల వరకు ప్లాట్లను సేకరించేందుకు సర్కార్ రంగంలోకి దిగింది. ఇక్కడ ప్రభుత్వ భూమి కూడా కొంత ఉంది.

ఇక ఇక్కడ భూముల కొనుగోలు కోసం ప్రభుత్వం.. గతేడాది నవంబర్‌లో ఒకే సారి రూ. 205 కోట్లు మంజూరు చేసింది. ఇక ఈ ఏడాది ఫిబ్రవరి 28న కేంద్ర ప్రభుత్వం.. వరంగల్ మామునూర్ విమానాశ్రయం విస్తరణకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఇక అప్పటి నుంచి భూసేకరణ ప్రక్రియ మొదలయ్యింది. విమానాశ్రయ నిర్మాణానికి భూములు ఇవ్వాల్సిందిగా రైతులను ఒప్పించడానికి ముందుగా వరంగల్ జిల్లా మంత్రి కొండా సురేఖ, ఎంపీ కడియం కావ్య, ఇతర ముఖ్య నేతలు అనేకసార్లు సమావేశం నిర్వహించారు. ప్రారంభంలో ఎకరా భూమికి 30 లక్షల రూపాయలు ఇస్తామన్నారు. రాను రాను ధర పెరుగుతూ పోయింది. 60 లక్షల రూపాయలు చెల్లిస్తామన్నా రైతులు అంగీకరించలేదు. ఆ తర్వాత 80 లక్షలు, కోటి రూపాయలు చెల్లిస్తామన్నా రైతులు భూములు ఇవ్వడానికి ఒప్పుకోలేదు. చివరకు ఒక్కో ఎకరానికి రూ. 1.20 కోట్లు నిర్ణయించడంతో రైతుల భూములు ఇవ్వడానికి ముందుకు వచ్చారు.

# రాజీవ్ యువ వికాసం... బ్యాడ్ న్యూస్..

లబ్ధిదారుల ఎంపికకు ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం ఒక కుటుంబంలో ఒకరికే స్వయం ఉపాధి పథకం మంజూరు చేయాలని నిర్ణయించారు. వీటన్నింటిని పరిశీలించి అర్హులను ఎంపిక చేస్తుండటంతో దరఖాస్తుల పరిశీలన ఆలస్యం అవుతున్నది. మొత్తంగా రాజీవ్ యువ వికాసం యూనిట్లు మంజూరు చేసేందుకు మరో వారం, 10 రోజుల సమయం పట్టే అవకాశం ఉంది అంటున్నారు.

తెలంగాణ: ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన రాజీవ్ యువ వికాసం పథకం దరఖాస్తుల పరిశీలన ఆలస్యం కావడంతో మరింత ఆలస్యం కానుంది. భారీగా దరఖాస్తులు రావడంతో లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ కొనసాగుతోంది. సిబిల్ స్కోరు ఆధారంగా ఎంపిక జరుగుతుండటంతో, యూనిట్ల మంజూరుకు మరో వారం, పది రోజులు పట్టే అవకాశం ఉంది. అర్హుల ఎంపిక ప్రక్రియ ఇంకా పూర్తి కాలేదు. దీంతో ఈ పథకం ప్రారంభం కావడానికి మరో 10 రోజుల వరకు సమయం పట్టే అవకాశం ఉందని అంటున్నారు.

తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రంలో నిరుద్యోగులను ఆదుకోవడం కోసం రాజీవ్ యువ వికాసం పథకాన్ని తీసుకువచ్చింది. దీని ద్వారా అర్హులైన యువతకు రూ. 4 లక్షల వరకు విలువైన స్వయం ఉపాధి యూనిట్లను అందించేందుకు ప్రభుత్వం ముందుకు వచ్చింది. ఇక ఈ పథకానికి భారీ స్పందన వచ్చింది.

తెలంగాణ వ్యాప్తంగా సుమారు 16 లక్షల మంది దీనికి దరఖాస్తు చేసుకున్నారని సమాచారం. అధికారులు వీటిని క్షుణ్ణంగా పరిశీలించి.. అర్హులను ఎంపిక చేస్తున్నారు. అయితే తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రారంభించి.. తొలి విడతలో భాగంగా రూ. 50 వేల నుంచి లక్ష రూపాయల యూనిట్ల కోరకు దరఖస్తు చేసుకున్న వారికి ప్రోసీడింగ్స్ ఇవ్వాలని భావించింది. కానీ అది జరగలేదు. ఈ క్రమంలో తాజాగా రాజీవ్ యువ వికాసం పథకానికి సంబంధించి మరోక కీలక అప్డేట్ వచ్చింది. ఇది ఓ రకంగా బ్యాడ్ న్యూస్ అనే చెప్పవచ్చు.




కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన రాజీవ్ యువ వికాసం పథకం మరింత ఆలస్యం కానున్నట్లు తెలుస్తోంది. వాస్తవానికి మే నెల నాటికే ఈ పథకం లబ్ధిదారులను ఎంపిక చేసి.. జూన్ 2న తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా వారికి ప్రోసీడింగ్స్ పంపిణీ చేయాలని ప్రభుత్వం భావించింది. కానీ లెక్కకు మించి దరఖాస్తులు రావడంతో.. నిర్దేశిత గడువు నాటికి.. వీటి పరిశీలన పూర్తి కాలేదు. ఇంకా దరఖాస్తుల పరిశీలన కొనసాగుతుందని అధికారులు తెలిపారు. దీంతో రాజీవ్ యువ వికాసం మరింత ఆలస్యం అయ్యే అవకాశం ఉంది అంటున్నారు.

ఈ పథకం ద్వారా ప్రభుత్వం.. 50 వేల యూనిట్ మీద పూర్తిగా అంటే వంద శాతం సబ్సిడీ ఇవ్వనుంది. అలానే ఒక లక్ష రూపాయల వరకు 90 శాతం, 2 లక్షల వరకు 80 శాతం, 2-4 లక్షల రూపాయల యూనిట్ మీద 70 శాతం సబ్సిడీ ఇస్తామని ప్రకటించింది. ఈ నాలుగు కేటగిరీలకు సంబంధించి దరఖాస్తులు వచ్చాయి.

అయితే ప్రభుత్వం మాత్రం తొలి విడతలో భాగంగా.. 50వేలు, లక్ష రూపాయల వరకు గల యూనిట్ల కోసం దరఖాస్తు చేసుకున్న వారికి ప్రాధాన్యం ఇవ్వాలని భావించింది. ఈ కేటగిరి కింద దరఖాస్తు చేసుకున్న వారు అధిక సంఖ్యలో ఉండటంతో.. ముందుగా వీరికి యూనిట్లు మంజూరు చేస్తే.. ఎక్కువ మంది పంపిణీ చేసినట్లు అవుతుందని భావించింది. కానీ అది ఆచరణ సాధ్యం కాలేదు. ఈ పథకం కోసం బ్యాంక్ సిబిల్ స్కోరు ఆధారంగా అభ్యర్థులను ఎంపిక చేస్తున్నట్లుగా తెలుస్తోంది. అయితే డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క.. సిబిల్ స్కోర్‌ను పట్టించుకోకుండా.. లబ్ధిదారులను ఎంపిక చేయమని సూచించినప్పటికీ.. అధికారులు, బ్యాంకర్లు మాత్రం దీనికే అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు సమాచారం. రాజీవ్ యువ వికాసం పథకానికి వచ్చిన దరఖాస్తులను మండల స్థాయిలో ఎంపీడీవోలు పరిశీలిస్తుండగా.. మున్సిపాలిటీల్లో కమిషనర్ల ఆ బాధ్యతలు నిర్వహిస్తున్నారు.

లబ్ధిదారుల ఎంపికకు ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం ఒక కుటుంబంలో ఒకరికే స్వయం ఉపాధి పథకం మంజూరు చేయాలని నిర్ణయించారు. వీటన్నింటిని పరిశీలించి అర్హులను ఎంపిక చేస్తుండటంతో దరఖాస్తుల పరిశీలన ఆలస్యం అవుతున్నది. మొత్తంగా రాజీవ్ యువ వికాసం యూనిట్లు మంజూరు చేసేందుకు మరో వారం, 10 రోజుల సమయం పట్టే అవకాశం ఉంది అంటున్నారు.

# స్పెషల్ డ్రైవ్.. అదును చూసి తొలగిస్తాం

హైదరాబాద్: హైదరాబాద్ మహానగరంలో వానాకాలం ముంగిట, జలమయమయ్యే ప్రాంతాలకు శాశ్వత ఉపశమనం అందించే దిశగా అధికారులు పకడ్బందీగా ముందుకు కదులుతున్నారు. నగరంలోని నాలాలపై ప్రత్యేక తనిఖీలు (స్పెషల్ డ్రైవ్) చేపట్టినట్లు హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ వెల్లడించారు. రాబోయే నాలుగు నెలల పాటు ఈ అంశంపైనే ప్రధానంగా దృష్టి సారిస్తామని ఆయన ప్రకటించారు. ప్రతి సంవత్సరం వర్షాలు కురిసినప్పుడు నగరంలోని పలు ప్రాంతాలు నీట మునిగి.. ప్రజలకు తీవ్ర అసౌకర్యాన్ని కలిగిస్తున్నాయి. ఈ సమస్యకు ప్రధాన కారణం సహజ నీటి ప్రవాహ మార్గాలైన నాలాల అక్రమ ఆక్రమణలే.

నాలాల కబ్జాలపై హైడ్రా అత్యంత పటిష్ఠంగా వ్యవహరిస్తుందని.. అక్రమంగా నిర్మించిన వాణిజ్య భవనాలను ఎట్టి పరిస్థితుల్లోనూ తొలగిస్తామని కమిషనర్ స్పష్టం చేశారు. పేదల నివాసాలకు సంబంధించిన అంశాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇచ్చారు. రసూల్‌పురా నాలాపై ఇప్పటికే అక్రమ నిర్మాణాలను విజయవంతంగా తొలగించినట్లు రంగనాథ్ తెలిపారు. ఈ చర్యలు అధికారుల నిబద్ధతను తెలియజేస్తున్నాయి.

ప్రజావాణిలో అందిన ఫిర్యాదుల ఆధారంగా.. జీహెచ్ఎంసీ (గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్), ఇరిగేషన్, ఎస్ఎన్‌డీపీ (స్పెషల్ నాలా డెవలప్‌మెంట్ ప్రోగ్రాం) ప్రాజెక్ట్ అధికారులతో పాటు కంటోన్మెంట్ సీఈవో మధుకర్ నాయక్‌తో కలిసి హైడ్రా కమిషనర్ రంగనాథ్ క్షేత్రస్థాయిలో విస్తృత పర్యటన జరిపారు. ఈ పర్యటనల్లో హస్మత్‌పేట,



పికెట్ నాలాలను నిశితంగా పరిశీలించారు. ప్యాట్నీ వద్ద 17 మీటర్ల వెడల్పుతో ఉండాల్సిన నాలా.. దాదాపు 150 మీటర్ల పొడవునా కేవలం ఆరు నుంచి ఏడు మీటర్లకే కుంచించుకుపోయిందని గుర్తించారు. దీనివల్ల మహేంద్ర హిల్స్, పికెట్, జేబీఎస్, బాలంరాయ్, విమాన్‌నగర్ వంటి ప్రాంతాలు ప్రతి వర్షాకాలంలోనూ ముంపునకు గురవుతున్నాయని స్థానికులు పాత ఛాయాచిత్రాలను చూపిస్తూ వివరించారు.

చికోటీ గార్డెన్స్, ప్రకాష్‌నగర్ మెట్రో స్టేషన్ వద్ద కూడా ఇదే విధమైన దుస్థితిని గమనించారు. అక్కడ 6 మీటర్ల వెడల్పు ఉన్న వరద కాలువ కొన్ని చోట్ల 4.5 మీటర్ల మేర ఆక్రమణకు గురైందని.. మరికొన్ని చోట్ల నాలాను ఇష్టానుసారం మళ్లించారని స్థానికులు ఫిర్యాదు చేశారు. కేవలం 5 సెంటీమీటర్ల వర్షానికే అపార్ట్‌మెంట్లు, గృహాలు జలమయం అవుతున్న ఫోటోలను చూపించి కబ్జాలను తొలగించాలని కోరారు.

దీనిపై వేగంగా స్పందించిన హైడ్రా బృందం, ప్యాట్నీ వద్ద నాలాపై నిర్మించిన వాణిజ్య కట్టడాలను కూల్చివేతలు ప్రారంభించింది. 70 అడుగుల విస్తీర్ణంలో ఉండాల్సిన నాలా, ఆక్రమణల కారణంగా 15 నుంచి 18 అడుగులకు తగ్గిపోయిన చోట్ల హైడ్రా చర్యలు చేపట్టింది. పాయిగ కాలనీ, ప్యాట్నీ కాంపౌండ్, విమాన నగర్, బీహెచ్ఈఎల్ కాలనీ, ఇందిరమ్మ నగర్ వంటి దశాబ్దాలుగా ముంపు సమస్యతో సతమతమవుతున్న ప్రాంతాలకు ఈ తాజా చర్యలు ఎంతో ఊరటనిచ్చాయి. దశాబ్దాలుగా ఎదుర్కొంటున్న ఇబ్బందులకు మోక్షం లభించిందని స్థానికులు ఆనందం వ్యక్తం చేశారు.

హైకోర్టు, సుప్రీంకోర్టు తీర్పులను అమలు చేస్తూ, కోర్టు కేసులున్నాయంటూ కాలయాపన చేయకుండా హైడ్రా చర్యలు చేపట్టడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో ఆక్రమణలు పునరావృతం కాకుండా నాలాకు ఇరువైపులా హద్దులు నిర్ణయించి, పటిష్టమైన ప్రహరీలు నిర్మించాలని కంటోన్మెంట్ అధికారులు నిర్ణయించారు. జీహెచ్ఎంసీ, ఇరిగేషన్, రెవెన్యూ అధికారులు కూల్చివేత పనులను పర్యవేక్షిస్తున్నారు.

ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా ట్రాఫిక్ పోలీసులు సహకరిస్తున్నారు. నగరంలో నాలా పరిస్థితిపై కిర్లాస్కర్ కమిటీ, వోయంట్స్ కమిటీ నివేదికలతో పాటు, సర్వే ఆఫ్ ఇండియా, ఎన్ఆర్ఎస్‌సి శాటిలైట్ చిత్రాలను పరిశీలించి సమగ్ర చర్యలు తీసుకుంటామని కమిషనర్ హామీ ఇచ్చారు. దాదాపు 30 వేల కుటుంబాలకు ఊరటనిచ్చిన ఈ చర్యలు, హైదరాబాద్‌ను సురక్షితమైన, ముంపు రహిత నగరంగా మార్చడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేస్తున్నాయి.

# 'స్పెషల్ ఆపరేషన్', భలే చిక్కారుగా..!

ఆదిలాబాద్: రైతులను మోసం చేస్తున్న 34 మంది దళారులను ఆదిలాబాద్ పోలీసులు అరెస్ట్ చేశారు. జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఆదేశాలతో.. పోలీసులు రైతుల వేషంలో 9 మండలాల్లో ఆపరేషన్ చేపట్టారు. కొందరు దళారులు పంట రుణాలు ఇప్పించి వాటిపై రూ. 5-10 వేల వరకు అదనంగా వసూలు చేస్తున్నారు. దీంతో పోలీసులు రంగంలోకి దిగి దళారుల ఆట కట్టించారు.

రైతులు నిరంతరం వివిధ సవాళ్లను ఎదుర్కొంటూనే ఉంటారు. వాతావరణ అనిశ్చితులు, పెట్టుబడి భారం ఒకవైపు ఉంటే.. దళారుల మోసాలు మరోవైపు వారిని తీవ్రంగా నష్టపరుస్తున్నాయి. పంట వేసిన దగ్గర నుండి అమ్ముకునే వరకు అనేక సందర్భాల్లో దళారులు రైతుల అమాయకత్వాన్ని, అవసరాన్ని ఆసరాగా చేసుకుని దోపిడీకి పాల్పడుతున్నారు. బ్యాంకు రుణాలు, ఎరువులు, సబ్సిడీల పేరుతో వారిని నిలువునా మోసం చేస్తూనే ఉంటారు. ఇలా రైతులను మోసం చేస్తున్న దళారులను చెక్ పెట్టేందుకు



తొమ్మిది మండలాల్లో రైతుల వేషధారణలో రంగంలోకి దిగారు. రైతులుగానే భ్రమించిన దళారులు పోలీసుల తో నేరుగా బేరసారాలకు దిగారు. ఈ సమ యంలో పోలీసులు దళారుల మోసపూరిత వ్యవహారాలను పసిగట్టి, తగిన ఆధారాలు సేకరించారు.

ఆదిలాబాద్ పోలీసులు ప్రత్యేక ఆపరేషన్ చేపట్టారు. జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఆదేశాల మేరకు ప్రత్యేక ఆపరేషన్ చేపట్టి.. రైతుల వేషంలో వెళ్లి 34 మంది దళారులను అరెస్ట్ చేశారు.

జిల్లాలో కొందరు దళారులు రైతుల అమాయకత్వాన్ని, ఆర్థిక అవసరాన్ని ఆసరాగా చేసుకుని భారీగా మోసం చేస్తున్నారు. బ్యాంకుల్లో అన్నదాతలకు ఉన్న అప్పులను చెల్లించి, కొత్త రుణాలు ఇప్పిస్తామంటూ వారి నుంచి రూ. 5 వేల నుంచి రూ. 10 వేల వరకు అక్రమంగా దండుకుంటున్నారు. ఏటా బ్యాంకులు రైతులకు 7 శాతం వడ్డీతో పంట రుణాలు అందజేస్తుంటాయి. ఒకవేళ ఏడాదిలోపు అప్పును తిరిగి చెల్లిస్తే వడ్డీలో 3 శాతం బోనస్ లభిస్తుంది. అంతేకాకుండా 20- 30 శాతం రుణాన్ని పెంచి కొత్త అప్పులు కూడా ఇస్తాయి. ఈ ప్రక్రియను తమ లబ్ధికి వాడుకుంటూ.. దళారులు రైతుల పాత అప్పులను చెల్లించి కొత్త రుణం ఇప్పించి ఆపై వారి నుంచి వేలాది రూపాయలు కాజేస్తున్నారు. ఈ సమస్యపై ఎస్పీ అఖిల్ మహాజన్‌కు సమాచారం అందడంతో ఆయన తక్షణమే స్పందించారు. బుధవారం పోలీసులు 16 బృందాలుగా విడిపోయి తొమ్మిది మండలాల్లో రైతుల వేషధారణలో రంగంలోకి దిగారు. రైతులుగానే భ్రమించిన దళారులు పోలీసులతో నేరుగా బేరసారాలకు దిగారు. ఈ సమయంలో పోలీసులు దళారుల మోసపూరిత వ్యవహారాలను పసిగట్టి, తగిన ఆధారాలు సేకరించారు. ఆధారాలు పక్కాగా సేకరించి గుడిహత్నూర్, ఉట్నూర్, నార్నూర్, బేల, మావల, ఇంద్రవెల్లి మండలాల్లో 34 మంది దళారులను అదుపులోకి తీసుకొని వారిపై కేసులు నమోదు చేశారు. రైతులను మోసం చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు. కాగా, ఆదిలాబాద్ జిల్లా రైతులు పోలీసుల పనిని మెచ్చుకుంటున్నారు. దళారులను అడ్డుకట్ట వేసేందుకు పోలీసుల కృషిని అభినందిస్తున్నారు.

# ఈసారి టార్గెట్ రూ.5 వేల కోట్లు..

హైదరాబాద్: నగరంలో మరోసారి భూములు వేలం వేసేందుకు.. హైదరాబాద్ మహానగరాభివద్ధి సంస్థ (హెచ్ఎండీఏ) సిద్ధం అవుతోంది. ఈసారి టార్గెట్ 5 వేల కోట్ల రూపాయలు అని తెలుస్తోంది. ఈ మొత్తాన్ని నగరంలో ప్రారంభించనున్న అనేక ప్రాజెక్టులు, మౌలిక సదుపాయల కల్పన, రోడ్ల విస్తరణ వంటి కార్యక్రమాల కోసం వినియోగించనున్నట్లు అధికారులు తెలిపారు. ఈ రెండు ప్రాజెక్టులు పూర్తి కావడానికి సుమారు 3 వేల కోట్ల రూపాయలకు పైగా ఖర్చవుతోందని అంచనా వేస్తున్నారు. వీటితో పాటుగా హుస్సేన్‌సాగర్ సుందరీకరణ, ఇతర అభివృద్ధి పనుల కోసం భూముల అమ్మకాల ద్వారా వచ్చే ఆదాయాన్ని ఖర్చు చేయాలని అధికారులు భావిస్తున్నారు.

ఇందుకోసం మొదటి దశలో భాగంగా.. గతంలో భూములు వేలం వేసినప్పుడు.. కొనుగోలుదార్ల నుంచి ఎక్కువ స్పందన వచ్చిన ప్రాంతాల్లో మిగిలిపోయిన ప్లాట్లను వేలం వేస్తారు. వాటిని అమ్మిన తర్వాత.. రెండు, మూడు దశల్లో వేరే ప్రాంతాల్లోని స్థలాలను వేలం వేసేందుకు అధికారులు రెడీ అవుతున్నారు.

**మొదటి దశలో ఏ ప్రాంతాలున్నాయంటే..**

గతంలో భూములు వేలం వేసినప్పుడు తుర్కయంజాల్, ఉప్పల్ భగాయత్, కోకాపేట్ నియోపొలిస్, ఇన్ముల్‌నర్వ ప్రాంతాల్లో కొనుగోలు చేసేందుకు ఎక్కువ మంది ఆసక్తి చూపారు. గతంలో ఈ ప్రాంతంలో భూములు వేలం వేయడం ద్వారా.. అప్పటి ప్రభుత్వానికి రూ.వేల కోట్ల ఆదాయం లభించినట్లు తెలుస్తోంది.

అందుకే ఇప్పుడు కూడా ముందుగా మొదటి దశలో భాగంగా ఈ ప్రాంతంలోని ప్లాట్లను వేలం వేయనున్నారు.ఇక గతంలో వేలం సందర్భంగా కోకాపేట్‌లో అయితే భూముల ధరలు రాకెట్ వేగంతో దూసుకుపోయాయి. ఈ ప్రాంతంలో భూముల కొనుగోలుకు విదేశాల్లో ఉన్న వారితో పాటుగా.. దేశంలోని అనేక నిర్మాణ సంస్థలు, రియల్ ఎస్టేట్ కంపెనీలు పోటీ పడ్డాయి. అలానే ఉప్పల్‌భగాయత్‌లో కూడా కొనుగోలుకు మంచి స్పందన లభించడంతో.. ఇక్కడ రెండు దశల్లో ప్లాట్‌లను విక్రయించారు. ఇక మొదటి దశ పూర్తయిన తర్వాత.. రెండూ, మూడు దశల్లో మరో పది ప్రాంతాల్లో స్థలాల వేలం వేయనున్నారు.

ఇదిలా ఉంటే కోకాపేట్, ఉప్పల్ భగాయత్, తుర్కయాంజల్, ఇన్ముల్‌నర్వ నాలుగు ప్రాంతాల్లో హెచ్ఎండీఏ రైతుల నుంచి భూములు సేకరించింది. ఇలా సేకరించిన భూములపై రైతులకు 60 శాతం ప్లాట్‌లను కేటాయించింది. మిగిలిన 40 శాతం ప్లాట్లు హెచ్ఎండీఏకు లభించాయి. హెచ్ఎండీఏ దగ్గర మొత్తం ప్లాట్లు 1,141 ఉండగా.. వీటిల్లో రైతులకు కేటాయించినవి 696. మిగిలిన వాటిల్లో ఇప్పటి వరకు విక్రయించినవి 59 కాగా, అమ్మకానికి 385 ప్లాట్లు రెడీగా ఉన్నాయి. త్వరలోనే వీటిని వేలం వేసేందుకు రెడీ అవుతున్నారు.

# పథకంపై అవగాహన లేక.. రూ.20 వేలు వదిలేసుకుంటున్న బాధితులు..

నారాయణపేట: ఇలాంటి విపత్కర పరిస్థితుల్లో అండగా నిలిచేందుకు కేంద్ర ప్రభుత్వం 'జాతీయ కుటుంబ ప్రయోజన యోజన 'ను ప్రారంభించింది. ఎనిమిది సంవత్సరాలుగా అమలులో ఉన్న ఈ సామాజిక భద్రతా కార్యక్రమం, దురదృష్టవశాత్తు.. ప్రజల్లో తగినంత పరిచయం లేకపోవడం వల్ల ఆశించిన స్థాయిలో లబ్ధిదారులకు చేరువ కాలేకపోతోంది. దరఖాస్తుల సంఖ్య నామమాత్రంగా ఉండటం ఈ పథకం ప్రచారంలో అధికార యంత్రాంగం వైఫల్యాన్ని స్పష్టం చేస్తుంది.

ఈ పథకం పేదరికపు గీతకు దిగువన ఉన్న కుటుంబాల్లో కుటుంబ పెద్ద మరణించినప్పుడు రూ. 20,000 ఆర్థిక తోడును అందిస్తుంది. కుటుంబ పెద్ద 18 నుండి 60 సంవత్సరాల మధ్య వయస్సు కలిగి ఉండాలి. సహజ మరణం లేదా ప్రమాద వశాత్తు సంభవించిన మరణం ఏదైనా.. మరణించిన రెండేళ్లలోపు దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. ఈ ఆర్థిక సహాయం సాధారణంగా కుటుంబంలోని వితంతువుకు లేదా అవివాహిత కుమార్తెకు లభిస్తుంది. దరఖాస్తు ప్రక్రియ కోసం గ్రామ, మండల స్థాయి అధికారుల ద్వారా సంబంధిత పత్రాలతో మండల పరిషత్ కార్యాలయంలో సమర్పించాలి. ఆమోదం పొందిన తర్వాత.. సహాయం కోసం ప్రభుత్వం అధికారిక వెబ్‌సైట్‌లో సమాచారం నమోదు చేయబడుతుంది.

ముఖ్యంగా నారాయణపేట జిల్లాలో ఈ పథకం దుస్థితికి స్పష్టమైన ఉదాహరణ కనబడుతోంది. 2017లో పథకం ప్రారంభమైన తొలి మూడు సంవత్సరాల్లో కేవలం 18 కుటుంబాలు మాత్రమే సాయం కోసం దరఖాస్తు చేసుకున్నాయి. ఆ తర్వాత అయిదు సంవత్సరాల కాలంలో ఒక్క దరఖాస్తు కూడా రాకపోవడం ప్రజలకు ఈ పథకం పట్ల ఏ మేరకు అవగాహన ఉందో తెలియజేస్తోంది.

ఒక్క నారాయణపేట జిల్లాలోనే కాకుండా.. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కూడా దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న అనేక కుటుంబాల్లో కుటుంబ పెద్ద మరణిస్తున్న ప్పటికీ.. బాధిత కుటుంబాలు ఈ ముఖ్యమైన కార్యక్రమం ప్రయోజనాన్ని పొందలేకపోతున్నాయి. జిల్లా ఉన్నతాధికారులు సైతం నామమాత్రంగా అందిన అర్జీలపై ఆశ్చర్యం వ్యక్తం చేశారు. ఈ అంతులేని అజ్ఞానాన్ని తొలగించి, నిజమైన లబ్ధిదారులకు సహాయం అందించేందుకు అధికార యంత్రాంగం మరింత చురుకుగా వ్యవహరించాలి. ఇటీవల.. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్, మండల, గ్రామీణాభివృద్ధి శాఖ అధికారులతో సమావేశమై, క్షేత్రస్థాయిలో ప్రజలకు పథకంపై విస్తృత పరిజ్ఞానాన్ని కల్పించాలని నిర్దేశించారు. మండల రెవెన్యూ అధికారి (ఆర్డీవో) రాంచందర్ నాయక్ కూడా గ్రామాల్లోని మహిళా సంఘాలతో సమావేశమై పథకం ప్రయోజనాలను వివరించి, అవగాహన కల్పిస్తామని ప్రకటించారు.

ఈ పథకంపై విస్తృత ప్రచారం కల్పించడానికి ప్రభుత్వం బహుళ మార్గాలను (మల్టీ-మోడల్) అనుసరించాలి. రేడియో, టెలివిజన్, స్థానిక వార్తాపత్రికలలో ప్రకటనలు ఇవ్వాలి. గ్రామ సభల్లో, పంచాయితీ సమావేశాల్లో ఈ పథకం గురించి పదే పదే వివరించాలి. క్షేత్రస్థాయి సిబ్బంది, ముఖ్యంగా పంచాయతీ కార్యదర్శులు, అంగన్‌వాడీ కార్యకర్తలు, గ్రామ వాలంటీర్లు ప్రజలకు స్వయంగా చేరువై.. దరఖాస్తు ప్రక్రియలో సహాయం అందించాలి.

బ్యాంకులు సైతం తమ గ్రామీణ శాఖల్లో ఈ పథకానికి సంబంధించిన పోస్టర్లు, కరపత్రాలు ప్రదర్శించి, ఖాతాదారులకు అవగాహన కల్పించాలి. ఈ సేవలను డిజిటల్ ప్లాట్‌ఫామ్‌ల ద్వారా కూడా సులభతరం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# అర్ధరాత్రి రోడ్ల మీద బర్త్ డే పార్టీలు ఇక చెల్లవు..

తెలంగాణ: ఈమధ్య కాలంలో రాత్రి పూట రోడ్ల మీద తిరుగుతూ.. మితిమీరిన వేగంతో వాహనాలు నడుపుతూ.. అర్ధరాత్రి రోడ్ల మీద బర్త్ డే పార్టీలు చేసుకుంటూ.. ఇతరులకు ఇబ్బంది కలిగించే వారి సంఖ్య ఎక్కువయ్యింది. మరీ ముఖ్యంగా బహిరంగ ప్రదేశాలు, మెయిన్ రోడ్ల మీద తిరిగే ఆకతాయిల సంఖ్య పెరుగుతోంది. వీరు అర్ధరాత్రి రోడ్ల మీద తిరగడమే కాక ఆసమయంలో ఎవరైనా అత్యవసరం అయ్యి బయటకు వస్తే.. అలాంటి వారిని ఇబ్బంది పెడుతున్నారు. కొద్ది రోజుల క్రితం సంగారెడ్డిలో అర్ధరాత్రి వేళ ఓ కుటుంబం ఇంటికి తిరిగి వెళుండగా ఆకతాయిలు వారిని ఇబ్బంది పెట్టారు.

ఆ సమయంలో కొందరు పోకిరీలు బైక్ మీద వచ్చి మహిళతో అసభ్యంగా ప్రవర్తించడమే కాక.. అడ్డుకోబోయిన భర్తను తీవ్రంగా కొట్టారు. మరి కొందరు యువకులు మెడికల్ షాపులను లక్ష్యంగా చేసుకుని దొంగతనాలకు పాల్పడుతున్నారు. మరి కొందరు అర్ధరాత్రి తర్వాత కూడా రోడ్ల మీద తిరుగుతున్నారు. ఇదుగో ఇలాంటి వారికి చెక్ పెట్టేందుకు సంగారెడ్డి పోలీసులు రెడీ అయ్యారు. పనిపాట లేకుండా రోడ్ల మీద కనిపించినా.. అర్ధరాత్రి రహదారుల మీద పుట్టినరోజు వేడుకలు చేసుకుంటూ.. ఇబ్బంది పెట్టినా.. సీదా జైలుకే అంటున్నారు. ఈనేపథ్యంలో పోలీసులు శాంతి భద్రతల పరిరక్షణ కఠిన చర్యలు తీసుకునేందుకు రెడీ అవుతున్నారు. పెట్రోలింగ్ వాహనాలు, బ్లూ కోర్ట్స్ పోలీసు సిబ్బందితో.. 24 గంటలు గస్తీ నిర్వహిస్తున్నారు. కొన్ని ప్రాంతాల్లో.. కొందరు యువకులు అర్ధరాత్రి బైక్‌లు, కార్లలో తమ ఇష్టానుసారంగా తిరుగుతూ.. బహిరంగ ప్రదేశాల్లో విచ్చలవిడిగా ప్రవర్తిస్తున్నారు. ఇలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకునేందుకు పోలీసులు రెడీ అవుతున్నారు. ఇకపై స్నేహితులతో కలిసి రోడ్ల మీద ఇష్టం వచ్చినట్లు తిరుగుతామంటే కుదరదు అంటున్నారు. ఇప్పటికే పోలీసులు పలు ప్రాంతాల్లో రాత్రి 12 గంటల తర్వాత రోడ్ల మీద తిరుగుతున్న వారిని పట్టుకుని కౌన్సిలింగ్ నిర్వహించి వదిలిపెట్టారు. అలానే వారివద్ద నుంచి వేలిముద్రలు తీసుకుంటున్నారు.

**భారీగా పెరిగిన ఫిర్యాదులు..**

గత కొంత కాలంగా నగరంలోని అర్ధరాత్రి డయల్ 100 కు కాల్ చేస్తున్న వారి సంఖ్య పెరుగుతోంది. అర్ధరాత్రి రోడ్ల మీద తిరిగే కొందరు ఇబ్బందులు కలిగిస్తున్నారంటూ జనాలు డయల్ 100కు కాల్ చేసి ఫిర్యాదు చేస్తున్నారు. ఈమధ్య కాలంలో ఇలాంటి కంప్లైట్లు భారీగా పెరిగినట్లు పోలీసులు తెలిపారు.

# అఖిల్ కంటే.. పదేళ్లు పెద్దదా?



అఖిల్ అక్కినేని, జైనబ్ పెళ్లి జూన్ 6న ఘనంగా జరుగనుంది. ఇప్పటికే గురువారం రాత్రి సంబరాలు అంబరాన్ని అంటాయి. టాలీవుడ్ టాప్ సెలెబ్రిటీలు అంతా అఖిల్ భారాత్‌లో డ్యాన్సులు వేసినట్టుగా కనిపిస్తోంది. నిన్న రాత్రి పెళ్లి వేడుకల్లోనే చిరంజీవి, రామ్ చరణ్ ఫ్యామిలీతో కలిసి వచ్చినట్టుగా తెలుస్తోంది. ఇక ఇప్పుడు జైనబ్ గురించి నెటిజన్లు సర్చింగ్ చేస్తున్నారు. ఆమె ఏజ్, ఇతర వివరాల గురించి వెదుకుతున్నారు.

అఖిల్ అక్కినేని, జైనబ్ పెళ్లి సందడి అన్నపూర్ణ స్టూడియో మార్మోగిపోతోంది. నేడు (జూన్ 6) వీరిద్దరి పెళ్లి అంగరంగ వైభవంగా జరుగుతోంది. ఆల్రెడీ గురువారం రాత్రి నుంచే సంబరాలు మొదలయ్యాయి. చిరంజీవి, రామ్ చరణ్ ఫ్యామిలీతో సహా దిగేశారు. శర్వానంద్ ఒంటరిగానే పెళ్లికి వచ్చినట్టుగా కనిపిస్తోంది. ప్రశాంత్ నీల్ కూడా ఈ పెళ్లి వేడుకల్లో భాగం అయ్యాడు. ఇక భారాత్‌లో సుశాంత్ డ్యాన్స్ ఇరగ్గొట్టేశాడన్నట్టుగా కనిపిస్తోంది. ఇక ఇప్పుడు జైనబ్ గురించి మరోసారి నెటిజన్లు సర్చింగ్ చేస్తున్నారు.

జైనబ్ వయసు 39 అని అఖిల్ కంటే దాదాపు పదేళ్లు పెద్దది అనే ప్రచారం తెరపైకి వచ్చింది. అయితే ఆమె గురించి గానీ, వయసు గురించి గానీ, పర్సనల్ విషయాలు గానీ ఎక్కడా అధికారికంగా కనిపించడం లేదు. ఎవరికి నచ్చినట్టుగా, తెలిసినట్టుగా వేసేసుకుంటున్నారు. ఇక నేషనల్ మీడియాలో ఏమో జైనబ్ వయసు 27 అన్నట్టుగా చెబుతున్నారు. హైదరబాద్ మూలాలున్న ఈమె ప్రస్తుతం ముంబైలోనే సెటిల్ అయ్యారని తెలుస్తోంది. ముంబైలోనే రవ్జీ ఫ్యామిలీ ఉంటోందని సమాచారం.

ఇక దుబాయ్, అరబ్ కంట్రీస్‌లో వీరికి వ్యాపారాలున్నాయని అంటున్నారు. వైఎస్ జగన్‌కి కూడా జైనబ్ తండ్రి జుల్ఫీ అత్యంత సన్నిహితులు అని సమాచారం. ఇక వైసీపీ ప్రభుత్వంలో ఆయన కీలక బాధ్యతల్ని నిర్వర్తించారని అంటున్నారు. జైనబ్ సైతం సొంతంగా ఆర్ట్ గ్యాలరీని నిర్వహిస్తున్నారని, ఆమె చాలా ఫేమస్ ఆర్టిస్ట్ అని నేషనల్ మీడియా రాసుకొచ్చిన సంగతి తెలిసిందే. గత ఏడాది నవంబర్‌లో అఖిల్, జైనబ్‌లకి ఎంగేజ్మెంట్ జరిగిన సంగతి తెలిసిందే.

ఎంగేజ్మెంట్ జరిగిన క్షణం నుంచి తెలుగు వాళ్లు, అక్కినేని ఫ్యాన్స్ అంతా కూడా జైనబ్ గురించి సర్చ్ చేస్తూనే ఉన్నారు. ఇక ఈ రోజు పెళ్లి జరుగుతుండటంతో మరోసారి వీరి జంట హాట్ టాపిక్‌గా మారింది. తాజాగా పెళ్లి ఫోటోలు కూడా కొన్ని బయటకు వచ్చాయి. గురువారం రాత్రి జరిగిన సెలెబ్రేషన్స్‌కు సంబంధించిన వీడియోలు ఆల్రెడీ ట్రెండింగ్‌లోకి వచ్చాయి. ఇక జైనబ్ గురించి ఇప్పుడు మన తెలుగు ప్రేక్షకులు, నెటిజన్లు అయితే ఎక్కువగా సర్చ్ చేస్తున్నారు. అఖిల్ ఈ పెళ్లి హడావిడి ముగిసిన తరువాత హనిమూన్ ట్రిప్ ముగించుకుని వచ్చిన తరువాత మళ్లీ లెనిన్ షూటింగ్‌తో బిజీగా కానున్నాడని సమాచారం. ఆల్రెడీ లెనిన్ నుంచి వచ్చిన గ్లింప్స్‌తో అఖిల్ ఈ సారి హిట్టు కొట్టేస్తాడని ఫ్యాన్స్ ఫిక్స్ అయ్యారు. మరి ఈ పెళ్లితో అయితే అయ్యగారికి కలిసి వచ్చి లెనిన్ బ్లాక్ బస్టర్ అవుతుందేమో చూడాలి.

# కనికరించని డార్లింగ్..





'కల్కి 2898 ఏ.డి.' సూపర్ హిట్ కావడంతో సీక్వెల్‌పై భారీ ఆసక్తి నెలకొంది. కానీ హీరో ప్రభాస్ బిజీ షెడ్యూల్ వల్ల 'కల్కి 2' ప్రాజెక్ట్ ఆగిపోయింది. దర్శకుడు నాగ్ అశ్విన్ పూర్తి స్థాయిలో సిద్ధమవుతూ, ఇతర నటుల డేట్స్ పొందినా, ప్రభాస్ అందుబాటులో లేకపోవడంతో ప్రాజెక్ట్‌కి తాత్కాలిక బ్రేక్ ఇచ్చాడు. ప్రస్తుతం ప్రభాస్ 'ది రాజా సాబ్', 'ఫౌజీ', 'స్పిరిట్' వంటి సినిమాలతో బిజీగా ఉన్నాడు. ఆ తర్వాత 'స్పిరిట్' యూనిట్‌తో జాయిన్ కానున్నాడు. ఈ నేపథ్యంలో నాగ్ అశ్విన్ కొత్త ప్రాజెక్టులపై దృష్టి పెట్టే అవకాశం కనిపిస్తోంది.

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్, టాలెంటెడ్ డైరెక్టర్ నాగ్ అశ్విన్ కాంబినేషన్లో వచ్చిన చిత్రం 'కల్కి 2898 ఏడీ'. వైజయంతీ మూవీస్ బ్యానర్ నిర్మాణంలో తెరకెక్కిన ఈ చిత్రం 2024, జూన్ 27న రిలీజై ఘనవిజయం సాధించింది. సైన్స్ ఫిక్షనల్ స్టోరీతో వచ్చిన ఈ మూవీ భారతీయ పురాణాలను ఆధారంగా తీసుకుని భవిష్యత్తు ప్రపంచాన్ని కళ్లకు కట్టినట్లు చూపించింది. ఇండియన్ సిల్వర్ స్క్రీన్‌పై మునుపెన్నడూ చూడని అద్భుతాన్ని ఆవిష్కరించింది. ఇందులో అమితాబ్ బచ్చన్. కమల్ హాసన్, దీపికా పదుకొనే లాంటి స్టార్లు కీలక పాత్రల్లో నటించారు. రూ. 600 కోట్ల బడ్జెట్‌తో నిర్మించబడిన ఈ చిత్రం సుమారు రూ.1200 కోట్ల వరకు కలెక్షన్లు సాధించి నిర్మాతపై కాసుల వర్షం కురిపించింది. క్లైమాక్స్‌లో ఇచ్చిన ట్విస్ట్‌తో 'కల్కి' సీక్వెల్‌పై ప్రేక్షకుల్లో ఆసక్తి ఏర్పడింది.

దీంతో సీక్వెల్ ఎప్పుడు సెట్స్ మీదికి వెళ్తుందా.. ఎప్పుడెప్పుడు చూద్దామా అని సినీ ప్రేక్షకులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. అయితే ఈ చిత్రం విడుదలై ఏడాది కావొస్తున్నా సీక్వెల్‌కి ఒక్క అడుగు కూడా ముందుకు పడలేదు. ఈ చిత్రానికి త్వరలోనే సీక్వెల్ తీస్తామని నాగ్ అశ్విన్ రిలీజ్ టైమ్‌లోనే ప్రకటించినా ప్రభాస్ బిజీ షెడ్యూల్ కారణంగా ముందుకి వెళ్లలేదు. ప్రభాస్ ప్రస్తుతం 'ది రాజా సాబ్', 'ఫౌజీ' చిత్రాలతో బిజీగా ఉన్నాడు. త్వరలోనే సందీప్ రెడ్డి వంగాతో 'స్పిరిట్' మొదలు కానుంది. దీనికోసం బల్క్ డేట్స్ ఇచ్చాడని టాక్. ఇంత బిజీ షెడ్యూల్ కారణంగా ప్రభాస్ 'కల్కి 2' కోసం డేట్స్ అడ్జస్ట్ చేయలేకపోతున్నాడట. నాగ్ అశ్విన్ ఏదోలా తంటాలు పడి అమితాబ్ బచ్చన్, దీపికా పదుకొణె, కమల్ హాసన్ డేట్స్ సంపాదించినా ప్రభాస్ అందుబాటులో లేకపోవడంతో అవన్నీ వృథా అయ్యాయట.

'కల్కి 2' ప్రాజెక్ట్ కోసం అహర్నిశలు శ్రమించిన నాగ్ అశ్విన్‌కి ఆ ప్రాజెక్ట్ తప్ప మరో ధ్యాస లేకుండా పోయింది. అందుకే మధ్యలో మరో ప్రాజెక్ట్ చేయాలన్న ఆలోచన కూడా రాలేదు. అయితే ఇప్పుడు ప్రభాస్ కారణంగా ఆయన తన మనసు మార్చుకుంటున్నట్లుగా తెలుస్తోంది. ఇప్పటికే నాగ్ అశ్విన ఏడాది కాలంగా ఖాళీగా ఉన్నాడు. మరోవైపు ప్రభాస్ తన చేతిలో ప్రాజెక్టులు పూర్తయ్యేవరకు 'కల్కి 2'కి డేట్స్ ఇచ్చేలా కనిపించడం లేదు. అందుకే 'కల్కి 2'కి తాత్కాలికంగా బ్రేక్ ఇచ్చి రెండు కొత్త ప్రాజెక్టులపై ఫోకస్ పెట్టాడట అశ్విన్. ప్రభాస్ నుంచి బల్క్ డేట్స్ వచ్చేంత వరకు 'కల్కి 2' ప్రాజెక్టును ముట్టుకోకూడదని నిర్ణయం తీసుకున్నాడట. అన్నీ అనుకున్నట్లుగా జరిగితే ఈ ఏడాది ఆ ప్రాజెక్ట్ షూటింగ్ పూర్తయి.. 2026లో సినిమా రిలీజ్ అయ్యేదని ప్రభాస్ ఫ్యాన్స్ సంబరపడిపోయారు. తీరా చూస్తే ఈ ఏడాది అసలు ప్రాజెక్టు మొదలయ్యే సూచనలే కనిపించడం లేదు. ఈ ఆలస్యంతో డార్లింగ్ ఫ్యాన్స్ తెగ ఫీలైపోతున్నారు.

# కష్టాల్లో తన తొలి సినిమా డైరెక్టర్..

# అలా రుణం తీర్చుకున్న కృష్ణ

సూపర్‌స్టార్ కృష్ణ తన గురువుకి గొప్ప విధంగా గురు దక్షిణ సమర్పించిన ఘటన తెలుగు సినీ చరిత్రలో ప్రత్యేకమైనది. తేనె మనసులు ద్వారా హీరోగా పరిచయం చేసిన దర్శకుడు ఆదుర్తి సుబ్బారావు ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నట్లు తెలుసుకున్న కృష్ణ, అతని కోసం 'మాయదారి మల్లిగాడు' సినిమాలో నటించారు. తన రెమ్యునరేషన్‌గా గుంటూరు ఏరియా హక్కులు తీసుకున్న కృష్ణ, సినిమాని కలర్‌లో తీయమని ముందుకొచ్చారు. ?11 లక్షల బడ్జెట్‌తో రూపొందిన ఈ చిత్రం సూపర్ హిట్ అయి, ఆదుర్తికి ఊరట కలిగించింది.

సినీ పరిశ్రమలో సూపర్‌స్టార్ కృష్ణని సాహసిగా చెబుతుంటారు. ఎవరితోనూ అయితే కయ్యం వస్తే ఢీ అంటే ఢీ అంటూ కొట్లాటకు దిగడమే కాదు.. కష్టాల్లో ఉన్నామని ఎవరైనా వస్తే సాయం చేయడంలోనూ అంతే ముందుంటారాయన. అలా తన తొలి చిత్ర దర్శకుడు కష్టాల్లో ఉన్నారని తెలుసుకుని గురు దక్షిణగా ఓ చిత్రం చేసి రుణం తీర్చుకున్నారు కృష్ణ. 'తేనె మనసులు' చిత్రంతో హీరోగా ఎంట్రీ ఇచ్చిన కృష్ణ.. తనదైన నటనతో తక్కువ కాలంలోనే అగ్ర హీరోగా ఎదిగారు. అయితే 'తేనె మనసులు' చిత్రంతో తనకు లైఫ్ ఇచ్చిన డైరెక్టర్ ఆదుర్తి సుబ్బారావు కష్టాల్లో ఉన్నారని తెలుసుకుని గురు దక్షిణ చెల్లించుకున్నారు.

తెలుగులో అద్భుత చిత్రాలు తెరకెక్కించిన ఆదుర్తి సుబ్బారావు ఓ సందర్భంలో చాలా ఇబ్బందులు పడ్డారు. బాలీవుడ్‌కి వెళ్లి కొన్ని చిత్రాలు చేసిన ఆయన అక్కడ దెబ్బతిని తిరిగి చెన్నైకి వచ్చేశారు. ఆ సమయంలో ఆయన చేతిలో ఒక్క సినిమా కూడా లేదు. ఇండస్ట్రీలో పట్టించుకునే కరువయ్యారు. దీంతో 'తేనె మనసులు' తరహాలోనే అందరూ కొత్త నటులతో ఓ చిత్రం చేసేందుకు సన్నాహాలు చేపట్టారు. హీరోగా శరత్‌బాబుని సెలక్ట్ చేశారు. అయితే అప్పటికే ఆర్థిక నష్టాల్లో ఉన్న సుబ్బారావుని సన్నిహితులు వద్దని వారించారట. అసలే ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నావ్.. కొత్తవాళ్లతో సినిమా తీసి రిస్క్ చేయొద్దని సలహా ఇచ్చారట. నువ్వు పరిచయం చేసిన కృష్ణ ఇప్పుడు మంచి స్థాయిలో ఉన్నాడు. తనని వెళ్లి డేట్స్ అడుగు అని చెప్పారట. దీంతో ఆయన వెంటనే కృష్ణ దగ్గరికి వెళ్లగా.. ఏమీ అడక్కుండానే డేట్స్ ఇచ్చేశారట. ఆ సమయంలో ఫుల్ ఫామ్‌లో ఉన్న కృష్ణ కోసం ఎందరో నిర్మాతలు డేట్స్ కోసం క్యూ కడితే.. తన తొలి చిత్ర దర్శకుడికి డేట్స్ ఇవ్వడం కృష్ణ మంచితనానికి నిదర్శనంగా చెప్పొచ్చు.




'మాయదారి మల్లిగాడు' చిత్రంలో హీరో కృష్ణను చాలా విభిన్నంగా చూపించారు ఆదుర్తి సుబ్బారావు. గళ్ళ లుంగీ, పల్చటి లాల్చీ, మెడలో స్కార్ఫ్, నడుముకి లావుపాటి బెల్ట్, చేతిలో కర్ర... సినిమా అంతా ఇలాంటి గెటప్‌లోనే కనిపిస్తారాయన. అక్రమాలను ధైర్యంగా ఎదుర్కొనే పాత్ర అది. మంజుల, కృష్ణ జంట చాలా అందంగా కనిపిస్తుంది. మంజుల అంతకుముందు తెలుగులో కొన్ని చిత్రాల్లో నటించినా హీరోయిన్‌గా ఇదే తొలి చిత్రం.

కృష్ణ రెమ్యునరేషన్ తన రెమ్యునరేషన్ కింద గుంటూరు ఏరియా హక్కులు తీసుకోగా.. రూ.11 లక్షలతో చిత్రాన్ని తెరకెక్కించారు. సినిమా రిలీజ్ అయ్యాక సూపర్ హిట్ టాక్ తెచ్చుకోవడంతో నిర్మాతలకు కాసుల వర్షం కురిపించింది. చాలా కేంద్రాల్లో శత దినోత్సవం జరుపుకుంది. అలా తనకు తొలి సినిమా అవకాశం ఇచ్చిన ఆదుర్తి సుబ్బారావుకు గురు దక్షిణ తీర్చుకున్నారు సూపర్‌స్టార్ కృష్ణ.

# మళ్లీ వాయిదా



పవన్ కళ్యాణ్ నటిస్తున్న 'హరిహర వీరమల్లు' మూవీ మరోసారి వాయిదా పడింది. జూన్ 12న రిలీజ్ చేస్తామని చెప్పిన నిర్మాతలు, ఇప్పుడు పరిస్థితుల దృష్ట్యా ఆ తేదీకి థియేటర్లకు తీసుకురాలేమని అధికారికంగా ప్రకటించారు. సినిమాని గొప్పగా తీర్చిదిద్దేందుకు కొంత సమయం అవసరమని తెలిపారు. ఇప్పటికే మూడేళ్లుగా ఎదురుచూస్తున్న అభిమానులు ఈ వాయిదాతో తీవ్ర నిరాశకు లోనయ్యారు. తాజాగా జూలై 4న రిలీజ్ చేసే ఆలోచనలో ఉన్నట్టు వార్తలొస్తుండగా, అదే రోజు విజయ్ దేవరకొండ 'కింగ్‌డమ్' చిత్రం కూడా విడుదల కానుంది. దీంతో రెండు చిత్రాల మధ్య పోటీ ఆసక్తికరంగా మారనుంది.

పవన్ కళ్యాణ్, నిధి అగర్వాల్ జంటగా తెరకెక్కిన చిత్రం ' హరిహర వీరమల్లు'. ఈ చిత్రానికి క్రిష్ జాగర్లమూడి, జ్యోతికృష్ణ దర్శకత్వం వహించగా ఏఎం రత్నం సమర్పణలో ఎ.దయాకర్ రావు నిర్మించారు. రెండు భాగాలుగా రానున్న మూవీలో తొలి భాగమైన 'హర వీర మల్లు : పార్ట్ 1 స్వోర్డ్ వర్సెస్ స్పిరిట్' జూన్ 12న రిలీజ్ కానున్నట్లు నిర్మాతలు గతంలో ప్రకటించారు. అయితే ఇప్పటికే ఎన్నోసార్లు వాయిదా పడుతూ వస్తోన్న ఈ మూవీ ఈసారి కూడా కష్టమేనని కొద్దిరోజులుగా ప్రచారం జరుగుతోంది. నిర్మాత ఏఎం రత్నం తీవ్ర ఆర్థిక కష్టాల్లో కూరుకుపోవడం, వీఎఫ్ఎక్స్ పనులు పూర్తికాకపోవడంతో జూన్ 12న రిలీజ్ కష్టమేనని ప్రచారం జరిగింది. పైగా ఓవర్సీస్‌లో అడ్వాన్స్ బుకింగ్స్ చేసుకున్న వారికి డబ్బులు వాపస్ ఇచ్చేస్తున్నారని కూడా ప్రచారం జరిగినా నిర్మాతల నుంచి ఎలాంటి రెస్పాన్స్ రాలేదు. పైగా యూనిట్ నుంచి నిర్మాత ఏఎం రత్నం తప్ప ఇంకెవరూ ప్రమోషన్లో పాల్గొనడం లేదు. దీంతో అసలు 'హరిహర వీరమల్లు' రిలీజ్ అవుతుందా? లేదా? అన్నది మిలియన్ డాలర్ల ప్రశ్నగా మారిపోయింది. ఒక్క అప్‌డేట్ ఇవ్వండ్రా బాబూ.. పవన్ ఫ్యాన్స్ మేకర్స్‌ని వేడుకోవాల్సి వచ్చింది. అయితే అన్ని ఊహాగానాలకు తెరదించుతూ శుక్రవారం నిర్మాతలు అధికారిక ప్రకటన చేశారు. 'పూర్తిస్థాయి నమ్మకంతో 'హరిహర వీరమల్లు' సినిమాకు తోడుగా నిలిచిన శ్రేయోభిలాషులు, అభిమానులు, సినీ ప్రేమికులందరికీ కృతజ్ఞతలు. ఇంతకుముందు ప్రకటించినట్లుగా జూన్ 12వ తేదీకి చిత్రాన్ని మీ ముందుకు తీసుకురావడానికి అవిశ్రాంత ప్రయత్నాలు చేశాం. అయినప్పటికీ చెప్పిన తేదీకి థియేటర్లలోకి తీసుకురాలేకపోతున్నామని చెప్పడానికి చింతిస్తున్నాం. చెప్పడానికి కష్టంగా ఉన్నా తప్పనిసరి పరిస్థితుల్లో ఈ నిర్ణయం తీసుకోవాల్సి వచ్చింది. పవన్ కళ్యాణ్ ప్రతిష్ఠాత్మకంగా నటించిన ఈ చిత్రాన్ని మరింత గొప్పగా మలచాలన్నదే మా టీమ్ ప్రయత్నం. ప్రతి ఫ్రేమ్‌పై స్పెషల్ ఇంట్రస్ట్ తీసుకుంటూ అద్భుతమైన చిత్రంగా మలిచే ప్రయత్నం చేస్తున్నాం. ఇందుకోసం మరికొంత సమయం తీసుకుంటున్నాం. మీ ఎదురుచూపులకు బహుమతిగా గొప్ప చిత్రాన్ని అందిస్తామని ప్రామిస్ చేస్తున్నాం' అని నిర్మాతలు అధికారికంగా ప్రకటించారు.

నిర్మాతల ప్రకటనతో పవన్ కళ్యాణ్ ఫ్యాన్స్ ఫీలవుతున్నారు. మూడేళ్లకు ఈ చిత్రం కోసం ఎదురుచూస్తున్నామని.. ఇంకా ఎన్నిసార్లు మోసం చేస్తారంటూ కొందరు ఆవేశంతో కామెంట్లు పెడుతున్నారు. ఇన్నిసార్లు వాయిదా వేస్తుండటంతో అసలు సినిమా చూడాలన్న ఇంట్రస్టే పోతోందంటున్నారు. జూన్ 12న రిలీజ్ వాయిదా వేస్తున్నామని ప్రకటించిన నిర్మాతలు మళ్లీ ఎప్పుడు తీసుకొస్తారో మాత్రం చెప్పలేదు. అయితే ఓ రూమర్ ప్రకారం జులై 4న రిలీజ్ చేసే ఆలోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. అయితే ఆ రోజు విజయ్ దేవరకొండ 'కింగ్‌డమ్' విడుదల కానున్నట్లు మేకర్స్ ఇప్పటికే అధికారికంగా ప్రకటించారు. ఒకవేళ 'వీరమల్లు' చిత్రం ఆరోజు రిలీజ్ డేట్ ప్రకటిస్తే 'కింగ్‌డమ్' పరిస్థితి ఏంటి అన్నది తేలాల్సి ఉంది.





# 'కన్నప్ప'లో రజనీకాంత్.. అబ్బా జస్ట్ మిస్

పాన్‌ఇండియా మైథలాజికల్ మూవీ 'కన్నప్ప'లో రజనీకాంత్‌కి ఓ కీలక పాత్ర ఇవ్వాలని మొదట అనుకున్నామని, కానీ ఆ పాత్ర కథకు సంబంధం లేకుండా సాగిపోతుందనే కారణంతో తొలగించామని మంచు విష్ణు తాజాగా వెల్లడించారు. ఒకవేళ ఆ పాత్ర కొనసాగితే అందులో రజనీకాంత్‌నే తీసుకునే ఆలోచనలో ఉన్నామని తెలిపారు. అలాగే 'కన్నప్ప'లో ప్రభాస్‌కు రెండు పాత్రలు ఆఫర్ చేశామని, వాటిలో ఆయన రుద్రుడి పాత్రను ఎంచుకున్నారని చెప్పారు. శివుడి పాత్ర కోసం ప్రభాస్‌ను ఎంపిక చేసినట్టు వచ్చిన ప్రచారాన్ని ఖండించారు. భారీ తారాగణంతో తెరకెక్కుతున్న ఈ సినిమా జూన్ 27న విడుదల కానుంది.

మంచు ఫ్యామిలీ సగర్వంగా తీసిన చిత్రం 'కన్నప్ప' విడుదలకు సిద్ధమవుతోంది. ఈ నెల 27న ప్రపంచవ్యాప్తంగా వివిధ భాషల్లో పాన్ ఇండియా రేంజులో ఈ సినిమాని రిలీజ్ చేసేందుకు సన్నాహాలు జరుగుతున్నాయి. ఇందులో మంచు విష్ణు 'కన్నప్ప' పాత్ర పోషిస్తుండగా.. ప్రభాస్, మోహన్‌లాల్, శరత్‌కుమార్, అక్షయ్ కుమార్, మోహన్‌బాబు, బ్రహ్మానందం, కాజల్ అగర్వాల్ తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. విడుదల తేదీ దగ్గర పడుతుండటంతో మంచు విష్ణు ప్రమోషన్లు పెంచారు. ఈ నేపథ్యంలోనే వరుస ఇంటర్వ్యూలు ఇస్తూ ఈ చిత్ర విశేషాలను పంచుకుంటున్నారు. తాజాగా ఇచ్చిన ఇంటర్వ్యూలో అందరికీ మైండ్ బ్లాక్ అయ్యే సంగతి చెప్పుకొచ్చారు మంచు విష్ణు.

'కన్నప్పలో ఎందరో స్టార్లు ఉన్నారు. అలాగే రజినీకాంత్ అంకుల్‌ని కూడా ఓ పాత్రకు తీసుకుందా మనుకున్నాం. అయితే ఆ రోల్ కథకు సంబంధం లేకుండా కొనసాగేది కావడంతో నిడివి ఎక్కువై పోతుందన్న ఆలోచనతో దాన్ని తొలగించాల్సి వచ్చింది. ఒకవేళ ఆ పాత్ర సినిమాలో ఉండి ఉంటే దానికి రజినీకాంత్‌నే తీసుకునేవాళ్లం. ఇక 'కన్నప్ప'లో ప్రభాస్‌కి రెండు రోల్స్ ఆఫర్ చేశాం. వాటిలో ఏదో ఒకటి సెలక్ట్ చేసుకోమంటే తాను రుద్ర పాత్రని తీసుకున్నాడు' అని చెప్పుకొచ్చారు మంచు విష్ణు. అలాగే శివుడి పాత్ర కోసం ప్రభాస్‌ని అనుకున్నట్లు జరిగిన ప్రచారాన్ని ఆయన ఖండించారు.

మంచు మోహన్‌బాబు, రజినీకాంత్ ప్రాణ స్నేహితులన్న విషయం అందరకీ తెలిసిందే. సినిమాల ద్వారా ఏర్పడిన వీరి పరిచయం ఆ తర్వాత మరింత బలపడి ధృడంగా అలుముకుంది. రజినీకాంత్‌ని అందరూ సూపర్‌స్టార్, తలైవా.. అని పిలిస్తే మోహన్‌బాబు స్టేజీపైన కూడా అరేయ్, వాడు, వీడు అని పిలుస్తుంటారు. మోహన్‌బాబుపై అభిమానంతోనే గతంలో ఆయన నిర్మించిన 'పెదరాయుడు' చిత్రంలో పాపారాయుడు పాత్రలో నటించి విశ్వరూపం చూపించారు రజినీకాంత్. మోహన్‌బాబు కూడా చెన్నై ఎప్పుడు వెళ్లినా రజినీకాంత్‌ని కలవకుండా రారు. వీరిద్దరి మధ్య అలాంటి స్నేహ బంధం ఉంది కాబట్టి... మంచు ఫ్యామిలీ రజినీకాంత్‌ని అడిగితే ఆయన కచ్చితంగా 'కన్నప్ప'లో నటించేవారు. అయితే ఆ రోల్ అంత ప్రాధాన్యత లేనిది కాబట్టే ఆయన్ని సంప్రదించలేదని విష్ణు చెబుతున్నారు. ప్రభాస్, మోహన్‌లాల్, అక్షయ్‌కుమార్, శరత్‌కుమార్ లాంటి స్టార్లు ఉన్న ఈ చిత్రంలో రజినకాంత్ నటిస్తే మరింత హైప్ క్రియేట్ అయ్యేదేమో. రజినీకాంత్ ప్రస్తుతం లోకేష్ కనగరాజ్ డైరెక్షన్లో 'కూలీ' చిత్రంలో నటిస్తున్నారు.

# రియలైజ్ అయ్యాం..



సూపర్ స్టార్ మహేష్ బాబు క్రేజ్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. ప్రాంతీయ సినిమాలతో పాన్ ఇండియా స్టార్ డమ్ అందుకున్న నటుడాయన. ఫ్లాప్ టాక్ తోనూ బాక్సాఫీస్ దగ్గర భారీ వసూళ్లు పెట్టగలిగే 'స్టార్ పవర్' ఉన్న హీరో ఆయన. ఓవైపు క్లాస్, మరోవైపు మాస్ చిత్రాలతో తిరుగులేని స్టార్ డమ్ సంపాదించుకున్నారు. అయితే మహేష్ కు ఓవర్ మాస్ అనేది సెట్ అవ్వదని రియలైజ్ అయ్యామని డైరెక్టర్ శ్రీను వైట్ల కీలక వ్యాఖ్యలు చేశారు. మహేష్ బాబు హీరోగా శ్రీను వైట్ల దర్శకత్వంలో తెరకెక్కిన సినిమా 'ఆగడు'. 'దూకుడు' వంటి బ్లాక్ బస్టర్ తర్వాత వీళ్లిద్దరూ కలిసి చేసిన చిత్రం కావడంతో.. 'ఆగడు'పై ప్రేక్షకుల్లో, ట్రేడ్ వర్గాల్లో విపరీతమైన హైప్ ఏర్పడింది. ట్రైలర్, పాటలు, మహేష్ డైలాగ్ డెలివరీ, కామెడీ టైమింగ్.. ఇలా అన్నీ భారీ అంచనాలను క్రియేట్ చేశాయి. 'ఢీ' మూవీ రీ-రిలీజ్ ప్రమోషన్స్ లో భాగంగా శ్రీను వైట్ల ఓ ఇంటర్వ్యూలో 'ఆగడు' గురించి మాట్లాడుతూ.. ''దూకుడు, బాద్ షా సినిమాల తర్వాత నా మీద అంచనాలు ఎక్కువగా ఉండటం, ఇమిడియేట్ గా 'దూకుడు' కాంబినేషన్ రిపీట్ అవ్వడం వంటి కారణాల వల్ల అంచనాలను అందుకోలేకపోయాం అని నేను అనుకుంటున్నా. నాకూ మహేష్ బాబుకి అంత మాస్ సెట్ అవ్వదని మేం రియలైజ్ అయ్యాం. నేనెప్పుడూ ఫ్యామిలీ, యాక్షన్ ను బ్యాలెన్స్ గా చేసుకుంటూ వెళ్తుంటాను. 'ఆగడు' విషయంలో మాసీగా వెళ్ళాను'' అని అన్నారు. ''మహేష్ బాబును మాసీగా ప్రజంట్ చేయాలనే ఉద్దేశ్యంతో నేను కొంచం ఓవర్ డోస్ చేశాను. అందులో ఇంకెంచెం ఎక్కువ మాస్ కి వెళ్ళాం. రూరల్ కాప్ అనే క్యారక్టర్ తీసుకొని ఎక్కువగా మాట్లాడించాను. 'దూకుడు'లో క్యారక్టర్ చాలా సెటిల్ గా ఉంటుంది. కానీ ఆగడులో మాత్రం లౌడ్ గా ఉంటుంది. రూరల్ లో మహేష్ ను బాగా ప్రజెంట్ చేయాలి అనే ఆలోచనతో చేశాను. కానీ వర్కౌట్ అవ్వలేదు. కొన్నిసార్లు అలా జరుగుతుంటుంది'' అని శ్రీను వైట్ల చెప్పుకొచ్చారు.

Printed, Edited by , Published and Owned by .M Chandrasekhar Address Plot No 12. Journalist. Colony .Near. B.T.R.Nagar. vaartha Office Back Side .KG Road. Kurnool. Andhra Pradesh .Pincode 518 001
Printed at Uttejitha printer's, KURNOOL. AP. Cell No. 9440140418, RNI APTEL/2008/24570 ,